

# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

శనివారం 4, నవంబర్ 2023 16 పేజీలు


## బిజెపికి డబుల్ డిజిట్ కూడా రాదు

- బిజెపికి దమ్ముంటే సిఎం అభ్యర్థిని ప్రకటించాలి
- గత ఎన్నికల్లో పట్టిన గతే ఇప్పుడు పడుతుంది
- దమ్ముంటే సిఎం అభ్యర్థిని ప్రకటించాలి
- గిరిజన ద్రోహిగా బిజెపి పార్టీ
- ఈటెలకు కెసిఆర్‌ను విమర్శించే నైతక హక్కు లేదు
- రాష్ట్ర మంత్రి సత్యవతి రాథోడ్ ధ్వజం




16లో..

# ప్రలోభాల హోరు...

# చేరికల జోరు

2లో..



మరి ఓటరు నాడి ఎటో...?

- బిఆర్ఎస్ టు కాంగ్రెస్...కాంగ్రెస్ టు బీఆర్ఎస్..!
- అటు నుంచి ఇటు... ఇటు నుంచి అటు గోడ దూకుతున్న నేతలు

*ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:*

ఎన్నికలు దగ్గర పడుతున్న వేళ పార్టీలు ప్రలోభాలకు తెరలేపాయి. ఓరుగల్లు జిల్లాలో ప్రతి నియోజకవర్గంలో ద్వితీయ శ్రేణి నేతలకు పార్టీలు గాలం వేలం వేయడంలో పోటి పడుతుండగా నాయకులు గోడలు దూకుతున్నారు. దీంతో ఓరుగల్లు జిల్లా వ్యాప్తంగా జోరుగా చేరికలు కొనసాగుతున్నాయి. బిఆర్ఎస్ టు కాంగ్రెస్, కాంగ్రెస్ టు బీఆర్ఎస్‌కు నేతల క్యూ కడుతుండగా ఓటర్లు నిషితంగా పరిశీలిస్తున్నారు. ఓటరు నాడి మాత్రం పార్టీలకు అంతు పట్టడం లేదు. పార్టీల కార్యకర్తలు వారే కాని కండువాలు మాత్రం మారుతున్నాయి. అధికార బిఆర్ఎస్ పార్టీ హ్యాట్రిక్ సాధించి ఎలాగైనా అధికారంలోకి రావాలని ఎన్నికల కథన రంగంలో అడుగడి ప్రచారంలో దూకుడు పెంచుతూనే మరోవైపు ఇతర పార్టీల నేతలను వారి స్థాయిని

వివరాలు 2 లో..



2 లో..

# ఎన్నికలకు సర్వత్ర.. సంసిద్ధం

- జిల్లా కలెక్టర్ శశాంక

*మహబూబాబాద్, నవంబర్3, ప్రభాతవార్త*

ఎన్నికలకు సర్వత్ర సంసిద్ధంగా ఉన్నామని నేటి నుండి నామినేషన్ల ప్రక్రియ కూడా మొదలుపెట్టడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ శశాంక అన్నారు. శుక్రవారం ఐడిఓసిలోని మీడియాసెంటర్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో జిల్లా ఎస్పి సంగ్రామ్‌సింగ్‌జి పాటిల్‌తో కలసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ శశాంక మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు సంసిద్ధంగా ఉన్నామని, ఎన్నికలను పారదర్శకత, జవాబుదారితనంతో నిర్వహిసున్నామని అన్నారు. ఈ నెల 3వ తేదీ నుండి 10వ తేదీ వరకు నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ నిర్వహిస్తున్నామని, ప్రభుత్వ సెలవుల్లో నామినేషన్‌ల ప్రక్రియ ఉండదని సూచించారు. జిల్లాలో 4.67లక్షల మంది ఓటర్లు ఉన్నట్లు, ఓటర్లకు అనుకూలంగా 539పోలింగ్ స్టేషన్‌లు ఏర్పాటు చేశామని తెలిపారు. పనులు వేగ వంతంగా జరుగు తున్నాయని అక్టోబర్ 31వరకు సప్లమెంటరీ రోల్ పూర్తిచేస్తామన్నారు. పోలింగ్ సిబ్బందికి కూడా మొదటి విడతగా అక్టోబర్ 31 నుండి

## 'మైనార్టీల సంక్షేమానికి బిఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తుంది'

16లో..

**దాస్యం వినయ్‌భాస్కర్**



*ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:*

మైనార్టీల సంక్షేమానికి బిఆర్ఎస్ ప్రభుత్వ కృషి చేస్తుందని తెలంగాణ అభివృద్ధి ఆగకూడదు అంటే బిఆర్ఎస్ పార్టీకి అండగా నిలవాలని బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. ఆదాలత్ లోని చోటిమసీద్, కేఎల్‌నెన్‌రెడ్డి కాలనీలోని షరీఫ్ అండ్ మసీద్ పరిసర ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించి ఓటును అభ్య ర్థించారు. ఎన్నికల ప్రచారంలో బ్రహ్మరథం పడుతున్న ప్రజలకు కృతాభి వందనలు తెలిపారు. దేశంలో

2లో..



## వరంగల్ తూర్పు నుంచి 3 నామినేషన్లు దాఖలు

**రిటర్నింగ్ అధికారి షేక్ రిజ్వాన్ బాషా**

*వరంగల్ ప్రతినిధి, నవంబర్ 03, ప్రభాతవార్త*

106 వరంగల్ తూర్పు నియోజకవర్గం నుంచి జిడబ్ల్యుఎంసిలో శుక్రవారం మూడు నామి నేషన్లు ఇద్దరు అభ్య ర్థులు...

2లో...

## జిల్లా సరిహద్దులో చెక్‌పోస్టులు తనిఖీ

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

జనగామ జిల్లా ప్రారంభమయ్యే పెంబర్తి, జీడికల్లు క్రాస్‌రోడ్డు గ్రామాలలో ఏర్పాటుచేసిన చెక్‌పోస్టులను శుక్రవారం జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ

# ఎన్నికలకు సర్వత్రా సంసిద్ధం

మొదటి పేజీ తరువాయి :

అక్టోబర్ 31 నుండి నవంబర్ 1వరకు రెండురోజులు ఎన్నికల పోలింగ్ శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగిందన్నారు. సుమారు 1003 ప్రొసైడింగ్ అధికారులు, మరో వెయ్యిమూడు మంది సహాయ ప్రొసైడింగ్ అధికారులకు మొత్తంగా 773 పోలింగ్ స్టేషన్‌లకు గాను 2006మందికి మొదటగా రాండమైజేషన్ పూర్తి చేసుకోవడం జరిగిందన్నారు. ఈ నెల 15తర్వాత రెండవ రాండమైజేషన్ పూర్తి చేస్తామన్నారు. పోలింగ్ కేంద్రాలకు రాలేక ఓటువేయలేని పరిస్థితిలో ఉన్న దివ్యాంగులతోపాటు 80సంవత్సరాలు దాటిన వృద్ధులకు కూడా ఇంటి నుండే ఓటుహక్కు కల్పించేందుకు 18,900 మందికి 12డి ఫారం అందించామన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా 7ఎస్ఎస్‌టి టీంలను ప్రతి నియోజ కవర్గంలో 24/7విధులు నిర్వహించేందుకు సిబ్బందిని కేటాయించడం జరిగిందన్నారు. వాహ నాలకు సిసి కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని వాటిని జిపిఎస్‌కు లింకు చేసి పర్యవేక్షిస్తున్నట్లు తెలియజేశారు.



ఎన్నికల నిబంధ నలను తప్పక పాటించా లన్నారు. సివిజిల్ యాప్ ద్వారా 29పిర్యాదులు స్వీకరించి 18పరి ష్కరించామని 11పిర్యాదులకు తగిన ఆధారాలు లేకపోవడంతో తొలగించడం జరిగిందన్నారు. 18పిర్యాదులలో 8ఎఫ్ఐఆర్ నమోదు చేయడం జరిగిందన్నారు. నవంబర్ 30వ తేదీన ఐదు గంటలకు ముందుగా 48గంటలు అనగా 28వ తేదీ సాయంత్రం ఐదు గంటల నుండి ప్రచారాన్ని నిలుపుదల చేయాలన్నారు. లేనిచో ఎన్నికల నిబందనల ప్రకారం చర్యలు తీసుకుం టామన్నారు. దోర్నకల్‌లో 89, మహబూ బాబాద్‌లో 84శాతాలతో గతంలో ఓటింగ్ నమోదు కాగా 86శాతం ఓటింగ్ నమోదైందన్నారు. పట్టణ ప్రాంతంలో తక్కువగా నమోదు కావడం, గ్రామీణ ప్రాంతాల్లో ఎక్కువగా పోలింగ్ కావ డానికి గల కారణాలు కూడా విశ్లేషించడం జరిగింద న్నారు. జిల్లాలో సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి చర్యలు తీసుకుంటామని క్రిటికల్ పోలింగ్ స్టేషన్‌లకు తక్షణ చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. ఓటరు గుర్తింపు కార్డుల పంపిణీలో భాగంగా 87వేల కార్డులకు గాను 69వేలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. 18వేలకు సంబందించి కార్డులు ప్రింట్ అవుతున్నాయని వెంటనే పంపిణీ చేస్తామన్నారు. అనంతరం ఎన్నికల పోలింగ్ విధానాన్ని, ఓటరు చైతన్యం కొరకు ముద్రించిన పోస్టర్‌లను ఆవిష్కరించారు. పాత్రికేయులకు ఓటుహక్కు బాధ్యతగా వినియోగించుకోవాలని తెలియజేసే బ్యాడ్జిలను పంపిణీ చేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డేవిడ్, ఎంసిఎంసి కమిటీ మోడల్ అధికారి సురేష్, పశు సంవర్ధక శాఖ అధికారి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా సరిహద్దులో చెక్‌పోస్టులు తనిఖీచేసి జిల్లా ఎన్నికల అధికారి

మొదటి పేజీ తరువాయి :



తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికలు-2023 సందర్భంగా జిల్లాలో ఎన్నికల నిబంధనల ప్రకారం ఎలాంటి ఇబ్బందులు లేకుండా సజావుగా ఎన్నికలు నిర్వహించడానికి జిల్లాకు కేంద్ర బాలగాలు వచ్చాయని, అక్రమ మద్యం, డబ్బు తదితర వస్తువులు రవాణా చేయకుండా పకడ్బందీగా తనిఖీలు నిర్వహించాలని, ప్రతీ వాహనాన్ని పరిశీలించిన పిదపనే వదలాలని సూచించారు. చెక్‌పోస్టులలో విడుతల వారీగా సిబ్బంది 24గంటలు విధులు నిర్వహించాలని, రిజిష్టర్లు, రికార్డులు పక్కాగా నిర్వహించాలన్నారు. వీడియో సర్వేలైన్స్ సిస్టం ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం చిత్రీకరించాలన్నారు. ఇప్పటివరకు తనిఖీచేసి సీజింగ్ చేసిన వస్తువులు, డబ్బు తదితర అంశాలపై సంబంధిత సిబ్బందిని అడిగి తెలుసు కున్నారు. ఆయన వెంట ఎన్నికల నోడల్ ఆఫీసర్లు డీఎంఓ. నరేందర్‌రెడ్డి, డీఆర్‌డీవో ప్రాజెక్టు డైరెక్టర్ మొగులప్ప తదితరులు పాల్గొన్నారు.

# ప్రలోభాల హోరు.. చేరికల జోరు

మొదటి పేజీ తరువాయి : బట్టి తాయిలాలు ఇస్తూ పార్టీలోకి ఆహ్వానిస్తున్నారు. కాగా అదే తరహాలో కాంగ్రెస్ పార్టీ సైతం అధికార పార్టీ ఎమ్మెల్యేలపై అలక బూనిన నేతలను తెలంగాణలో ఈసారి అధికారం కాంగ్రెస్‌దే అని తమ ప్రభుత్వం రాగానే సముచిత స్థానం కల్పిస్తామని హామీలు ఇస్తూ గులాబి నుండి హస్తం పార్టీలోకి ఆహ్వాని స్తుండటంతో రాజకీయం రసవత్తరంగా మారింది. ఓరుగల్లు జిల్లా వ్యాప్తంగా ఉన్న 12 స్థానాల్లో కాంగ్రెస్, బిఆర్ఎస్ నువ్వా నేనా..? అన్నట్లుగా పోటి పడుతుండగా బిజెపి మాత్రం ఒకటి రెండు నియోజకవర్గాల్లో కాంగ్రెస్, టిఆర్ఎస్‌కు పోటీనిస్తూ మూడో స్థానంలో నిలుస్తుంది. కాగా రూరల్ ప్రాంత నియోజక వర్గాల్లో బిజెపి పార్టీకి నిర్మాణం లేకపోవడంతో కమలం పార్టీ ప్రచారం అంతంత మాత్రంగానే కొనసాగుతుంది. కాంగ్రెస్... బిఆర్ఎస్ ప్రచారంలో దూకుడు పెంచుతూ ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. ఇరు పార్టీల ప్రచారంతో పల్లెల్లో ఎన్నికల కోలాహలం నెలకొంది. అటు ఇటు నేతలు మారుతున్నప్పటికి ప్రజలు ఓటర్లు మాత్రం పార్టీల తీరును నిశితంగా పరిశీలిస్తున్నారు.

**బిఆర్ఎస్‌కు గుదిబండగా మారిన బంద్ పథకాలు....**

కాగా గత రెండు పర్యాయాలు బిఆర్ఎస్ ఎమ్మె ల్యేలు నియోజకవర్గంలో కేసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలతో పాటు వేల కోట్లలో సంక్షేమ కార్యక్రమాలు నియోజకవర్గంలో చేపట్టినప్పటికి బిఆర్ఎస్ అధినేత కేసిఆర్ ప్రవేశపెట్టిన దళితబంధు, బీసీబంధు, డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల పథకాలు అర్హులకు చెందక పోవడంతో పై బందులతో బిఆర్ఎస్ పార్టీకి గ్రామాల్లో కొంత ఇబ్బంది కరంగా మారింది. కాగా రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ గాలివీస్తుందన్న నేపథ్యంలో ఓటర్లు ఈ సారి అధికార బిఆర్ఎస్ పార్టీకి మొగ్గు చూపుతారా..? లేక మార్పు కోరుకొని కాంగ్రెస్‌కు పట్టం కడుతారో వేచి చూడాలి.

# మైనార్టీల సంక్షేమానికి బిఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తుంది

మొదటి పేజీ తరువాయి :



ఎక్కడ లేని విధంగా ముఖ్యమంత్రి కేసిఆర్, బిఆర్ఎస్ ప్రభుత్వం తొమ్మి దిన్నర ఏండ్లలో ప్రతి వాడలో అభివృద్ధి కార్యక్ర మాలు, సంక్షేమ పథకాలు అంది స్తుంద న్నారు. ప్రచారంలో భాగంగా ఏ ఇంటికెళ్లి వెళ్లిన అనూహ్య స్పందన లభిస్తుందన్నారు.బిఆర్ఎస్ ప్రభుత్వం ద్వారా ఏదో ఒక సంక్షేమ పథకం కింద లబ్ధిపొందామంటున్నారు. మైనార్టీలకు దేశంలో ఏ ప్రభుత్వ చేయని విధంగా కేసిఆర్ సంక్షేమ పథకాలు అందించారన్నారు. సంక్షేమ పథకాలు లబ్ధిదారులు ప్రతి ఒక్కరు బిఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టోను అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేసే విధంగా చొరవ చూపాలన్నారు.

# దళితబంధు బాధితురాలు ఉదయలక్ష్మిని పరామర్శించిన ముద్దా పిచ్చయ్య

**-దళితబంధు బాధితులకు అండగా దళిత సంక్షేమ సంఘం**

వాజేడు ప్రభాతవార్త:

శుక్రవారం వాజేడు మండలం, చెరుకూరి గ్రామనికి చెందిన దళితబంధు బాధితురాలైన వేల్పుల ఉదయలక్ష్మిని తన ఇంటి వద్దనే పరామర్శించిన దళిత సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు ముద్ద పిచ్చయ్య. ఈ సందర్భంగా ముద్దా పిచ్చయ్య మాట్లాడుతూ. క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న నిరుపేదలైన వేల్పుల ఉదయలక్ష్మికి దళిత బంధు ఇస్తామని రెండు లక్షలు తీసుకొని మోసం చేయడం చాలా దారుణం. ఎక్కడ జరగని విధంగా భద్రాచలం నియోజకవర్గంలోనే దళితులను మోసం చేయడం జరిగిందన్నారు. గత మూడు రోజులుగా దళితబంధు బాధితులు వెంకటాపురం వాజేడు మండలాలకు చెందిన బాధితులు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం చుట్టూ తిరిగిన



ప్రయోజనం లేకుండా పోయింది. ఈ ఏజెన్సీ ప్రాంతాలలో దళితులకు రాజ్యాంగపరమైన హక్కులు లేక, భూమి లేక చదువుతున్న నిరుద్యోకులకు ఉద్యోగాలు లేక, ఉపాధి లేక దుర్భరమైన జీవితం గడుపుతుంటే, ఈ ప్రాంతంలో నిరుపేదలైన దళితులకు దళితబంధు అనే పథకం ద్వారా వెలుగు వస్తుందని ఆశిస్తున్న సందర్భంలో దళితబంధు పేరుతో నిరుపేద దళితుల వద్ద లక్షలాది రూపాయలు తీసుకొని మోసం చేయడం చాలా దారుణం అని అన్నారు. ఇప్పటివరకు ఈ ఏజెన్సీ ప్రాంతం భద్రాచలం నియోజకవర్గంలో ఏ ప్రజా ప్రతినిధి గెలిచినా దళితులను పట్టించుకున్న సందర్భాలు లేవు, ఇప్పటికైనా అన్ని రాజకీయ పార్టీలు ఈ ఏజెన్సీ ప్రాంతంలో నివసిస్తున్న దళితుల సమస్యలపై స్పందించాలని దళిత సంక్షేమ సంఘంగా డిమాండ్ చేస్తున్నాం. భద్రాచలం నియోజక వర్గంలో ఉదయలక్ష్మి లాంటి దళితబంధు బాధితులు ఎవరున్నా దళిత సంక్షేమ సంఘం అండగా నిలబడుతుందని ఈ సందర్భంగా తెలిజేస్తున్నాం. ఈ కార్యక్రమంలో తెలంగాణ మాదిగ దండోరా రాష్ట్ర నాయకులు గురిజాల వెంకటేశ్వర్లు, ఇసంపల్లి ముత్యం పాల్గొన్నారు.

# విద్యార్థుల ఉత్తీర్ణత శాతాన్ని పెంపొందించాలి

దుగ్గొండి, నవంబర్ 3, ప్రభాతవార్త

విద్యార్థుల ఉత్తీర్ణత శాతాన్ని పెంపొందించాలని సీస్ జిల్లా అబ్జర్వర్ పరమేశ్వర్ అన్నారు. మండల కేంద్రం ప్రభుత్వ హైస్కూల్‌లో ఎడ్యూకేషనల్ అచీవ్‌మెంట్ సర్వే 2023ను పురస్కరించుకొని జిల్లా ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆరోతరగతి, 9వ తరగతి సర్వే పరీక్షను శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థుల రికార్డులను చూసి పాఠశాల మౌళిక వసతులను తనిఖీ చేశారు. అన్ని వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి చదువుల సత్యనారాయణ, ప్రధానోపాధ్యాయులు ఎర్రగొండ రామస్వామి, ఉపాధ్యాయులు తేజస్విని, నందినిలు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్‌లోకి వలసల పర్వం

**-పెద్ది సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరిన 10 కుటుంబాలు**

నల్లబెల్లి, నవంబర్ 3, ప్రభాతవార్త

నల్లబెల్లి మండలం మెడపెల్లి గ్రామం కాంగ్రెస్ పార్టీకి చెందిన ముఖ్య నాయకులు మరియు కార్యకర్తలు శుక్రవారం నర్సంపేట నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు.బిఆర్ఎస్ పార్టీలో పాడియ భద్ర(మాజీ ఎంపీటీసీ మేడపల్లి), తేజావత్ సక్రు, సునావత్ ఈర్య, అజ్మీర వీరన్న, బానోతు చందు, అజ్మీర యాకూబ్, మాలోతు వెంకటేశ్వర్లు, దారావత్ వీరన్న, తాళ్లపెల్లి యాకయ్య, జెట్టి ఓదేలు, ఇట్టబోయిన సుధాకర్, ఈక సుధాకర్, బానోతు లాల్ సింగ్ చేరారు.వీరిని పార్టీలోకి సాదరంగా ఆహ్వానించి శుభాకాంక్షలు మండల స్థానిక నాయకులు తెలియజేశారు.

# అభివృద్ధిని చూసి పార్టీలో పెరుగుతున్న భలం: ఎమ్మెల్యే పెద్ది

నల్లబెల్లి, నవంబర్ 3, ప్రభాతవార్త



తనకు వచ్చిన అవకాశంతో అతని కాలంలోనే ఎక్కువ శాతం అభివృద్ధి చేశానని దీనిని గమనించిన వివిధ పార్టీల కార్యకర్తలు నాయకులు బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని మేడపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, ఎమ్మెల్యే పెద్ది సమక్షంలో శుక్రవారం బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి కండువా కప్పిన పెద్ది పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పెద్ది మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసిఆర్ చేస్తున్న అభివృద్ధిని చేసి ప్రజలు మల్లి బిఆర్ఎస్ ప్రభుత్వానికి పట్టం కట్టేందుకు ఆశీర్వదిస్తున్నారని ఆయన గుర్తు చేశారు. గత ప్రభుత్వాలు చేయని అభివృద్ధి కేసిఆర్ ప్రభుత్వం చేసిందని గమనించిన వివిధ పార్టీల కార్యకర్తలు, నాయకులు బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని ఆయన పేర్కొన్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీకి చెందిన పది కుటుంబాలు పెద్ది సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ లావుడ్య తిరుపతి, మాజీ ఎంపిటిసి, పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ డివిజన్ ప్రచార కమిటీ కో ఆర్డినేటర్‌గా గోనె యువరాజు



నర్సంపేట, నవంబర్ 3, ప్రభాతవార్త

బిఆర్ఎస్ డివిజన్ ప్రచార కమిటీ కో ఆర్డినేటర్‌గా గోనె యువరాజు నియామకం చేశారు. పార్టీ ఆదేశాల మేరకు ఈ నియామకం జరిపినట్లు బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్ రెడ్డి ప్రకటించారు. ఈ సందర్భంగా పెద్ది సుదర్శన్ రెడ్డికి హృదయ పూర్వక కృతజ్ఞతలు గోనె యువరాజు తెలియజేశారు.

## నూతన వంగడాలతో అధిక దిగుబడులు



దుగ్గొండి, నవంబర్ 3, ప్రభాతవార్త

రైతులు నూతన వంగడాలతో వ్యవసాయం సాగు చేస్తే అధిక దిగుబడులు వస్తాయని వరంగల్ రాశి టెరటరి మేనేజర్ రాజిరెడ్డి అన్నారు. మండలంలోని తిమ్మంపేట గ్రామంలో శుక్రవారం రాశీసీడ్స్ వారి ఆధ్వర్యంలో రాశీ రైతు కడారి పత్తిలో క్షేత్రీయ ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు విత్తనాలు విత్తేముందు మంచి విత్తనాలు విత్తితే మంచి ఫలితాలు వస్తాయన్నారు. రాశీసీడ్స్ విత్తనాలు విత్తితే కాయ సైజు పెద్దగా పత్తితీయడం సులభంగా వస్తుందన్నారు. త్వరగా కాపుకు వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సీవో రవి, రైతులు జనార్ధన్‌రెడ్డి, రాజయ్య, పాలడుగుల రామయ్య తదితరులు పాల్గొన్నారు.

## బహుజన సమాజ్ పార్టీలో చేరికలు

నర్సంపేట, నవంబర్ 3, ప్రభాతవార్త

నియోజకవర్గంలోని నల్లబెల్లి నుండి బహుజన సమాజ్ పార్టీలో 50 కుటుంబాలు నర్సంపేట అధ్యక్షులు బుర్రి సాగర్, మాసాని రమేష్, మహిళా అధ్యక్షురాలు గందం స్వప్న, నియోజకవర్గ నాయకులు ఒంటరి రాములు, పార్టీ ముఖ్య నాయకుల సమక్షంలో పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో గుండాల శ్రీశైలం, కుమారస్వామి, పండుగ సాంబయ్య, సుమన్, విజయ్, రాజ్‌కుమార్, గుండాల సునీల్ వార్డు మెంబర్, అనిల్, పండుగ కిరణ్, మదన్, సతీష్, శ్రీనివాస్, పాండవుల మనోజ్, పెండోట రామ్మోహనచారి, నెక్కొండ మండలంలోని పనికర గ్రామంలో సింగం వెంకటేశ్వర్లు, కుంట సారయ్య, సింగం రాజు, కుంట సుభాష్, గోవర్ధన్ కృష్ణ, బోనాల సమ్మయ్య, పొన్నం స్వామి, నారబోయిన యాకయ్య, కోల లక్ష్మణ్, కోలా వీరస్వామి, సంకాల వీరస్వామి, కుల వినయ్, దుబ్బాకుల అశోక్, కుంట సారయ్య, సంఘం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



## టిడిపి నాయకులు బిఆర్ఎస్‌లో చేరిక



చెన్నారావుపేట, నవంబర్ 3, ప్రభాతవార్త

మండలంలోని చెన్నారావుపేట గ్రామం నుండి టిడిపి పార్టీకి చెందిన 10 కుటుంబాలు శుక్రవారం బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ మేరకు నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో మండల ప్రదాన కార్యదర్శి అల్లాడి నారాయణ, గ్రామ పార్టీ అధ్యక్షుడు అడపా మహేష్ , గ్రామ కార్యదర్శి జట్టబోయిన భిక్షపతి, మండల సీనియర్ నాయకులు రోడ్డ ఐలయ్య, రాధారపు సూరయ్య, గ్రామ కార్యవర్గ సభ్యులు జన్ను సతీష్ తదితరులు ఉన్నారు. అలాగే యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు వజెంతి రాజు చేరారు. ఈ కార్యక్రమంలో చెన్నారావుపేట గ్రామ ఎన్నికల ఇంచార్జ్ తూటి శ్రీనివాస్, మండల ప్రదాన కార్యదర్శి హంస విజయరామరాజు, గ్రామ పార్టీ అధ్యక్షులు కందగట్ల సాంబయ్య, గ్రామ బీసీ సెల్ అధ్యక్షులు రాసమల్ల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## కస్తూరిబా విద్యార్థినిలకు క్రీడా సామాగ్రి అందజేత

చెన్నారావుపేట, నవంబర్ 3, ప్రభాతవార్త



చెన్నారావుపేట కస్తూర్బా గాంధీ బాలికల గురుకులంలో విద్యార్థులకు సామాజిక స్పృహ కలిగిన యువకులు సామాగ్రిని పంపిణీ చేశారు. మండలంలోని పాపయ్యపేట గ్రామానికి చెందిన మదిరాజ్ సాయి రతన్(సన్నీ అన్న యువసేన), సామాజిక సేవా దృక్పధ ఫిలాంతర, జన్మదిన వేడుకల సందర్భంగా విద్యార్థినీలకు వివిధ రకాల క్రీడా సామాగ్రిని అందజేశారు. క్రీడా సామాగ్రి అందివ్వడం పట్ల విద్యార్థులు, ఉపాధ్యాయులు సంతోషం వ్యక్తం చేసి వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీఎస్ హెచ్ ఓ మెట్టుపట్టి జ్యోతి, ప్రెసిడెంట్ వద్దూరి అఖిల్ గౌడ్, కత్తి స్వామి గౌడ్, జాటోతు యాకుబ్, ప్రణీత్, రాజేష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## న్యూట్రీషన్ కిట్ల పంపిణి

నల్లబెల్లి, నవంబర్ 3, ప్రభాతవార్త



మండల కేంద్రంలోని ప్రాథమిక వైద్యశాలలో వైద్య సిబ్బంది న్యూట్రీషన్ కిట్లను శుక్రవారం పంపిణి చేశారు. భూక్య చంద్రకళ పుప్పాల పావని, బోగ సంగీతతో పాటు దాసరి కళ్యాణిలకు న్యూట్రీషన్ కిట్లను అందజేసినట్లు వైద్యాధికారి నిఖిత, పిహెచ్ఎన్ రజిని, హెల్త్ అసిస్టెంట్ హెప్సిబా, ఏఎన్ఎంలు మాధవి, అన్నమ్మ, జయమ్మ, కవితలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## నేటి నుంచి మండలంలో ప్రచారం ప్రారంభం

నల్లబెల్లి, నవంబర్ 3, ప్రభాతవార్త



నేటి నుంచి అనగా శనివారం బిఆర్ఎస్ పార్టీ ఎన్నికల ప్రచారం జరుగుతుందని ఆ పార్టీ మండల అధ్యక్షుడు బానోతు సారంగపాణి పేర్కొన్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని పార్టీ కార్యాలనయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయాన్ని ఉదయం ప్రారంభించి అనంతరం మండలంలోని 16 గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారని ఆయన తెలిపారు. మండల కేంద్రంలోని మూడుచెక్కలపల్లి, భూల్యతండా, ఎర్రచెరువుతండా, వేధనగర్, శంషాబాద్, పాత, కొత్తగోవిందాపూర్, లైన్‌తండా, కొండాపూర్, ఆసరవెల్లి, రాంపూర్, మేడపల్లి, గొల్లపల్లి, ఈర్యతండా, రామారావునతండా, గుండ్లపహాడ్‌గొల్లపల్లి, గాంధీనగర్, ఒల్లెనర్సయ్యపల్లి, మామిండన్లవీరయ్యపల్లి, పంతులపల్లి, నాగరాజుపల్లి ప్రచారం నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఎన్నికల ఇంచార్జి చెట్టుపెల్లి మురళీధర్ మండల కన్వీనర్ ఊడ్గుల ప్రవీణ్‌గౌడ్, నర్సంపేట మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ పాలెపు రాజేశ్వర్‌రావు, పార్టీ ప్రధాన కార్యదర్శి కొత్తపెల్లి కోటిలింగాచారి, మాజీ ఎంపిపి కక్కెర్ల శ్రీనివాస్‌గౌడ్, క్లస్టర్ ఇంచార్జిలు వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి కార్యకర్త సైనికుడిలా కృషి చేయాలి



దుగ్గొండి, నవంబర్ 3, ప్రభాతవార్త

ప్రతి కార్యకర్త సైనికుడిలా నిరంతరం పాటుపడాలని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. మండలంలోని నారాయణనతండా, కేశవపురం, లక్ష్మిపురం, రేకంపల్లి గ్రామాలలో వివిధ పార్టీల నుండి పెద్ది సమక్షంలో శుక్రవారం చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారన్నారు. వికలాంగులు, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, గీతాకార్మికులకు, ఆసరా పెన్షన్లు ప్రవేశపెట్టి అండగా ఉంటున్నారన్నారు. పార్టీ కోసం పనిచేసిన ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు కొర్ర మదు, పాండవుల సురేష్, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్, నర్సంపేట మార్కెట్ కమిటి చైర్మన్ పొన్నం మొగిళి, ఎంపిపి కాట్ల కోమల భద్రయ్య, సొసైటి చైర్మన్ ఊరటి మైపాల్‌రెడ్డి, ఎంపిటిసిలు మాలోతు చంద్రునాయక్, మామునూరి సుమన్, సోనిరథన్, మేర్గు రాంబాబు, బొమ్మగాని రవికుమార్, దొంతర సాయిలు, మురళి, చిరంజీవి, రాజన్న తదితరులు పాల్గొన్నారు.

## మొదటి రోజు రెండు నామినేషన్లు దాఖలు

నర్సంపేట, నవంబర్ 3, ప్రభాతవార్త

శాసన సభ ఎన్నికలకు నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ప్రారంభమైనందు మొదటి రోజు అయిన శుక్రవారం రెండు నామినేషన్లు దాఖలు అయ్యాయి. ఎంసిపిఐయు పార్టీ తరుపున బిఎల్ఎం అభ్యర్థిగా పెద్దారపు రమేష్ తన నామినేషన్ పత్రాలను స్థానిక ఆర్డీవో కార్యాలయంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి కృష్ణవేణికి నామినేషన్ పత్రాలు అందించారు. ఆయనతో పాటు ఆ పార్టీ నాయకుడు మద్దికాయల



# అసాంఘీక శక్తుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**-కాటారం సిఐ పొన్నమనేని రంజిత్ రావు**

**-దామరకుంటలో పోలీసుల కార్డెన్ సర్చ్**

**కాటారం, నవంబర్ 3, ప్రభాతవార్త**

అసాంఘీక శక్తుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కాటారం సిఐ పొన్నమనేని రంజిత్ రావు అన్నారు. శుక్రవారం రాత్రి కాటారం మండలంలోని దామరకుంట గ్రామంలో పోలీసు బలగాలతో కార్డెన్ సర్చ్ నిర్వహించి సిఐ పొన్నమనేని రంజిత్ రావు, కాటారం ఎస్ఐ మ్యాక అభినవ్‌లు మాట్లాడారు. ఎన్నికల నేపథ్యంలో ప్రజలు ఎవరూ కూడా గొడవలకు తావు లేకుండా ఎన్నికల నిర్వహణకు సహకరించాలని అన్నారు. ప్రజలకు అండగా పోలీసు ఉంటుందనే ఉద్దేశ్యంతో గ్రామంలో కార్డెన్ సర్చ్ నిర్వహించినట్లు తెలిపారు. ఎన్నికల్లో జరిగిన గొడవలకు కేసులు నమోదైతే జీవితాంతం ఉంటాయని, రాజీ పడటానికి వీలు ఉండదని, ఎన్నికలు జరిగినా కేసులలో ఉన్న వ్యక్తులను స్టేషన్‌కు పిలిపించి బైండోవర్ చేయాల్సి వస్తుందని తెలిపారు. యువత పెడదారిన పట్టకుండా ఉండాలని, విద్యతోనే ఉన్నతులుగా ఎదుగుతారని, కావున ఆదిశగా యువత సన్మార్గంలో నడుచుకొని అందరికీ ఆదర్శంగా నిలువాలని కోరారు.



ఈకార్యక్రమంలో కాటారం పోలీస్ సబ్ డివిజన్ పరిధిలోని ఎస్ఐలు, స్పెషల్ పార్టీ పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మీపురం తండాలో బిఆర్ఎస్ ఇంటింటా ప్రచారం



**చిట్యాల, నవంబర్ 3, ప్రభాతవార్త**

మండలంలోని లక్ష్మీపురం తండాలో భారత రాష్ట్ర సమితి అభ్యర్థి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి గెలుపు కోసం నాయకులు ఇంటింట ప్రచార కార్యక్రమాన్ని చేపట్టారు. భారత రాష్ట్ర సమితి అధినేత కేసీఆర్ చేపట్టిన అభివృద్ధి సంక్షేమాన్ని ప్రజలకు వివరిస్తూ ప్రచార కార్యక్రమాన్ని ముమ్మరం చేశారు. ప్రచార కార్యక్రమానికి జడ్పీటీసీ గొర్రె సాగర్ హాజరై మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తుందని స్పష్టం చేశారు. ప్రతి గడపగడపకు సంక్షే పథకాలు అందేలా సిఎం కేసిఆర్ పని చేసినట్లు గుర్తు చేశారు. సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకొని భారత రాష్ట్ర సమితి అభ్యర్థి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డినీ అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనంతరం గ్రామానికి చెందిన 30మంది కాంగ్రెస్, బిజేపీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు భారత రాష్ట్ర సమితిలో చేరారు. పార్టీ కండువాలు కప్పి జడ్పీటీసీ గొర్రె సాగర్ వారిని పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో సర్పంచ్ నెహ్రూ నాయక్, వైస్ ఎంపిపి రాంబాబు, నాయకులు,పాల్గొన్నారు.

# గుడుంబా స్థావరాలపై పోలీసుల దాడులు

**కాటారం, నవంబర్ 3, ప్రభాతవార్త**

కాటారం మండలంలోని దామరకుంట గ్రామంలో కాటారం పోలీసు సిఐ పొన్నమనేని రంజిత్ రావు ఆధ్వర్యంలో గుడుంబా స్థావరాలు, నిషేధిత బెల్ట్ షాపులపై శుక్రవారం రాత్రి దాడులు నిర్వహించారు. 18లీటర్ల గుడుంబా, 900లీటర్ల బెల్లం పానకంను ధ్వంసం చేసినట్లు తెలిపారు. ఎలాంటి వాహన పత్రాలు లేని 21ద్విచక్ర వాహనాలను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. ఈసందర్భంగా సిఐ రంజిత్



రావు మాట్లాడుతూ..ఎన్నికల నేపథ్యం లో ప్రతి ఒక్కరూ ఎన్నికల నియా మవళిని అనుగుణంగా నడుచుకోవాలని తెలిపారు. ప్రతి ఒక్కరూ గ్రామంలో ఎలాంటి అలజడులు, గొడవల్లో పాల్గొనవద్దని, ఎన్నికల వేళ నేరాలు అతి తీవ్రంగా ఉంటాయని పేర్కొన్నారు. కావున ప్రతి గ్రామంలో ఎన్నికలు సజావుగా జరిగేందుకు సహకరించుకోవాలని తెలిపారు. గ్రామాల్లో నిషేధిత మద్యం, గుట్కా, ఇతర వ్యాపారాలను కొనసాగించి కేసుల పాలు కావద్దని సూచించారు. ఈదాడుల్లో కాటారం పోలీస్ సబ్ డివిజన్ పరిధిలోని ఎనిమిది మంది ఎస్ఐలు, హెడ్ కానిస్టేబుళ్లు ముగ్గురు. కానిస్టేబుళ్ళు 7, మహిళా పోలీసులు 5, సిఆర్‌పిఎఫ్ జవాన్‌లు 28మంది మొత్తం 52మంది పాల్గొన్నట్లు కాటారం ఎస్ఐ మ్యాక అభినవ్ తెలిపారు.

## విశ్వరూప మహాసభను విజయవంతం చేయాలి

**'కాటారం ఎమ్మార్పిఎస్ మండల అధ్యక్షుడు మంతెన చిరంజీవి మాదిగ**



**కాటారం, నవంబర్ 3, ప్రభాతవార్త**

పార్లమెంట్‌లో ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టాలని కోరుతూహైదరాబాద్‌లోని పెరేడ్ గ్రౌండ్‌లో ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించే విశ్వరూప మహాసభను విజయవంతం చేయాలని కాటారం ఎమ్మార్పిఎస్ మండల అధ్యక్షుడు మంతెన చిరంజీవి మాదిగ కోరారు.కాటారం మండలంలోని ఇబ్రహీంపల్లి గ్రామంలో విశ్వరూప మహాసభ వాల్ పోస్టర్లను విడుదల చేశారు.ఈ సంధర్భంగా చిరంజీవి మాదిగ మాట్లాడుతూ రాబోవు పార్లమెంట్‌లో ఎస్సీ వర్గీకరణే లక్ష్యంగా విశ్వరూప మహాసభను మంద కృష్ణ మాదిగ అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నారని ప్రతీ ఒక్క ఎమ్మార్పిఎస్ కార్యకర్త సభకు తరలించే విధంగా కృషి చేయాలని కోరారు.కార్యక్రమంలో కాటారం ఎంఎస్పీ సబ్ డివిజన్ ఇంఛార్జీ చందగ్రిరి అశోక్, ఎమ్మార్పిఎస్ నాయకులు మంతెన శ్రీనివాస్, వెంకటేష్, సంతోష్, రఘు, బాపు,పోచయ్య, రాజయ్య, ప్రభ్రాకర్, సారక్క, తదిరతులు పాల్గొన్నారు.

## ప్రజలు ఎవరూ మావోయిస్టులకు సహకరించ కూడదు

**-మహముత్తారం(అడవిముత్తారం) ఎస్ఐ సుధాకర్ దాసరి**

**-పోలంపల్లిలో పోలీసుల కమ్యూనిట్ కాంటాక్ట్**

**మహముత్తారం, నవంబర్ 3, ప్రభాతవార్త**

ప్రజలు ఎవరూ కూడా మివోయిస్టులకు సహకరించ వద్దని మహముత్తారం(అడవిముత్తారం) ఎస్ఐ సుధాకర్ దాసరి అన్నారు. ఎస్ఐ సుధాకర్, 58బి సిఆర్‌పిఎఫ్ కంపెనీ ఆర్ఐ భాస్కర తమ బృందాలతో మండలంలోని పోలంపల్లి గ్రామంలో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమాన్ని నిర్వహించి మాట్లాడారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఎలాంటి గొడవలకు తావు ఇవ్వకూడదని, దీనితో పాటు ప్రజలలో ఎవరైతే నైపుణ్య తరగతులకు హజరయ్యేయవారు సిఆర్‌పిఎఫ్ వారికి తమ వివరాలను అందజేయాలని అన్నారు. ఏవిభాగంలో నైపుణ్యం పెంపుదల తరగతులు కోరుకుంటున్నారో తెలియజేయాలని కోరారు. ఈకార్యక్రమంలో వారితో పాటు సిఆర్‌పిఎఫ్ జవాన్‌లు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.






## మంథనిలో సునీల్ రెడ్డి గెలుపు ఖాయం

**-సునీల్ రెడ్డికి టికెట్ కేటాయించడంపై హర్షం**



**మల్హర్‌రావు, నవంబర్ 3, ప్రభాతవార్త**

భారతీయ జనతా పార్టీ మంథని నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి చంద్రుపట్ల సునీల్ రెడ్డి గెలుపు ఖాయమని బిజేపి మండల పార్టీ అధ్యక్షులు ముడితనపెల్లి ప్రభాకర్ అన్నారు. గురువారం బిజేపి మంథని నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా రాష్ట్ర నాయకులు చంద్రుపట్ల సునీల్ రెడ్డిని బిజేపి అధిష్టానం ప్రకటించడం పట్ల బిజేపి మండల పార్టీ ఆధ్వర్యంలో కొయ్యూరు, తాడిచర్ల ప్రధాన సెంటర్‌లలో ఘనంగా సంబరాలు నిర్వహించి టపాకాయలు కాల్చారు. ఈసందర్భంగా బిజేపి మండల పార్టీ అధ్యక్షుడు ముదుతనపల్లి ప్రభాకర్ మాట్లాడుతూ.. ఈఎన్నికల్లో ప్రజలు ఒక కొత్త నాయకత్వం కావాలని ఆకాంక్షిస్తున్నారని కుట్రలు, కుతంత్రాలను, హత్య రాజకీయాలను ప్రజలు గమనిస్తున్నారని, ఈఎన్నికల్లో ప్రజలు నీతి, నిజాయితీకి, ఉన్నత విద్యవంతుడైన సునీల్ రెడ్డిని ప్రజలు భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈకార్యక్రమంలో వారి వెంట మండల ప్రధాన కార్యదర్శులు గీట్ల శ్రీనివాస్ రెడ్డి, లావుడ్యా శ్రీనివాస్ నాయక్, సభాపత్ నాగరాజు నాయక్, ఉపాధ్యక్షులు రాగం సతీష్ యాదవ్, నేరేడుకొమ్మ సుగుణాకర్ రావు, నాయకులు ఊట్నూరి శ్రావణ్, గంగాధరి సమ్మయ్య, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు షేక్ నిషాన్ పాషా, ఉపాధ్యక్షులు బిజేవైఎం అధ్యక్షులు నూకల మహేందర్, అంగజాల సంజీవ్, మల్లెవేణి రమేష్, ఉదరి మహేష్, గాదనవేని రాజయ్య, తూండ్ల రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర వ్యాప్తంగా బిసీ ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపించాలి

**-బహుజన సేన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వాసు యాదవ్**




**మల్హర్‌రావు, నవంబర్ 3, ప్రభాతవార్త**

రాష్ట్ర వ్యాప్తంగా బిసీ ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపించాలని బహుజన సేన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కె.వాసు యాదవ్ విజ్ఞప్తి చేశారు. శుక్రవారం మల్హర్‌రావు మండలం కొయ్యూరు ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. మంథని శాసనసభ నియోజకవర్గం నుండి శాసనసభ అభ్యర్థిగా నిలబడిన బీసీ అభ్యర్థి పుట్ట మధును అధిక మెజార్టీతో గెలిపించాలని, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ ప్రజలను కోరారు. మేమెంతో మావాట అన్ని రంగాలలో దక్కాలని, రాష్ట్ర వ్యాప్తంగా బీసీ అభ్యర్థులకు బహుజన సేన మద్ధతు ఇస్తుందన్నారు. ఈకార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం భూపాలపల్లి జిల్లా ఇంచార్జ్ విజయగిరి సమ్మయ్య, అక్కినవేని సమ్మయ్య ముదిరాజ్, కత్తరసాల, రవి యాదవ్, ప్రసాద్ గౌడ్, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాల నుంచి ఆయూబ్, శేఖర్, లక్ష్మయ్య, వినయ్, సమ్మరాజు, వెంకట్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.




# వినయన్న వెంటే పశ్చిమ ప్రజలు



31వ డివిజన్ కార్పొరేటర్ మామిండ్ల రాజు, మాజీ కార్పొరేటర్ మాడిశెట్టి శివశంకర్, 31వ డివిజన్ ఇంచార్జి జోరిక రమేష్, యూత్ అధ్యక్షులు ఆదె ఉమేష్, కామగోని వెంకటేశ్వర్లు, పద్మాచారి, సోషల్‌మీడియా ఆర్గనైజర్ సృజన్, రాచమల్ల మధు, కలకోట్ల ఉమేష్ సీనియర్ నాయకులు తదిరులు పాల్గొన్నారు.

### 31వ డివిజన్ కు చెందిన పలువురు బిఆర్ఎస్‌లో చేరిక

**ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:**
సీఎం కేసిఆర్ చేసిన అభివృద్ధి అమలు చేసిన సంక్షేమ పథకాలు నచ్చే ప్రజలు బిఆర్ఎస్‌ను ఆదరిస్తున్నారని పశ్చిమ ప్రజలు వినయన్న వెంటే అని కూడా చైర్మన్ సంఘం రెడ్డి సుందర్‌రాజ్‌యాదవ్ అన్నారు. 31వ డివిజన్ న్యూశాయంపేటలో శుక్రవారం ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఆదె బస్వరాజుకు ఆయన కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఆయనతో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు బిఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా సుందర్‌రాజ్‌యాదవ్ మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అన్ని వర్గాలకు మేలు జరిగిందన్నారు. బంగారు తెలంగాణ కోసం పాటుపడే ఏకైక పార్టీ బిఆర్ఎస్ అని తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధికి ఐదువేల కోట్ల నిధులు తీసుకొచ్చిన ఘనత వినయ్‌భాస్కర్‌కే దక్కుతుందన్నారు. రానున్న రోజుల్లో వినయన్న నాయకత్వంలో నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో

## బీసీలను మోసం చేస్తున్న కాంగ్రెస్



**ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు 3 ప్రభాతవార్త :**
కాంగ్రెస్ పార్టీ బీసీలను మోసం చేస్తుందని బీసీ జాక్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ తిరునహరి శేషు విమర్శించారు. సుబేదారిలోని బీసీ నాయకులు చిన్నాల యశ్వంత్‌యాదవ్ అధ్యక్షతన శుక్రవారం జరిగిన సమావేశంలో పాల్గొన్న డాక్టర్ శేషు మాట్లాడుతూ తెలంగాణ శాసనసభ ఎన్నికలలో పోటీచేయడానికి బీసీలకు అన్ని పార్టీలకంటే అతితక్కువ స్థానాలను కేటాయించడమే కాకుండా బీసీ డిక్లరేషన్ ప్రకటిస్తామని హామీ ఇచ్చి ఇంతవరకు ఆ విధమైన ప్రయత్నాలు కూడా చేయడం లేదని విమర్శించారు. రాహుల్‌గాంధీ మాట్లాడుతూ రెండుశాతం ఓట్లులేని బీజేపీ బీసీ ముఖ్యమంత్రిని ఎలా చేస్తుందని విమర్శిస్తున్నారు అంటే కాంగ్రెస్‌కి బీసీ ముఖ్యమంత్రి కావడం ఇష్టం లేదనుకోవాలా మరి కాంగ్రెస్ పార్టీనే బీసీ ముఖ్యమంత్రిని ప్రకటించకుండా ఎందుకు విమర్శలు చేస్తుందని ప్రశ్నించారు. అధికారంలో ఉన్న బీఆర్ఎస్ అధికారంలోకి వస్తామని కలలు కంటున్న కాంగ్రెస్ బీసీల అభివృద్ధి సంక్షేమం రాజ్యాధికారంపట్ల తమ వైఖరి ప్రకటించకుండా ఎందుకు విమర్శలు చేస్తున్నారు బీసీలకు టికెట్లు కేటాయించకుండా డిక్లరేషన్ ప్రకటించకుండా బీసీలను మోసం చేయాలని కాంగ్రెస్ చూస్తుందని విమర్శించారు. ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ బీసీల పట్ల తమ వైఖరి ప్రకటించాలని డిమాండ్‌చేశారు. కార్యక్రమంలో బీసీ నాయకులు ధారబోయిన సతీష్, రమేష్, నరేందర్, జితేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కు వినియోగంపై యువకుడికి చైతన్యం

**చెన్నారావుపేట, నవంబర్ 3, ప్రభాతవార్త**
ఓటు హక్కును స్వచ్ఛందంగా వినియోగించడంపై యువకుడు చైతన్యం కలిగిస్తూ ఆదర్శంగా నిలుస్తున్న సంఘటన మండలంలోని కోనాపురం గ్రామంలో నెలకొంది. గ్రామానికి చెందిన యువ ఓటర్ కట్టె ప్రణీత్ మాట్లాడుతూ ఓటర్లను ఓటుకు నోటు తీసుకోవడం నేరమని, డబ్బులు తీసుకొని ఓటేస్తే అవినీతి నాయకులే తయారవుతారని, ముఖ్యంగా యువకులకు అవగాహన కల్పించడానికి యూత్ ఫర్ బేటర్ పాలిటిక్స్ వారు ప్రారంభించిన ఆన్లైన్ రెవల్యూషన్ ఛాలెంజ్‌ను తాను స్వీకరించడం జరిగిందని అన్నారు. అందులో భాగంగా ఇంటిముందు ఒక పోస్టర్ అందించి సోషల్‌మీడియాలో పోస్ట్ చేయాలని ఆ పోస్టులో ఇలా రాసి ఉంటుందనీ, నా ఓటు ఇంకా మా ఇంట్లో వాళ్ల ఓట్లు అమ్మకానికి లేవు దయచేసి మా ఓటు కొనడానికి రావద్దు ఇలా చేస్తే కనీసం యువకులలో ఎందరో కొందరైనా అవగాహన పొంది ఓటుకు నోటు తీసుకోకుండా ఉంటారన్నారు. ప్రతి ఒక్కరు ఈ చాలెంజ్‌లో పాల్గొంటే కనీసం సమాజంలో ప్రజలకు ఓటుకు నోటు తీసుకోవడం నేరమని తెలుస్తుందని అన్నారు.



# కాంగ్రెస్‌లో భారీగా చేరికలు



**పర్వతగిరి, నవంబర్ 3, ప్రభాతవార్త**
మండల కేంద్రంలోని ఎన్నికల కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీలో రోల్లకల్ గ్రామానికి చెందిన 50 మంది యువకులు వడ్డకొండ ఎంపిటిసి అత్తి రేవతి కుమార్ గ్రామ పార్టీ అధ్యక్షుడు మంగ్యనాయక్ గారి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. జిల్లా ఉపాధ్యక్షులు పిన్నింటి అనిల్‌రావు, మండల పార్టీ అధ్యక్షులు జాటోతు శ్రీనివాస్‌నాయక్ వారి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి మంచి భవిష్యత్తు ఉందని రేవంత్‌రెడ్డి నాయకత్వంలో విద్యావంతులైన యువతీ యువకులకు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో ఉద్యోగ అవకాశాలు వస్తాయని ఉపాధి కల్పిస్తారనే నమ్మకంతో విద్యావంతులు, మేధావులు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని శ్రీనివాస్‌నాయక్ అన్నారు. సోనియాగాంధీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీ పథకాలను కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు గడపగడపకు పథకాలను తీసుకెళ్లి విస్తృతంగా ప్రచారం చేయాలని శ్రీనివాస్‌నాయక్ అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామ పార్టీ అధ్యక్షులు బూరుగుమల్ల లింగారెడ్డి, దరంసోతు తండా తిరుపతి, పెద్దతండా వీరన్ననాయక్, రావూరు అబ్రపోయిన రవి, మోతియాతండా మాలోతు రవి, అన్నారం గొడుగు రమేష్, సోమారం పంతులునాయక్, ఆయా గ్రామ పార్టీ బూత్ కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు.

## అరూరికి మద్దతుగా ఏకగ్రీవ తీర్మానాలు చేసిన నారాయణపురం గౌడ్ సంఘం సొసైటీ సభ్యులు

**పర్వతగిరి, నవంబర్ 3, ప్రభాతవార్త**
పర్వతగిరి మండలం నారాయణపురం గ్రామానికి చెందిన నారాయణపురం గౌడ్ సంఘం సొసైటీ సభ్యులు ఎమ్మెల్యే అభ్యర్థి అరూరి రమేష్ సమక్షంలో ముకుమ్మడిగా బిఆర్ఎస్ పార్టీలో చేరి ఎమ్మెల్యే అరూరి రమేష్‌కి సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా పార్టీలో వారికి ఎమ్మెల్యే కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పట్టాపురం ఏకంతం గౌడ్, ఏడుదొడ్ల జితేందర్ రెడ్డి, ఏఎంసి వైస్ చైర్మన్ గొర్రె దేవేందర్, పిఏసిఎస్ చౌటపల్లి చైర్మన్, టిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ఎర్రబెల్లి వెంకటేశ్వర్లు, గ్రామ పార్టీ అధ్యక్షులు బొమ్మెర యాకాంతం గౌడ్, గ్రామ ఉపసర్పంచ్ బొమ్మెర లింగమూర్తి గౌడ్, సొసైటీ అధ్యక్షుడు జనగాం యాకాంతం గౌడ్, జనగాం రాములు గౌడ్, ముప్పిడి రాములు గౌడ్, బొమ్మెర వెంకటయ్య, ముప్పిడి సాయిలు, ముప్పిడి ఎల్లగౌడ్, శంకరయ్య, లక్ష్మి నారాయణ, సంపతు కొమ్మాలు, కత్తి సదయ్య, కత్తి యాదగిరి, గుణగాని భాస్కర్, చీకటి బొందాలు, ఎల్లగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ సీనియర్ నాయకులు బీఆర్ఎస్‌లో చేరిక



**రాయపర్తి, నవంబర్ 3, ప్రభాతవార్త**
మండలంలోని బందన్‌నపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పకిడే వీరేశంను బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మునావత్ నర్సింహనాయక్ బిఆర్ఎస్ పార్టీలోకి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసిఆర్ సారథ్యంలో రాష్ట్రం మరింత అభివృద్ధి చెందన్నారు. పార్టీ సంక్షేమ పథకాలే అత్యధిక మెజార్టీతో బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రానుందన్నారు. ఈ కార్యక్రమంలో రాయపర్తి మండల పార్టీ ఇంచార్జి గుడిపూడి గోపాల్‌రావు, రాయపర్తి జడ్పిటిసి రంగుకుమార్‌గౌడ్, మండల పార్టీ అభివృద్ధి కమిటి చైర్మన్ బిల్లా సుధీర్‌రెడ్డి మండల రైతుబందు అధ్యక్షులు ఆకుల సురేందర్‌రావు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, మండల పార్టీ ఉపాధ్యక్షుడు గబ్బెట బాబు తదితరులు పాల్గొన్నారు.

## అర్థశాస్త్ర విభాగంలో కాళేశ్వరరావుకు డాక్టరేట్

**ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు 3 ప్రభాతవార్త :**
కేయూ ఎకనామిక్స్ విభాగ పరిశోధకుడు ఎంవి.కాళేశ్వరరావుకు విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి.మల్లారెడ్డి డాక్టరేట్ ప్రకటించారు. డాక్టర్ ఎంవి.కాళేశ్వరరావు ఏ స్టడీ ఆన్‌ది అగ్రికల్చరల్ ఇండిపెండెన్స్ ఆఫ్ ట్రైబల్ ఫార్మర్స్ విత్ స్పెషల్ రిఫరెన్స్ టు ఐ టీడీఏ భద్రాచలం అనే అంశంపై విభాగ విశ్రాంత ఆచార్యులు ఆచార్య ఎస్ కనకాచారి పర్యవేక్షణలో పూర్తిచేశారు. కిన్నెరసాని గ్రామం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన డాక్టర్ ఎంవి.కాళేశ్వరరావును పలువురు బోధనా భోధనేతర సిబ్బంది, పరిశోధకులు, అభినందించారు.

## మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించిన దొంతి

**నెక్కొండ, నవంబర్ 3, ప్రభాతవార్త**
మండల కేంద్రానికి చెందిన రేగుల ఐలయ్య, రేగుల మల్లేష్ తల్లి రేగుల లచ్చమ్మ అనారోగ్యంతో మృతిచెందడంతో మృతదేహంపై పూలమాల వేసి నివాళ్లర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన నర్సంపేట కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి దొంతి మాధవరెడ్డి, ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, జిల్లా ప్రధాన కార్యదర్శి రావుల హరీష్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు పెండ్యాల హరిప్రసాద్, ఓబీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బండి శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పెద్దన్న గెలిపే లక్ష్యంగా వార్డు సభ్యులకు మార్గ నిర్దేశం

**నర్సంపేట, నవంబర్ 3, ప్రభాతవార్త**

పెద్దన్న గెలిపే లక్ష్యంగా వార్డు సభ్యులకు మార్గ నిర్దేశం 10వ వార్డు కౌన్సిలర్ నాగిశెట్టి పద్మ ప్రసాద్ చేశారు. నర్సంపేట అభివృద్ధి ప్రధాత పెద్ది సుదర్శన్ రెడ్డి గెలుపు కోసం విరివిగా ప్రచారం చేస్తున్నారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ గత పాలకులు ఓట్లు వేయించుకున్నారే తప్ప ఏ రోజు కూడి అభివృద్ధి చేయ్యలేదన్నారు. ఒకే ఒక్కసారి నర్సంపేట బిడ్డగా మన ఆశీర్వాదం పొంది శాసన సభకు వెళ్లిన మన ప్రియతమ నాయకుడు పెద్ది సుదర్శన్ రెడ్డి ఇంత అమోగమైన అభివృద్ధి పనులు చేస్తే మరొక్క సారి అవకాశం మనం ఇస్తే ఇంకెంత అభివృద్ధి పథంలో నర్సంపేట వెళుతుందోనని అన్నారు. పంట నష్టపరిహారంలో రెండు దాపాలు పార్టీలతో సంబంధం లేకుండా అర్హులైన ప్రతి ఒక్క రైతుకి నష్టపరిహారాన్ని అందించిన ఘనత ఇక పెద్ది సుదర్శన్ రెడ్డికే దక్కుతుందన్నారు. ఈ సారి జరిగే ఎలక్షన్‌లో నర్సంపేట ప్రజలు ఏకపక్ష నిర్ణయం ఇచ్చి పెద్దన్నను ఆశీర్వదించాల్సిందిగా కోరారు. ఈ ప్రాంత అభివృద్ధిపై స్పష్టమైన ప్రణాళిక పెద్దన్నకు మాత్రమే ఉందని అందుకే ప్రతి ఒక్కరు పెద్దన్న గెలుపుకై ఇక సైనికుడిలా పని చేసి అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు ఎదురబోయిన రామస్వామి, మామిడాల భిక్షపతి, పస్తం ఎల్లస్వామి, పస్తం కృష్ణ, శెర్ల శ్రీనువాస్, వల్లాల జనార్ధన్, నాగిశెట్టి ప్రవీణ్, అరెపల్లి బాబు, గ్యార శ్రీకాంత్,



శ్రీరామోజు రాము, పస్తం హనుమంతు, పస్తం పస్తం రాము, కట్ల ప్రశాంత్, ముస్కు రాజేందర్, మద్దెల రాజు, శీలం శ్రీను, అరపెల్లి కిరణ్, అరపెల్లి శ్రీను, అరపెల్లి క్రిష్ణ, మారపెల్లి అశోక్, పస్తం అకాష్, మల్యాల శ్రీను, శేఖర్, గుగులోతు గనేష్, శీలం రాజు, మానగాని సాంబయ్య, చల్ల నారాయణ తదితరులు పాల్గొన్నారు.




## మిషన్ భగీరథ కమిషన్ల పాలు, మహిళలకు మురికి నీళ్లు

**-వేముల సాంబయ్య గౌడ్**

**నర్సంపేట, నవంబర్ 3, ప్రభాతవార్త**



మిషన్ భగీరథ కమిషన్ల పాలయిందని నర్సంపేట మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్ అన్నారు. శుక్రవారం నర్సంనపేట పట్టణంలోని 22వ డివిజన్లో గడప గడపకు కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీ పథకాల ప్రచారం, కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేసి దొంతి మాధవ రెడ్డిని గెలిపించాలని క్లస్టర్ ఇంచార్జ్ ఏరియా కౌన్సిలర్ వేముల సాంబయ్య గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంటికి మంచి నీళ్లు ఇవ్వందే ఓటు అడగం అని చెప్పే దమ్మున్న లీడర్ అని చెప్పుకుంటున్న బిఆర్ఎస్ నాయకులు గత 6 సంవత్సరాలుగా మిషన్ భగీరథ నీళ్లు ప్రజలకు అందించలేకపోయారని ఏ మోహం పెట్టుకొని ప్రజలను ఓట్లు అడుగుతారని ప్రశ్నించారు. మిషన్ భగీరథ పైపుల పేరుతో రోడ్లన్నీ ధ్వంసం చేసి ఆరు సంవత్సరాలు గడిచిన మంచి నీళ్లు ఇవ్వకపోగా రోడ్ల మరమ్మత్తులు సైతం విస్మరించారని అభివృద్ధి చేస్తున్నామంటూ డంబాచారం చెప్పడమే తప్ప నర్సంపేట పట్టణంలో అభివృద్ధి శూన్యమని అన్నారు. రాబోయే కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రమాణ స్వీకారం రోజునే 6 గ్యారంటీ పథకాలు అమలుకు మొదటి సంతకం చేస్తారని ప్రజలకు ఆ పథకాలు ఎంతగానో మేలు చేస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ ప్రదాన కార్యదర్శి మాదాసి రవి, ఉపాధ్యక్షులు వేముల సారంగం గౌడ్, కార్యదర్శి గొర్రె నవీన్, నాంపల్లి వెంకటేశ్వర్లు గౌడ్, మాజీ వార్డు మెంబర్లు గాజుల రమేష్, మెరుగు సాంబయ్య, దండెం రతన్ కుమార్, హనుమకొండ ఆనంద్, 22, 23వ డివిజన్ ప్రెసిడెంట్లు పెద్దపెల్లి శ్రీనివాస్, కోయ శ్రీనివాస్, బాణాల శ్రీనివాస్, ఎన్ఎస్‌యు పట్టణ అధ్యక్షులు కటారి ఉత్తమ్ కుమార్, కోంకీస మదన్ కుమార్, యూత్ నాయకులు దేశి సాయి పటేల్, జిజుల కార్తీక్, ఎండి వాజిద్, సాంబరాతి సుమన్, దేశి సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## సర్వాయి పాపన్న మోకుదెబ్బ మహిళా జిల్లా అధ్యక్షురాలుగా కక్కేర్ల రాధిక గౌడ్

**నెక్కొండ, నవంబర్ 3, ప్రభాతవార్త**



నెక్కొండ మండల కేంద్రానికి చెందిన కక్కేర్ల రాధిక శ్రీనివాస్ గౌడ్ మహిళా జిల్లా అధ్యక్షురాలిగా ఎన్నకైనట్లు జిల్లా అధ్యక్షుడు కక్కేర్ల నాగయ్య గౌడ్ తెలిపారు. గీత కార్మికుల సమస్యల కోసం మహిళలు సైతం పోరాటం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు జక్కే వీరస్వామి గౌడ్, రాష్ట్ర మహిళ అధ్యక్షురాలు నాగలక్ష్మి ఆదేశాల మేరకు మహిళల భాగస్వామ్యం ఉండాలని రాధికను ఎంపిక చేశామన్నారు. సర్వాయి పాపన్న ఆశయ సాధన కోసం మహిళలందరిని కలుపుకొని హక్కుల సాధన కోసం పోరాటం కొనసాగిస్తామని అన్నారు. తన నియామకం కోసం సహకరించిన రాష్ట్ర బాధ్యులు, జిల్లా, మండల కమిటీకి కృతజ్ఞతలు తెలపారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్రెసిడెంట్ పలుసం రాజేందర్ గౌడ్, రాష్ట్ర సహాయ కార్యదర్శి గడ్డం శ్రీనివాస్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు ఎలిశెట్టి శ్రీనివాస్ గౌడ్, సంఘ నాయకులు చెన్నకేశవులు గౌడ్, యాకన్న గౌడ్, శ్రీనివాస్ గౌడ్, అశోక్ గౌడ్, ఆనంద్ గౌడ్, మురళి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఐక్యతను చాటుకొని గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

**- మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ తప్పెట**

**చెన్నారావుపేట, నవంబర్ 3, ప్రభాతవార్త**

ఐక్యతను చాటుకుంటూ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ లింగాపురం సర్పంచ్ తప్పెట రమేష్ అన్నారు. మండలంలోని కోనాపురం గ్రామంలో గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీలను ఇంటింటికి తిరిగి విస్తృతంగా ప్రచారం చేశారు. రానున్న ఎలక్షన్లో కాంగ్రెస్ పార్టీ గెలవడం ద్వారానే తెలంగాణ అభివృద్ధి చెందుతుందన్నారు. బిఆర్ఎస్ పాలనలో పేద ప్రజలకు న్యాయం జరగలేదు అన్నారు. కేసిఆర్ అన్ని వర్గాల ప్రజలను మోసం చేసి కోట్ల రూపాయల ప్రజాధనాన్ని దోచుకొని దాచుకున్నారు. అని దళిత బంద్, బీసీబంద్, గృహలక్ష్మి, వంటి పథకాలతో ప్రజలను మభ్యపెట్టారని రానున్న కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులకు ఏక కాలంలో రెండు లక్షల రుణమాఫీతో అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జి ఎండ్ల నారాయణరెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు కల్లెపు రాజశేఖర్‌గౌడ్, ఉపసర్పంచ్ మండల నర్సింహరాములు, మాజీ ఎంపిటిసి ఆవుల రాములు, ఉప్పరపెల్లి గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు వట్టె తిరుపతిరెడ్డి, లింగాపురం గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు మచ్చిక కుమారస్వామి, పిఎసిఎస్ మాజీ వైస్ చైర్మన్ రాజబోయిన దూడయ్య, గొట్టుకాల సంపత్, పెరుమాండ్ల మల్లారెడ్డి తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## పెద్దన్నకు మద్దతుగా పట్టణ ప్రజలు



**నర్సంపేట, నవంబర్ 3, ప్రభాతవార్త**

నర్సంపేట అభివృద్ధి ప్రధాత, శాసనసభ్యులు, నర్సంపేట నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్ రెడ్డి గెలుపు కోసమై శుక్రవారం 20వ వార్డు అధ్యక్షులు రావుల ఉమారాణి సతీష్ ఆధ్వర్యంలో వార్డు కమిటీ ఆధ్వర్యంలో ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రావుల ఉమారాణి సతీష్ మాట్లాడుతూ ఈ నెల 30వ తేదీన జరగబోయే అసెంబ్లీ ఎన్నికలో పెద్ది సుదర్శన్ రెడ్డి కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో 20వ వార్డు ఇన్చార్జి బండి రమేష్, నల్ల మల్లారెడ్డి, పులిగిల్ల యాదగిరి, పెండ్యాల రమేష్, సట్ల వీరయ్య, తౌటి ప్రభాకర్, జె నరేష్, నిమ్మనబోయిన రమేష్, చిప్ప శ్రావణ్, తౌటి శ్రీకాంత్, టి. విజయ్, ఎం. కిషోర్, బబ్లు, మహిళా నాయకులు చిప్ప మంజుల, తాళ్లపెల్లి కౌసల్య, ముత్యాల సుశీల, స్వప్న, అరుణ, పావని తదితరులు పాల్గొన్నారు.

## గడపగడపకు కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీలు



**నర్సంపేట, నవంబర్ 3, ప్రభాతవార్త**

14వ వార్డులో రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థి దొంతి మాధవ రెడ్డి గెలుపు కోరుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం కోసమై గ్రామంలో గడపగడపకు కాంగ్రెస్ 6 గ్యారంటీలను శుక్రవారం నియోజకవర్గ కన్వీనర్ మరియు క్లస్టర్ ఇంచార్జ్ తక్కళ్లపెల్లి రవీందర్ రావు ఆధ్వర్యంలో దొంతి మాధవ రెడ్డి గెలుపు కొరకు గడప గడపకు తిరుగుతూ తుక్కుగూడలో విజయభేరి సభలో ప్రకటించిన 6 గ్యారంటీలను ప్రజలకు వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే ఈ పథకాలు అమలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో 14వ వార్డు కౌన్సిలర్ ఎలకంటి విజయ్ కుమార్, 13వ వార్డు ఇంచార్జ్ శ్రీరామోజు మురళి, 14వ వార్డు అధ్యక్షులు డిష్ బాబా, 1వ వార్డు ఇంచార్జ్ లక్కర్సు రమేష్, బైరి మురళి, మైనారిటీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఖాసీం, సర్వర్, బైరి కృష్ణ, గోపు ధనంజయ్, కరాటే కుమార్, మద్దికుంట్ల యాదగిరి, షాదుల్లా అక్రమ్, తాజుద్దీన్, బడే సాబ్, ఖాసీం హుసేని, కైరుల్లా, విక్రమ్, సలీం, అస్లాం, హైమద్ తదితరులు పాల్గొన్నారు.

## పేద మహిళలకు కేసిఆర్ భరోసా

**ఖానాపురం, నవంబర్ 3, ప్రభాతవార్త**

పేద మహిళలకు కేసిఆర్ భరోసా సౌభాగ్యలక్ష్మి పథకం కింద రూ. 3వేలు జీవనభృతి అందుతుందని ఖానాపురం మండల పరిషత్ అధ్యక్షులు వేములపల్లి ప్రకాష్‌రావు ఆధ్వర్యంలో ఇంటికి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గానికి 600 పడకల జిల్లా ఆస్పత్రి, మెడికల్ కాలేజ్, పేద కుటుంబానికి చెందిన విద్యార్థుల చదువుల కోసం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ గురుకుల పాఠశాలలు, కళాశాలలు అండ్ సైనిక్ స్కూల్ ఏర్పాటు చేసిన నర్సంపేట నియోజకవర్గాన్ని ఎడ్యుకేషన్ హబ్‌గా తీర్చిదిద్దిన ఘనత ఎమ్మెల్యే పెద్దిదన్నారు. నియోజకవర్గంలో విద్య, వైద్య రంగంలో బంగారు అడుగులు వేస్తూ విజన్ ఉన్న నాయకుడు పెద్ది సుదర్శన్‌రెడ్డిని ఆశీర్వదించాల్సిందిగా వేడుకున్నారు. వచ్చే నెల నవంబర్ 30వ తేదిన జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో పెద్ది సుదర్శన్‌రెడ్డి కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను వేడుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటి వైస్ చైర్మన్ దేవినేని వేణుకృష్ణ, ఉపసర్పంచ్ మేడిద కుమార్, సోషల్ మీడియా మండల కన్వీనర్ దాసరి రమేష్, గ్రామ పార్టీ అధ్యక్షుడు మచ్చిక అశోక్, నాయకులు రెడ్డి, నాగార్జునరెడ్డి, మల్యాల పోశెట్టి,, బొప్పిడి పూర్ణచందర్‌రావు, మర్రి రామస్వామి, బోడ పూలు, రాగం సత్యం, నూనెల కుమార్, బండి వీరేష్, గంగాపురం రాజు, వడ్డె రాజశేఖర్,



# ములుగు వార్త

## బరిగలపల్లెలో బిజెపి నుండి బిఆర్ఎస్ లోకి

**బిఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించిన బాదం**

**కేసిఆర్ పథకాలతో బిఆర్ఎస్ లో చేరికలు**

**బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బాదం ప్రవీణ్**



**ములుగు, నవంబర్ 3, ప్రభాతవార్త :** కేసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బిజెపి, కాంగ్రేస్ పార్టీల నుండి పలువురు బిఆర్ఎస్‌లో చేరుతున్నారని బిఆర్ఎస్ ములుగు మండల అధ్యక్షులు బాదం ప్రవీణ్ అన్నారు. మండలంలోని బరిగలాని పల్లెలో గ్రామ సర్పంచ్ లత నర్సింగ రావు ఆధ్వర్యంలో రెడ్కో చైర్మన్ ఏరువా సతీష్ రెడ్డి సమక్షంలో బిజెపి నుండి పలువురు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలోకి చేరేందుకు వచ్చిన చిందం రఘుపతి, రానబోయిన నారాయణ స్వామి, వీరబోయిన కిషన్, చిమ్మన బోయిన శంకర్, కాయిత మహేందర్, రాజేశ్, మొగిలి, రమేష్, శృంగారపు శ్రీముఖా చారి, పులి భద్రయ్య, ఉడుత దేవేందర్, చిలక కుమార్ లను బాదం ప్రవీణ్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 50 ఏళ్ల కాంగ్రేస్ పాలనలో చేయని అభివృద్ధిని, తొమి మ్మదేళ్లలో బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిందని అన్నారు. వచ్చే ఎన్నికలో బిఆర్ఎస్ ప్రభ్వం మళ్లీ అధికారంలోకి వస్తుందని, మూడవసారి కేసిఆర్ ముఖ్యమంత్రి అవడం ఖాయమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు బరిగల సాంబయ్య, గ్రామ కమిటీ అధ్యక్షులు కాయితపు రాజు, బరిగల రాజయ్య, కాయిత రాజయ్య పాల్గొన్నారు.

## నర్సింగాపూర్ సర్పంచ్‌కు పితృవియోగం

**బిఆర్ఎస్ నాయకుల పరామర్శ**

**శ్రద్ధాంజలి ఘటించిన సాంబారి సమ్మారావు**

**వెంకటాపూర్, నవంబర్ 3, ప్రభాతవార్త :**



మండలంలోని నర్సింగపూర్ గ్రామ సర్పంచ్ పోలం లక్ష్మయ్య తండ్రి పోలం మల్లయ్య (65) అనారోగ్యంతో గురువారం రాత్రి మృతి చెందారు. విషయం తెలుసుకున్న మండల ఎన్నికల ఇంచార్జీ సాంబారి సమ్మారావుతో పాటు పలువురు బిఆర్ఎస్ నాయకులు మల్లయ్య మృత దేహానికి నివాళులర్పించి ఆయన కుటుంబ సభ్యులను తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ ఎర్రబెల్లి గోపాల్ రావు, మేడారం ట్రస్టు బోర్డు డైరెక్టర్ తండ రమేష్, గ్రామ సర్పంచ్ గట్టు కుమారస్వామి, బిఆర్ఎస్ నాయకులు వీరగాని సాంబయ్య, గట్టు శ్రీనివాస్, ముడిగె రాజ్ కుమార్, అంతటి రాము, పీఏసీఎస్ డైరెక్టర్ చంద్రగిరి రాజయ్య, బండ్ల రాజయ్య, చిర్ర వీరస్వామి, పాలంపేట మాజీ సర్పంచ్ ఆకిరెడ్డి రామ్మోహన్ రావు, గ్రామ కమిటీ అధ్యక్షులు పోలం తిరుపతి, సమన్వయ కమిటీ సభ్యులు గై అశోక్, బుర్ర సమ్మయ్య గౌడ్, పుల్లిబాయి, కొంతం రాజన్న తదితరులు పాల్గొన్నారు.

## 11న జరిగే మాదిగ విశ్వరూప మహా సభను జయప్రదం చేయండి

**మాదిగ జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి చుంచు రవి**

**ములుగు, నవంబర్ 2, ప్రభాతవార్త :** ఎస్సీ వర్గీకరణ సాధనకై ఈ నెల 11న హైదరాబాద్‌లో జరిగే మాదిగ విశ్వరూపం మహాసభకు ములుగు జిల్లా నుండి మాదిగ, మాదిగ ఉప కులాల జర్నలిస్టులు పాల్గొని విజయవంతం చేయాలని మాదిగ జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి చుంచు రవి మాదిగ పిలుపునిచ్చారు. మాదిగ విశ్వరూప సభకు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరుకానున్నారని ఆయన అన్నారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ నేతృత్వంలో సాగే సంగ్రామం కీలక దశకు చేరుకుందని అన్నారు. ఎస్సీ వర్గీకరణకు ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లోనే చట్టబద్ధత కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. 28 సంవత్సరాల ఆకాంక్ష త్వరలో నెరవేరనున్నదని, మాదిగలు, ఉపకులాలు విధిగా హాజరు కావాలని ఆయన పిలుపునిచ్చారు.

## బిఆర్ఎస్ తోనే తెలంగాణ రాష్ట్రాభివృద్ధి



**కేసిఆర్‌ను మించిన నాయకులు లేరు**

**రాష్ట్రానికి కేసిఆర్ పథకాలే శ్రీరామ రక్ష**

**కేసిఆర్ పథకాలపట్ల ఆకర్శితులై వేలుపల్లి**

**బిఆర్ఎస్ పార్టీ లో 200 మంది చేరికలు**

**తెలంగాణ రెడ్కో చైర్మన్ ఏరువా సతీష్ రెడ్డి**

**ములుగు, నవంబర్ 3, ప్రభాతవార్త :** బిఆర్ఎస్ పార్టీతోనే తెలంగాణ రాష్ట్రాభివృద్ధి సాధ్యమని, కేసిఆర్‌ను మించిన నాయకులు లేరని తెలంగాణ రాష్ట్ర రెడ్కో చైర్మన్ ఏరువా సతీష్ రెడ్డి అన్నారు. ములుగు మండలంలోని రామచంద్రాపురం గ్రామంలో ముదిరాజు సంఘం అధ్యక్షులు సాదం రవి, యూత్ ఉపాధ్యక్షులు సాదం అశోక్, మాజా వార్డు సభ్యులు కట్రోజ్ రమేష్, రామచంద్రాపూర్ ట్రాక్టర్ యూనియన్ అధ్యక్షులు కోమల్ల వీరా రెడ్డి, కాంగ్రేస్ నాయకులు గుగులోతు కరణ్ సింగ్, భూక్య బద్య, వేలుపల్లి గ్రామంలో ఎంపీటీసీ మోకాళ్ల సంతోష రాణి, వెంకటేష్‌తో పాటు 20 కుటుంబాలకు చెందిన సుమారు 200 మంది కాంగ్రేస్ పార్టీ నుండి బిఆర్ఎస్‌లో సతీష్ రెడ్డి సమక్షంలో చేరారు. పార్టీలో చేరేందుకు వచ్చిన వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రానికి కేసిఆర్ పథకాలే శ్రీరామ రక్ష అని ఆయన పేర్కొన్నారు. కేసిఆర్ పథకాల పట్ల ఆకర్శితులై బిజెపి, కాంగ్రేస్ పార్టీలతో పాటు వివిధ పార్టీల నుండి బిఆర్ఎస్ లో చేరుతున్నారని ఆయన తెలిపారు. పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ కేసిఆర్ ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను చూసి తామంతా కాంగ్రేస్ నుండి బీఆర్ఎస్‌లో చేరుతున్నట్లు పేర్కొనా న్నమని పేర్కొన్నారు. బిఆర్ఎస్ అభ్యర్థి బడే నాగజ్యోతిని భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని ఈ సందర్భంగా వారు తెలిపారు. ములుగు జిల్లాతో పాటు నియోజకవర్గంలో కోట్లాది రూపాయలతో అభివృద్ధి చేసినట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్ర మంలో ఓడిసిఎంఎస్ వైస్ చైర్మన్ వేలుబెల్లి ఇంచార్జ్ దేశిడి శ్రీనివాస్ రెడ్డి, మండల అధ్యక్షులు కొమ్మనబోయిన వేణు, వేలుబెల్లి

## ప్రమాదాలకు నిలయంగా మారిన నేషనల్ హైవే

**నిమ్మకు నీరెత్తినట్లు వ్యహరిస్తున్న ఎన్‌హెచ్ అధికారులు**

**హెవీ లోడ్‌లతో రోడ్లన్నీ ధ్వసం**



**ఏటూర్‌నాగారం, నవంబర్ 03, ప్రభాతవార్త:** 163 జాతీయ రహదారి ప్రమాదాలకు మారిందని , రోడ్లన్నీ పూర్తిగా ద్వంసమవుతున్నా ఎన్‌హెచ్ అధికారులు నిమ్మకునీరెత్తినట్లు వ్యహరిస్తున్నారని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు దావూద్ అన్నారు. చిన్న బోయినపల్లి నుండి వాజేడు వరకు నేషనల్ హైవే రోడ్లన్నీ గాడీలు పడి ధ్వంసమై నిత్యం ప్రమాదాలు జరుగుతున్నా ఎన్‌హెచ్ అధికారులు పట్టించుకోకపోవడం శోచనీయమని ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు రోడ్ల సైడ్‌కు పోసిన మట్టి కొట్టుకుపోవడంతో ఎన్‌హెచ్‌రోడ్డు ఇరువైపులా కోతకు గురై దర్శనమిస్తున్నాయని అన్నారు. ఏటూర్‌నాగారం జంపన్న వాగుపై నిర్మించిన మూడవ బ్రిడ్జి వద్ద రోడ్డు కింద కోతకు గురై ప్రమాదపుటంచున ఉందని వెంటనే అధికారులు స్పందించకపోతే పెను ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయని దావూద్ అన్నారు.

## కార్యకర్తలే గులాబిపార్టీకి బలం

**-ఎంపీపీ సూడి శ్రీనివాస్ రెడ్డి**



**గోవిందరావుపేట ప్రభాతవార్త:** కార్యకర్తలే గులాబీ పార్టీకి బలం అని, మండల ఎంపీపీ సూడి శ్రీనివాస్ రెడ్డి, మాజీ జెడ్పీటిసీ ఉప్పుతల కోటి అన్నారు. మండలంలోని పసర గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు తాటికొండ శ్రీనివాస చారి ఆధ్వర్యంలో, రాజీవ్ కాలనీలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికి తిరుగుతూ ఎన్నికల ప్రచారం చేపట్టారు. కార్యక్రమంలో ఎలిషాల స్వరూప, రామచందర్, సొసైటీ డైరెక్టర్‌లు శ్యామల జ్యోతి సమిరెడ్డి, కోమటిరెడ్డి సమ్మిరెడ్డి, కో కన్వీనర్ వర్ధం చందర్ రాజు, ఎల్లవుల శేఖర్, మువ్వభాను, సామ వెంకట్ రెడ్డి, గండికోట వెంకటరత్నం, ఏనుగు సమ్మిరెడ్డి, సూడి ఇంద్రారెడ్డి, సూడి సతీష్ రెడ్డి, గొడ్డన్ల ఉపేందర్, పసుమర్తి, నాగ్యేశ్వరరావు, చంచు యాకూబ్, భద్రయ్య,వెంకటరత్నం, సాంబయ్య, నాగరాజు, దుర్గారావు, పసుల సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎస్ ను వెంటనే రద్దు చేయాలి

**జిల్లా ప్రధాన కార్యదర్శి పోలు రాజు**

**ములుగు, నవంబర్ 3, ప్రభాతవార్త :** సిపిఎస్ ను రద్దు చేసి ఓపిఎస్‌ను వెంటనే పునరుద్ధరించాలని టీఎన్జీవోస్ ములుగు జిల్లా అధ్యక్షులు పోలు రాజు అన్నారు. కేంద్ర ప్రభుత్వం పీఎఫ్ఆర్‌డిఏ చట్టాన్ని రద్దు చేసుకొని రాష్ట్ర ప్రభుత్వాలకు ఇప్పటి వరకు జమ అయిన సొమ్మును రాష్ట్రాలకు ఇప్పించి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, ఆదాయ పన్ను పరిమితిని 10 లక్షలకు పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అసోసియేట్ అధ్యక్షులు ఆర్. రాజేశ్వర్ రావు, కోశాధికారి భూక్య లాల్ సింగ్, మహిళా విభాగం అధ్యక్షురాలు చైతన్య, వైస్ ప్రసిడెంట్ కె. కుమారస్వామి, పి. మహేందర్, ములుగు యూనిట్ అధ్యక్షులు మహేందర్ రెడ్డి, గోవిందరావుపేట యూనిట్ అధ్యక్షులు ఎండీ. తాజ్, కార్యదర్శి కిషోర్, ఏటూరునాగారం అధ్యక్ష కార్యదర్శి ఎం. అనిల్ కుమార్, కె. శ్రీకాంత్, వెంకటాపురం యూనిట్ అధ్యక్ష కార్యదర్శులు ప్రణయ రాజ్, సిహెచ్. వేణు తదితరులు పాల్గొన్నారు.

## దుర్గయ్య కుటుంబానికి జాగృతి సహాయం



**వెంకటాపూర్, నవంబర్ 3, ప్రభాతవార్త :** వెంకటాపూర్ మండలంలోని లక్ష్మీదేవిపేట గ్రామంలో ముదు రుకోళ్ల దుర్గయ్య ఇటీవల మృతి చెందగా జాగృతి ములుగు జిల్లా అధ్యక్షులు డా. పోరిక రవీందర్ ఆదేశం మేరకు ములుగు జిల్లా అధికార ప్రతినిధి అంతటి రాము దుర్గయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి, గ్రామ సర్పంచ్ గట్టు కుమార స్వామి, మేడారం ట్రస్టుబోర్డు డైరెక్టర్ తండ రమేష్ చేతుల మీదుగా 50 కిలోల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు వీరగాని సాంబయ్య, చంద్రగిరి రాజయ్య, ముడిగె రాజ్ కుమార్, గట్టు శ్రీనివాస్, నడిగొట్టు సుదర్శన్, బండ్ల రాజయ్య, కాసాని శ్రీహరి, పత్రి దశరథం, మడిపోజు సాంబయ్య, చిర్ర వీరస్వామి, వెంగళ రమేష్ ముదిరాజ్, బొల్లవేని రమేష్ ముదిరాజ్, అంతటి మొగిలి, గోందు లక్ష్మీనారాయణ ముదిరాజ్, రాసమల్ల కుమార్, ఇంజపెల్లి మొగిలి తదితరులు పాల్గొన్నారు.

## వెంకటాపూర్‌లో బిఆర్ఎస్ కార్యాలయం ప్రారంభం

**ఇంటింటికి కేసిఆర్ పథకాలు ప్రచారం చేయాలి**

**మూడు మండలాల ఎన్నికల ఇంచార్జీ సమ్మారావు**



**వెంకటాపూర్, నవంబర్ 3, ప్రభాతవార్త :** ఇంటింటికి కేసిఆర్ పథకాలను ప్రచారం చేసి బిఆర్ఎస్ అభ్యర్థి బడే నాగజ్యోతిని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని మూడు మండలాల ఎన్నికల ఇంచార్జీ సాంబారి సమ్మారావు అన్నారు. వెంకటాపూర్ మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు లింగాల రమణా రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం ఏర్పాటు చేసిన బిఆర్ఎస్ పార్టీ నూతన కార్యాలయం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ములుగు జిల్లా ను అభివృద్ధి చేసిన బిఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రజలు పూర్తి మద్దతు ప్రకటించి, నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో నాగజ్యోతిని 50 వేల మెజార్టీతో గెలిపించాలని తెలిపారు. 27 రోజులు ప్రతి కార్యకర్త భరోసాతో పార్టీ గెలుపుకోసం కృషి చేయాలని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ మెనిఫెస్టో ను ప్రజలకు కార్యకర్తలు వివరించాలని సమ్మారావు పిలుపునిచ్చారు. మూడవ సారి కేసిఆర్ ముఖ్యమంత్రి కావడం ఖాయమని, తిరిగి హ్యాట్రిక్ సాధిస్తారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్య క్రమంలో ఎంపీపీ బుర్ర రజిత సమ్మయ్య గౌడ్, జడ్పీటీసీ గై రుద్రమ అశోక్ లతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు

# పరకాలలో చల్లా దూకుడు...

**-ప్రచారంలో జోరు పెంచిన బిఆర్ఎస్ అభ్యర్థి ధర్మారెడ్డి**
**-అభివృద్ధి పనులతో ప్రజలకు మరింత చేరువ**
**-ప్రజా సమస్యల పరిష్కారంపై ప్రత్యేక చొరవ**
**-జిల్లాలోనే ప్రత్యేక ఆకరషణగా చల్లా ధర్మారెడ్డి**

*(పరకాల- ప్రభాతవార్త)*

పరకాల తాజా మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి నియోజక వర్గంలో స్పీడ్ పెంచారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా రెండు రోజుల నుంచి కార్యకర్తలే ముఖ్య మంటూ నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో బిఆర్ఎస్ ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్తున్నారు. జిల్లాలో అందరి నాయకుల కంటే భిన్నంగా అధినేత కేసీఆర్ వద్ద ధర్మారెడ్డికి మంచి పేరు ఉండడం గమనార్హం.నియోజకవర్గంలో అనేక పథకాలతో ప్రచారంలో తూసుకు వెళ్తున్నారు. పరకాల నియోజకవర్గం ఎన్నికల బరిలో భారత రాష్ట్ర సమితి పార్టీ అభ్యర్థిగా చల్లా ధర్మారెడ్డి ఆ పార్టీ మళ్ళీ ప్రకటించింది.అప్పటి నుండి నియోజకవర్గంలో తీవ్రంగా శ్రమిస్తున్న చల్లా జిల్లాలో అన్ని నియోజకవర్గాల కంటే దీటుగా వేల కోట్ల రూపాయల అభివృద్ధి చేసి ప్రతి పౌరుడికి కూడా సంక్షేమ పథకాలు అమలు చేసే విధంగా గత తొమింమదిన్నర ఏళ్ల నుంచి శ్రమిస్తున్నారు. కార్యకర్తలందరినీ ఒకే తాటిపై తీసుకువచ్చి మనోధైర్యం నింపుతూ



ముందుకు సాగుతున్నారు.

**అలుపెరగక....**

ఉదయం 5 గంటలకు మొదలు రాత్రి 10 గంటల వరకు కూడా ప్రతి ఒక్క గ్రామంలో నాయకులు కార్యకర్తలతో సమావేశాలు ఏర్పాటు చేస్తున్నారు. గతంలో వచ్చిన మెజార్టి కంటే రెండింతలు ఎక్కువ మెజార్టీ విజయం సాధించేందుకు ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్తున్నారు. గడిచిన తొమ్మిదిన్నరేళ్లలో నియోజక వర్గంలో ప్రతి ఒక్క గ్రామంలో సీసీ రోడ్లు,వీధి లైట్లు ఏర్పాటు చేశారు.పరకాల పట్టణంలో రోడ్ల విస్తరణ చేసి పట్టణ అభివృద్ధికి శ్రీకారం చుట్టారు.రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలుపొందిన చల్లా ధర్మారెడ్డి మళ్ళీ పరకాల నియోజకవర్గంలో బిఆర్ఎస్ జెండా ఎగురవేసే దిశగా అడుగులు వేస్తున్నారు. ప్రతిక్షణం ఎత్తుగడలను కూడా తిప్పికొడుతూ ఓటమి ఎరగని నాయకుడిలా నియోజకవర్గంలో ముందుకు సాగు తున్నారు.

**గత ఫలితాలు చూస్తే....**

2014 ఎన్నికలలో అప్పటి టిఆర్ఎస్ అభ్యర్థి ముద్దసాని సహోదర్ రెడ్డి చల్లా చేతిలో చిత్తుగా ఓడారు. 2018 ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థి కొండా సురేఖ పై 40వేల ఓట్ల తేడాతో ధర్మారెడ్డి విజయం సాధించారు.బిఆర్ఎస్ తరపున బరిలో నిలిచిన చల్లా ధర్మారెడ్డి గెలుపు దిశగా ముందుకు నడుస్తున్నాడని రాజకీయ నాయకులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

**అభివృద్ధిలో చల్లాకు మంచి మార్కులు...**

టీడీపీ బలం కంటే సొంత బలంతోనే గత ఎన్నికల్లో చల్లా ధర్మారెడ్డి విజయం సాధించారు.ఈ తొమ్మిదిన్నరేళ్లలో ఆయన నియోజక వర్గంలో అభివృద్ధి బాగానే చేశారనే పేరుంది. పరకాల మున్సిపాలిటీ కావడం, రెవెన్యూ డివిజన్ ఏర్పాటు,మౌళిక సదుపాయలు మెరుగవడం వంటి అంశాలు చల్లా ధర్మారెడ్డికి కలిసివచ్చే అవకాశం కనిపిస్తోంది.దీంతో ఆయన గెలుపుపై ధీమాగా ఉన్నారుజ

**ఈసారి గెలిస్తే మంత్రిగా చల్లా...**

రెండు సార్లు పరకాల నియోజకవర్గంలో విజయం సాధించిన చల్లా ధర్మారెడ్డి ఈ సారి కూడా విజయం సాధిస్తారని ధీమా వ్యక్తం చేస్తున్నారు.ఈ సారి విజయం పొందితే మంత్రి పదవి కూడా దక్కే అవకాశం ఉంది.ఈ సారి లక్షపై చిలుకు మెజార్టీతో విజయం సాధిస్తానని చల్లా ధర్మారెడ్డి ధీమా వ్యక్తం చేస్తున్నారు.

# రైతుల పక్షపాతి బిఆర్ఎస్ పార్టీ

**-ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్ రెడ్డి**

*నర్సంపేట, నవంబర్ 3, ప్రభాతవార్త*

రైతుల పక్షపాతి బిఆర్ఎస్ పార్టీ అని నర్సంపేట బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు.శుక్రవారం మున్సిపల్ ద్వార కాపేట రైతులు మరియు ముఖ్య నాయకులు, కార్యకర్తలచే ఆత్మీయ సమావేశాన్ని ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్ రెడ్డి నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల పక్షపాతి బిఆర్ఎస్ పార్టి అని, ఈ ప్రాంత రైతుల భాధలన్నీ తెలిసిన వ్యక్తిని నేను మాత్రమేనని అన్నారు.పాకాల రైతుల సంతోషం కళ్ళారా చూస్తున్నామని అన్నారు.కాలువలను ఆధునీకరించి పునరుద్దరణ చేపట్టి పాకాల ఆయకట్టు చివరి హెక్టార్ వరకు నీళ్ళందించే బాధ్యత తీసుకున్నామని అన్నారు.ఆలోచన వస్తే ఆచరణలో చేసి తత్వం నాది అని,రెండు పంటల సంస్కృతికి నాంది పలికింది గులాబీ పార్టీ అని అన్నారు. నియోజకవర్గ ప్రజలను సగర్వంగా ఓట్టు అడిగే హక్కు మాకు మాత్రమే ఉందన్నారు.ఇన్నేళ్లు ప్రజలను మోసం చేసి ఓట్లు దండుకున్న ప్రతి పక్ష్యాలకు ఇంకా పదవులపై మోజు పోలేదన్నారు.



మరో సారి ఘోష పడుతం తస్మాత్ జాగ్రత్త అని అన్నారు.నర్సంపేట కీర్తిని అసెంబ్లీ సాక్షిగా చాటి చెప్పిన ఘనత నాది ప్రతి పక్ష నాయకుని లాగా నిద్ర ోపోలేదని అన్నారు.ఉనికి కొరకు వారు, అభివృద్ధి కొరకు మేము.ప్రజలే న్యాయ నిర్ణేతలు,ఎవరు సమర్ధులో ఆలోచించాలని కోరారు.ఏండ్ల నుండి వెనుక బాటుకు గురైనం,మార్పు దిశగా ముందుకు పోతున్న తరుణంలో మీ అందరి ఆశీస్సులతో మరోమారు భరిలో ఉన్నామని,కారు గుర్తుపై ఓటు వేసి అఘండ మెజార్టీతో గెలిపించాలని ఈ సందర్భంగా కోరారు.ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు, క్లస్టర్ బాధ్యులు, ముఖ్య నాయకులు, కౌన్సిలర్స్, వార్డుల అధ్యక్షులు, యువజన విభాగం అధ్యక్షులు, పార్టీ అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పశ్చిమ నియోజకవర్గంలో జంగారాఘవరెడ్డి ఆత్మీయ సమ్మేళనం

*ప్రభాతవార్త- సుబేదారి:*

హనుమకొండలోని విష్ణుప్రియ గార్డెన్లో జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో జంగా రాఘవరెడ్డి మాట్లాడుతూ వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో టిఆర్ఎస్ కోవర్టులకు భూకబ్జాదారులకు టిక్కెట్లు కేటాయించారని ఇందిరమ్మ ఇల్లులను కాకతీయ యూనివర్సిటీ భూములను కబ్జా చేసిన కబ్జాకార్లకు టికెట్ కేటాయించారని దీని వల్ల పశ్చిమ నియోజజకవర్గం విజయం పొందవలసిన కాంగ్రెస్ సీటు ఓడిపోయే ప్రమాదం ఉందని అందువల్ల 30 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తగా ఉంటూ ఎన్నో ప్రజా సంక్షేమ కార్యక్రమాల్లో పాల్గొంటూ సేవా కార్యక్రమాల్లో పాల్గొంటూ ఉన్న తనకు టికెట్ను కేటాయించాలని లేనిపక్షంలో రెబల్ అభ్యర్థిగా పోటి చేస్తానని అదిష్టానాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జంగా రాఘవరెడ్డితో పాటు కాజిపేట కార్పొరేటర్లు జక్కుల శ్రీనివాస్, మాజీ జిల్లా అధ్యక్షులు కాట్ల శ్రీనివాస్, గుజ్జుల శ్రీనివాస్‌రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.



# కాజిపేటలో బిఆర్ఎస్, బిజెపి నుండి కాంగ్రెస్‌లో భారీ చేరికలు

*ప్రభాతవార్త- సుబేదారి:*

వరంగల్ పశ్చిమ నియోజక వర్గంలోని కాజిపేట 62, 63వ డివిజన్ల నుండి టిఆర్ఎస్, బిజెపి పార్టీల నుండి భారీగా సుమారు 500 మంది వరంగల్ పశ్చిమ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నాయిని రాజేందర్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో



చేరారు. కాజిపేట పట్టణంలోని మాజీ కార్పొరేటర్ గుంటి కుమారస్వామి, తన అనుచరులైన నాయకులు వివిధ ప్రాంతాల నుండి హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, వరంగల్ పశ్చిమ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నాయిని సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా నాయిని మాట్లడుతూ కాజిపేట పట్టణాన్ని అభివృద్ధికి దూరం చేసిన స్థానిక ఎమ్మెల్యేకు ఈ ఎన్నికల్లో తగిన బుద్ధిచెప్పాలన్నారు. కాజిపేట బస్టాండు ఉద్యమం చేసి ఎమ్మెల్యే అయిన వ్యక్తి బస్టాండును విస్మరించారని, రైల్వే పరిశ్రమల పట్ల నిర్లక్ష్యం చేశాడని, కాజిపేట పట్టణ అభివృద్ధి నీరుగార్చాడన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్, బిజెపి పార్టీలు జూబ్లీ మార్కెట్ నుండి సయ్యద్ ఇమ్రాన్, సయ్యద్ గయాసుద్దీన్, సయ్యద్ రిజ్వాన్, లల్లు, శ్రావణ్, శ్రీకాంత్‌రావు, ఎం.రమేష్, ఆర్‌వెంకట్, మమహ్మద్ సత్తార్, షేక్ మహబూబ్, కిరణ్, గిరి నిఖితరావు, సోని, నాని, మహమ్మద్ ఫెరోజ్, మహ్మద్ పాషా నాగరాజు పాల్గొన్నారు.

# 17న పది పరీక్ష ఫీజు చివరి తేది

*మహబూబాబాద్ రూరల్, నవంబర్03, ప్రభాతవార్త*

ఈ విద్యాసంవత్సరంలో మార్చి 2024లో జరిగే పదోవతరగతి పరీక్ష ఫీజు గడువు ఈ నెల 17వరకు ఉందని జిల్లా విద్యాశాఖ అధికారి పి.రామారావు శుక్రవారం ఒక ప్రకటనలో పెర్కొన్నారు. రూ.50ఆలస్యరుసుంతో డిసెంబర్ 1వరకు, రూ.200ఆలస్య రుసుంతో డిసెంబర్ 11వరకు, రూ.500 ఆలస్య రుసుంతో డిసెంబర్ 20వరకు ఫీజు చెల్లించే అవకాశం ఉందన్నారు. పదొవ తరగతి చదువుతున్న విద్యార్థులందరు సకాలంలో ఫీజు చెల్లించాలని సూచించారు. యు డైస్ ప్లస్ నుండి ఎన్ఆర్ జనరేట్ అవుతుందని, స్కూల్ లాగిన్ నుండి చలాన్ జనరేట్ అవుతుందని తర్వాతనే ఫీజు చెల్లించాలని పెర్కొన్నారు.

# మోసపోతే గోసపడుతరు

**కాంగ్రేస్,బిజేపి మాటలు నమ్మొద్దు**
**: ఎమ్మెల్యే అభ్యర్థి శంకర్‌నాయక్**

*నెల్లికుదురు,నవంబర్ 3, ప్రభాతవార్త*



కాంగ్రేస్,బిజేపి మోసపు మాటలను ప్రజలు నమ్మొద్దని,మాటలకు మోసపోతే గోసపడుతరని స్థానిక ఎమ్మెల్యే శంకర్‌నాయక్ అన్నారు.మదనతూర్తి గ్రామంలో బిఅర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మాట్లాడుతూ....తెలంగాణ అభివృద్ధి కేవలం ముఖ్యమంత్రి కేసిఅర్‌తోనే సాధ్యం అవుతుందన్నారు. ప్రజలకు అన్ని సంక్షేమ పథకాలు రావాలంటే మూడోసారి ముఖ్యమంత్రి గాకేసిఅర్‌ను,మానుకోట ఎమ్మెల్యేగా శంకర్‌నాయక్‌ను గెలిపించుకోవాల్సిన బాద్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.కాగ శుక్రవారం నిర్వహించిన ప్రచారం యాత్ర మండలంలోని బంజర, శ్రీరామగిరి, మదనతూర్తి, రావిరాల, వస్త్రాంతండ,దుర్గాభవాణి శివారు తండాల్లో సాగగా ప్రజల బ్రహ్మారథం పట్టారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి ఎర్రబెల్లి మాదవి,వర్కింగ్ అధ్యక్షులు యాసం రమేష్,ఎంపిటీసి ఫోరం మండల అధ్యక్షులు బత్తిని అనీల్‌గౌడ్, నాయకులు కాసం లక్ష్మారెడ్డి,గుండా వెంకన్న,కాసం వెంకటేశ్వర్‌రెడ్డి, కసరబోయిన విజయ్,చిర్ర యాకాంతం గౌడ్,మదనతూర్తి సర్పంచ్ కొమ్ము అనీల్,మంద అశోక్,శ్రీను,ఎంపిటీసి,పార్టీ గ్రామశాఖ అధ్యక్ష, కార్యదర్శులు, అయా గ్రామాల ప్రజలు,నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఓటు హక్కు యువత చేతిలో వజ్రాయుధం

*ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:*




దేశ అభిశృద్ధి పథంలో కీలక భూమిక పోషించే యువత చేతిలో ఓటు హక్కు ఒక వజ్రాయుధమని హన్మకొండ అదనపు ట్రైనీ కలెక్టర్ శ్రద్ధశుక్ల అన్నారు. కేడీసీలో సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ఆధ్వర్యంలో ఓటు హక్కుపై చైతన్య కార్యక్రమాన్ని కాకతీయ డిగ్రీ కళాశాలలో నిర్వహించారు. తొలిసారిగా ఓటు వేసే యువత ఉత్సాహంగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వ శాఖకు చెందిన సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ వరంగల్ ఫీల్డ్ ఆఫీస్ ఆధ్వర్యంలో చైతన్య కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కేడీసీ ప్రిన్సిపాల్ డాక్టర్ రాజిరెడ్డి, హన్మకొండ స్వీఫ్‌నోడల్ అదికారి హరిప్రసాద్, సమాచార ప్రసార సంబంధాల శాఖ ఏడీ లక్ష్మణ్‌కుమార్, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు. కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ గేయ నాటక విభాగం వారిచే ఈ సందర్భంగా ఇంద్రజాల, కళా ప్రదర్శన నిర్వహించారు.

# వరంగల్ తూర్పులో ఖాళీ అవుతున్న బిజెపి

### టిఆర్ఎస్ లో చేరిన బిజెపి ప్రముఖ నాయకులు
### గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే

*ఖిలా వరంగల్ నవంబర్ 3 ప్రభాతవార్త:*

వరంగల్ తూర్పు నియోజకవవర్గంలో బిజెపికి భారీ షాక్ తగిలింది. బిజెవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు లక్క శివ, వరంగల్ జిల్లా సీనియర్ నాయకులు చిలువేరు రాజేందర్ బిఅర్ఎస్ పార్టీలో శుక్రవారం చేరారు. కార్పొరేటర్లు ముష్క మళ్ళ అరుణ సుధాకర్, పల్లం రవి ఆధ్వర్యంలో లక్క శివ అలాగే 37 సంవత్సరాల సుదీర్ఘ కాలం పాటు బిజెపి పార్టీలో వివిధద పదవుల్లో కొనసాగిన చిలువేరు రాజేందర్ వారి బృందం దుస్స శివ, తాటిపాముల భిక్షపతి, రాజు అనిల్‌తో పాటు సుమారు 50 కుటుంబాలు నేడు బిజెపి పార్టీకి రాజీనామా చేసి కరీమాబాదులో



నన్నపునేని నరేందర్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా నరేందర్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ పట్ల బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న తీరు నచ్చక వరంగల్ తూర్పు బిజెపి నాయకులు కేసీఆర్ నాయకత్వం ఎమ్మెల్యే నరేందర్ చేసిన అభివృద్ధికి ఆకర్షితులై నేడు బిఆర్ఎస్‌లో చేరడం జరిగిందని వారు తెలిపారు. పార్టీలో చేరిన వారందరికీ సముచిత స్థానం ఉంటుందని బిఆర్ఎస్‌లో చేరిన వారందరినీ కాపాడుకునే జీమ్మేదారి తనదని ఎల్లవేళలా అందుబాటులో ఉండి ప్రజల అవసరాలు తీర్చడంలో ముందు ఉంటా నని కెసిఆర్ నాయక త్వాన కేటీఆర్ వ ఈ వరంగల్ తూర్పు నియైజకవర్గాన్ని కనీవిని ఎరగని రీతిలో అభివృద్ధిలో ముందు ఉంచుతామన్నారు. రాబోయే ఎన్నికల్లో కొత్త పాత భేదం లేకుండా అందరూ కలిసికట్టుగా పనిచేసి వరంగల్ తూర్పు నియోజవకర్గంలో గులాబీ జెండా ఎగరేసే విధంగా కృషి చేయాలన్నారు. డివిజన్లోని ప్రతి ఇంటిని తట్టి కారు గుర్తుకు ఓటు వేసే విధంగా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్ర మంలో కార్పోరేటర్లు, వివిధ డివిజన్లకు చెందిన మాజి కార్పొ రేటర్లు, డివిజన్ అధ్యక్షులు, కూడా డైరెక్టర్, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# వరంగల్ తూర్పులో ప్రతి గడపగడపను తట్టండి

### బిఆర్ఎస్ చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించండి
### ఎన్నికలయ్యేంత వరకు సైనికుల్లా పని చేయండి
### ఇతర పార్టీల నుండి భారీగా బిఆర్ఎస్‌లో కొనసాగుతున్న చేరికలు
### వరంగల్ తూర్పు బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నన్నపునేని నరేందర్

*వరంగల్ ప్రతినిధి, నవంబర్ 03, ప్రభాతవార్త*

వరంగల్ తూర్పు నియోజకవర్గంలో ప్రతి గడప గడపను తడుతూ బిఆర్ఎస్ చేసిన అభి వృద్ధిని ప్రజలకు వివరిస్తూ కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని వరంగల్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అన్నారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో వరంగల్ తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే, ప్రస్తుత బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నన్నపునేని నరేందర్ ఆధ్వర్యంలో 12, 13, 20, 22, 23, 25 డివిజన్ల 100 ఓట్ల బాధ్యులతో ఆకుతోట కన్వెన్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన సమావేశానికి హాజరై ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాల పట్ల వారికి దిశా నిర్ధేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ



నాటి ఉద్యమం నుంచి నేటి వరకు ముఖ్యమంత్రి కేసిఆర్ నాయకత్వాన ఎన్నో ఒడిదుదుకులను ఎదిరించి దీక్షతో కార్యకర్తలు పని చేస్తున్నారని బిఆర్ఎస్ సర్కారు ప్రజలకు గొప్ప పాలన అందిస్తూ కార్యకర్తలే బిఆర్ఎస్ పార్టీ పట్టు గొమ్మ లుగా, పట్టుదలతో పని చేస్తు ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకు పోయి వివరించాలన్నారు. ప్రతి డివిజన్‌లోని నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పని చేయాలని ప్రతి కార్యకర్త ఒక సైనికుడిలా పని చేసి బిఆర్ఎస్ మ్యానిఫెస్టోను ప్రజల్లోకి తీసుకెళ్లి వివరించాలన్నారు. డివిజన్ లోని ప్రతి గడపను తట్టి కారు గుర్తుకు ఓటే యాలని అభ్యర్థించాలని, ప్రతి ఇన్‌చార్జి ఒక ఎమ్మెల్యే అభ్యర్థిగా భావించి ప్రజల్లోకి వెళ్లాలని కార్యకర్తలందరికి పార్టీలో, ప్రభు త్వంలో సముచితమైన స్థానం ఉంటుందని తెలిపారు. నాయకులు, కార్యకర్తలు సమన్వ యంతో పని చేసి బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి అయిన తన గెలుపు కోసం అందరూ కృషి చేయాలని కోరారు. అనంతరం ఇతర పార్టీల ముఖ్య నాయకులు, కార్యకర్తలు పలు డివిజన్ల నుంచి ఎమ్మెల్యే అభ్యర్థి నరేందర్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున బిఆర్ఎస్‌లో చేరారు. వారికి కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, డివిజన్ ఇన్‌ఛార్జిలు, డివిజన్ల అధ్యక్షులు, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ తూర్పు బిఆర్ఎస్‌లో రెబల్ సెగ

### కేటిఆర్‌పై కీలక వ్యాఖ్యలు చేసిన రాజనాల
### నీకు గన్ తెలవక ముందే నాకు నలుగురు గన్మెన్లు
### 2004లో గవర్నమెంట్ లైసెన్స్‌తో గన్
### నాది 35 ఏండ్ల రాజకీయ ప్రస్థానం
### కేటిఆర్ఎస్ రాజకీయ అనుభవం లేదు
### పైసల్ ఇస్తే క్రిమినల్ ఆక్టివిటీస్, కబ్జాలు చేసిన వారికే టిక్కెట్టా..
### బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నరేందర్‌ను ఓడించడమే నా లక్ష్యం
### బిఆర్ఎస్ నుండి సస్పెండ్ చేసే అధికారం ఎవరికీ లేదు
### బిఆర్ఎస్ రెబల్ ఎమ్మెల్యే అభ్యర్థి రాజనాల శ్రీహరి

*వరంగల్ ప్రతినిధి, నవంబర్ 03, ప్రభాతవార్త*

రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ ఎమ్మెల్యే రెబల్ అభ్యర్థిగా రాజనాల శ్రీహరి శుక్ర వారం జిడ్ల్యుఎంసిలో రెండు నామినేషన్లు దాఖలు చేశారు. అనంతరం మీడియా పాయింట్ వద్ద రాజనాల శ్రీహరి కేటిఆర్, వరంగల్ తూర్పు



బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నరేందర్‌పై కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనది 35 ఏండ్ల రాజకీయ ప్రస్థానం అని, 2004లోనే తనకు గవర్నమెంట్ లైసెన్సుతో కూడిన గన్ ఉందని, కేటిఆర్‌కు గన్ తెలవకముందే తనకు నలుగురు గన్మెన్లు ఉండేవారని, ముఖ్యంగా కేటిఆర్‌కు రాజకీయ అనుభవం లేకపోవడం వల్లే వరంగల్ ఉమ్మడి జిల్లాలోనూ ఇటు తూర్పు టిక్కెట్ నరేందర్‌కు కేటాయించడం కోసం ఓ ప్రజాప్రతినిధి ద్వారా భారీ మొత్తంలో పైసలు ముట్టడమే కాకుండా కేటిఆర్ అనుచరుడిగా ఎమ్మెల్యే నరేందర్‌కు టిక్కెట్ ఇవ్వడం జరిగిందని వ్యాఖ్యానించారు. క్రిమినల్ యాక్టివిటీస్, భూకబ్జాలు, ఉద్యమ కారులను అణిచి వేయడం సెటిల్మెంట్లు చేసిన వారికే టిక్కెట్ ఇస్తారా అని మీడియా సమక్షంలో సూటిగా ప్రశ్నించారు. అంతేకాకుండా తాను బిఆర్ఎస్‌లో భంగ పడ్డానని పైసలిస్తేనే టిక్కెట్ నేను పార్టీలోకి రాకుండా ఉండే వాణ్ణామో అని నేడు ఉద్దేశ పూర్వకంగానే ఎన్నికల ముందు ఎమ్మెల్యే నరేందర్ సూచనలు మేరకు కేటిఆర్ నా గన్మెన్లను తీయించారని బిసీలు అంటే చులకన భావం మంచిది కాదని మండిపడ్డారు. వరంగల్ ఉమ్మడి జిల్లాలో ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ పుంజుకుంటుందని ఈ పరిస్థితుల్లో బిఆర్ఎస్ పార్టీలో ప్రజలు వ్యతిరేకిస్తున్న సిట్టింగ్ ఎమ్మెల్యేలకు టిక్కెట్లు ఇవ్వడం పార్టీకి ఎంతో నష్టమని, ఇది రాజకీయ పార్టీ కాదని ఉద్యమ పార్టీ అని తనను సస్పెండ్ చేసే అధికారం ఎవరికీ లేదని అన్నారు. ముఖ్యంగా వరంగల్ తూర్పు ప్రజల అభ్యర్థన మేరకే తాను రెబల్‌గా పోటీ చేస్తున్నానని బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా బిఫాం తెచ్చుకున్న నరేందర్‌ను ఓడించడమే తన లక్ష్యమని పేర్కొన్నారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే అభ్యర్థి నరేందర్ భిఫాం రద్దు చేసి తనకు అవకాశం ఇవ్వాలని లేకపోతే తూర్పులో బిఆర్ఎస్ పార్టీకి ఓటమి తప్పదని హెచ్చరించారు.




# బిఅర్ఎస్ పార్టీలోకి పలివెల్పుల గ్రామ యువత

### ..కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే అరూరి

*హాసన్‌పర్తి నవంబర్ 3 ప్రభాతవార్త:*



గ్రేటర్ వరంగల్ 1వ డివిజన్ పలివెల్పుల గ్రామానికి చెందిన 50 మందికి పైగా యువకులు కేసిఆర్ సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బిఆర్ఎస్ పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో ప్రజా సంక్షేమ పాలనను అందిస్తున్న బిఆర్ఎస్ పార్టీలోకి చేరుతున్నారని తెలిపారు. ప్రతీ కార్యకర్తకు పార్టీ అండగా ఉండుందని కడుపులో పెట్టుకోని కాపాడు కుంటుందని అన్నారు. అందరం కలిసి కట్టుగా పని చేసి పార్టీ బలోపేతనకి కృషి చేయాలనీ పిలుపునిచ్చారు. పార్టీలో చేరిన వారిలో ఆలువాల చిలుకూరి అనిల్, బండి సాయి, దేవరకొండ సింహాద్రి బండారి నవీన్, బొక్క బన్నీ దేవరకొండ సింహాద్రి అలవాల అవినాష్, మంద సునీల్, అలువల సంతోష్ తేజ, దేవరకొండ గోపి, సాయి దీప్ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పశ్చిమను అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్తా: రావుపద్మ

*ప్రభాతవార్త- బాలసముద్రం:*



వరంగల్ పశ్చిమ నియోజకవర్గ భారతీయ జనతాపార్టీ ఎమ్మెల్యే మీ ముందుకు వస్తున్న నాకు ఒకసారి అవకాశం ఇచ్చి ఆశీర్వదించండి నగరాన్ని ఒక ప్రశాంతమైన వాతావరణంలో అభివృద్ధి చేస్తానని వరంగల్ పశ్చిమ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి రావు పద్మ అన్నారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా 50వ డివిజన్ పరిధిలోని పోస్టల్ కాలనీ, జులైవాడ, సాయంత్రం 63వ డివిజన్ పరిధిలోని విష్ణుపురి, విద్యానగర్, మహంకాళి ఆలయం, వీధి, వడ్డెర బస్తీ, ఏఆర్ఆర్ నగర్ ప్రాంతాలలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గం బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి రావు పద్మ ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేసీఆర్ ప్రజా వ్యతిరేక పాలనకు చరమగీతం పాడాలన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకొని వెళ్లే బాధ్యత ప్రతి ఒక్క కార్యకర్త నాయకులుదని అన్నారు. కాకతీయ గడ్డపై కమలం పువ్వు జెండా ఎగురవేయడం తథ్యమన్నారు. కేంద్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలతో నగరం అభివృద్ధి చెందుతుందని స్పష్టం చేశారు. యువత ఉపాధి కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తామని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కొలను సంతోష్‌రెడ్డి, దేశిని సదానందంగౌడ్, కందగట్ల సత్యనారాయణ, 59వ డివిజన్ కార్పొరేటర్ గుజ్జుల వసంత మహేందర్‌రెడ్డి, గంద్రతి శ్రీనివాస్, జన్ను మధు, విజయలక్ష్మి, కళ్యాణ్, తరుణ్‌రెడ్డి, సారంగపాణి, రావుల సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి ప్రజా ఆశీర్వాదసభ విజయవంతం

*గూడూరు, నవంబర్ 3, ప్రభాతవార్త*

గూడూరులో ఈనెల 2న నిర్వహించిన బిజెపి ప్రజా ఆశీర్వాద సభ విజయవంతమైందని, సభకు తరలివచ్చిన ప్రజలకు, కృషి చేసిన పార్టీ శ్రేణులకు ఆ పార్టీ మండల అధ్యక్షుడు వాంకుడోతు మోతీలాల్, మాజీ జెడ్పీటీసి నాయిని ధర్మారెడ్డిలు కృతజ్ఞతలు తెలిపారు. గూడూరులో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. సభ విజయవంతంతో బిజెపి శ్రేణులో ఉత్సాహం ఉరకలేస్తున్నదని, మండలంలో బిజెపి ముందంజలో నిలుస్తుందని అన్నారు. ఈ సమావేశంలో మెరెడ్డి సురేందర్‌తో పాటు పలువురు ఆ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# జనగామ వార్త

## బాలిక అదృశ్యం

చిల్పూర్, నవంబరు 3 (ప్రభాతవార్త) :



చిల్పూర్ మండలం చిన్నపెండ్యాల గ్రామానికి చెందిన పెండ్యాల మమత(19) అదృశ్యమైన సంఘటన శుక్రవారం జరిగింది. సంఘటనకు సంబంధించి ఎస్ఐ బొల్లం వినయ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం... మమత శుక్రవారం ఉదయం ఇంటినుంచి కాలేజీకి వెళ్లివస్తానని చెప్పి వెళ్లిందని, సాయంత్రం వరకు ఇంటికి రాకపోవడంతో బంధువులను తెలుసుకున్నప్పటికీ రాలేదని చెప్పడంతో బాలిక తండ్రి పరమేశ్వర్ చిల్పూర్ మండల పోలీసులకు చేసిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపడుతున్నట్లు తెలిపారు.

## మరణించిన పలు కుటుంబాలకు పరామర్శ

దేవరుప్పుల, నవంబరు 3 (ప్రభాతవార్త) :



దేవరుప్పుల మండలం నల్లకుంట తండా గ్రామ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు బానోతు మోహన్ తల్లి బానోతు మాల్కి మరణించగా శుక్రవారం కాంగ్రెస్ మండలపార్టీ అధ్యక్షుడు పెద్దికృష్ణమూర్తి మాల్కి భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థికసాయం అందచేశారు. అదేవిధంగా కోలుకొండ గ్రామానికిచెందిన మాచర్ల బుచ్చమ్మ మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థికసాయం అందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎస్టీసెల్ అధ్యక్షులు సజ్జన్, రసూల్, మహేందర్, పురుషోత్తం, భాగ్యనాయక్, యూత్ అనిల్, నల్ల సత్యనారాయణ, దామెర పెద్దులు, దావెర అనిల్‌కుమార్, మాచర్ల ఐలయ్య, గనుపాక కుమారస్వామి, ఆగయ్య, మాచర్ల కుమార్, శోభన్‌బాబు, పరశురాములు, ప్రదీప్, బిసు అజయ్, నాగరాజు, మంద అజయ్, కొంగరి ఉమేష్, శ్రీకాంత్, మహేష్, నవీన్, మధు, బూమాండ్ల వంశీ శ్రీకాంత్ పాల్గొన్నారు.

## ఇల్లు దగ్ధమైన ఘటనలో భారీ ఆస్తినష్టం

దేవరుప్పుల, నవంబరు 3 (ప్రభాతవార్త) :

దేవరుప్పుల మండలం సీతారాంపురం గ్రామానికిచెందిన బస్వ యాకన్న, స్వప్నల ఇల్లు దగ్ధమైన ఘటనలో భారీ ఆస్తినష్టం జరిగినట్లు బాధితులు తెలిపారు. స్థానికుల కథనం ప్రకారం శుక్రవారం రోజు కావడంతో పూజచేసి వ్యవసాయ పనుల నిమిత్తం పొలం పనులకు వెళ్లకు దేవుడి దగ్గర ఉన్నటువంటి దీపం ప్రమాదవశాత్తు పక్కనే ఉన్న బట్టలకు, చీరలకు అంటుకోగా మంటలు ఎక్కువై బీరువా అందులోని నగదు, ఆభరణాలు, సర్టిఫికెట్లు పూర్తిగా దగ్ధమయ్యాయని బాధితులు బస్వ స్వప్న యాకయ్యలు బోరున రోధించారు. అధికారులు, ప్రభుత్వం తమకు సహాయం చేయాలని విన్నవించారు.



## ఓటుహక్కు వినియోగంపై జిల్లాలో విస్తృతంగా ప్రచారం

### - జిల్లా స్వీప్ నోడల్ ఆఫీసర్ వినోద్‌కుమార్

జనగామ టౌన్, నవంబరు 3 (ప్రభాతవార్త) :




కేంద్ర, రాష్ట్ర ఎన్నికల సంఘం సూచనల మేరకు జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్, సిహెచ్.శివలింగయ్య ఆదేశాల మేరకు జిల్లాలో ఓటుహక్కు వినియోగం, అవగాహనపై విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. శుక్రవారం జనగామ పట్టణంలోని జనగామ చౌరస్తా, కోర్టుసెంటర్, వివిధ వాడల్లో తెలంగాణ సాంస్కృతిక సారథులచే ఓటుహక్కు వినియోగంపై క్షేత్రస్థాయిలో ప్రచారం నిర్వహించడం జరుగుతుందని, మూడు నియోజకవర్గాల పరిధిలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు, ప్రధాన కూడళ్లలో హోర్డింగ్స్, ఫ్లెక్సీల ద్వారా ప్రచారం చేస్తున్నట్లు తెలిపారు. ఓటుహక్కు కలిగిన ప్రతీ ఒక్కరు నవంబరు 30న జరిగే ఎన్నికల్లో పాల్గొని తమ ఓటును పక్కాగా వేయాలని సూచించారు. అందుకు ప్రతీ ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని తెలిపారు. జనగామ జిల్లాకేంద్రంలో జరిగిన కార్యక్రమంలో డీపీఆర్వో రాజేంద్రప్రసాద్, తెలంగాణ సంస్కృతిక సారథులు రత్నం, శంకర్, గణేష్, సంజీవ, కనకరాజు, చందు, సోమయ్య, స్వప్న, పద్మ, మమత, రంజాన్‌బీ తదితరులు పాల్గొన్నారు.

## మొదటిరోజు నామినేషన్ల స్వీకరణ ప్రారంభం

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :




జనగామ జిల్లాలోని మూడు నియోజకవర్గాలకు సంబంధించి రాష్ట్ర శాసనసభ ఎన్నికలు-2023 నామినేషన్ల స్వీకరణ శుక్రవారం నుంచి ప్రారంభమైంది. ఈసందర్భంగా నిర్వహించిన నామినేషన్ల దాఖలులో భాగంగా మొదటిరోజు పాలకుర్తి, స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గాలలో ఇద్దరు స్వతంత్ర అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేశారు. పాలకుర్తి నియోజకవర్గంలో తొర్రూరు మండలం నాంచారి మడూరు గ్రామానికి చెందిన మంద యాకమల్లు స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేస్తూ నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారి, అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్‌కు అందచేశారు. అదేవిధంగా స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలో తాటికాయల గ్రామానికి చెందిన బలెపాక రాజేష్ స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేస్తూ రిటర్నింగ్ అధికారి రామ్మూర్తికి అందచేశారు. జనగామ నియోజకవర్గంలో మొదటి రోజు ఎవరూ నామినేషన్ దాఖలు చేయలేదు.

## కౌసల్యమ్మకు కెమిస్టు డ్రగ్గిస్టు అసోసియేషన్ నివాళులు

దేవరుప్పుల, నవంబరు 3 (ప్రభాతవార్త) :



దేవరుప్పుల మండలం సింగరాజుపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, మాజీ మండల అధ్యక్షుడు జనగామ కెమిస్టు, డ్రగ్గిస్టు అసోసియేషన్ ప్రతినిధి మేకపోతుల అంజనేయులు, ఆర్ఎంపీ, పీఎంపీ దేవరుప్పుల మండల అధ్యక్షుడు మేకపోతుల వెంకటేశ్వర్లుల తల్లి కౌసల్య గురువారం సాయంత్రం మృతిచెందగా శుక్రవారం రోజున కెమిస్టు అండ్ డ్రగ్గిస్టు అసోసియేషన్ జనగామ జిల్లా కార్యవర్గం పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మేరుగు దేవరాజ్, కోశాధికారి దోర్నం వెంకటేశ్వర్లు, పట్టణ అధ్యక్షుడు బదుగు అంజయ్య, బాల భరద్వాజ్, వెంకన్న, యాదగిరి, సుమన్, భద్రు, గ్రామీణ వైద్యులసంఘం జిల్లా నాయకుడు కామని శ్రీనివాస్, సర్పంచ్ గోపాలుదాస్ మల్లేశ్, లక్ష్మీపతి పాల్గొన్నారు.

## ఈనెల 6న గ్రహణమొర్రి ఉచిత శస్త్ర చికిత్సకు స్క్రీనింగ్ క్యాంపు

జనగామ టౌన్, నవంబరు 3 (ప్రభాతవార్త) :

పాఠశాల విద్యాశాఖ సమగ్ర శిక్ష, జనగామ, బసవతారకం హాస్పిటల్ హైదరాబాద్ సంయుక్తంగా నిర్వహిస్తున్న గ్రహణ మొర్రి కలవారు 3సంవత్సరాల నుంచి 50సంవత్సరాల వయస్సు గల వారికి ఉచితంగా శస్త్ర చికిత్సను హైదరాబాద్‌లో చేయనున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి కె.రాము, జిల్లా ఐఈ కోఆర్డినేటర్ బి.నరసింహారావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. దీనికి అర్హులైన వారిని గుర్తించుటకు ఈనెల 6వ తేదీ(సోమవారం) నిర్ధారణ శిబిరాన్ని స్క్రీనింగ్ క్యాంపును మధ్యాహ్నం 1.00గలకు స్థానిక ఎంఆర్‌సి ఆవరణలోని భవిత సెంటర్ జనగామలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇంతకుముందు గ్రహణ మొర్రి ఆపరేషన్ చేయించుకున్న వారు, గ్రహణ మొర్రి ఆపరేషన్ కోసం కొత్తగా వచ్చేవారు హాజరు కావచ్చునని తెలిపారు. గ్రహణ మొర్రి గల పిల్లలను తీసుకుని వారి తల్లిదండ్రులు లేదా సంరక్షకులు సమయానికి చేరుకోవాల్సిందిగా వారు కోరారు. గ్రహణ మొర్రి ఆపరేషన్‌కోసం వచ్చే వారు ఆధార్‌కార్డు, తెలుపు రేషన్‌కార్డు జిరాక్స్ కాపీలను తీసుకొని రావాలని తెలియచేశారు. ఈవిషయంలో ఏమైనా సందేహాలు ఉన్నచో మొబైల్ నంబర్లు 9885159906 / 9701877349 లలో సంప్రదించాలని వారు తెలిపారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన తీగల దయాకర్‌గౌడ్

దేవరుప్పుల, నవంబరు 3 (ప్రభాతవార్త) :



దేవరుప్పుల మండలకేంద్రానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు కారుపోతుల సుధాకర్-రజితల కుమారుడు సాయికిరణ్, సౌమ్య వివాహం సింగరాజుపల్లి తుమ్మ గార్డెన్‌లో జరగగా వివాహానికి బీఆర్ఎస్ మండలపార్టీ అధ్యక్షులు తీగల దయాకర్‌గౌడ్, నాయకులు బస్వ మల్లేశం, జిల్లా నాయకులు పల్లా సుందర్ రాంరెడ్డి, మండలపార్టీ ప్రధాన కార్యదర్శి చింత రవి తదితరులు నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కొల్లూరి సోమయ్య, మండల రైతుసమన్వయ సమితి అధ్యక్షులు ఈదునూరి నరసింహారెడ్డి, నిర్మాల సర్పంచ్ మలిపెద్ది శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ డైరెక్టర్ కారుపోతుల భిక్షపతి, కొడకండ్ల మార్కెట్ డైరెక్టర్ కూతాటి నర్సింహులు, పాలకుర్తి దేవస్థాన డైరెక్టర్ తీగల సత్తయ్య, మండల ఉపాధ్యక్షుడు ఇంటి మల్లారెడ్డి, సీనియర్ నాయకులు ఎడమ నర్సింహారెడ్డి, ఆకుల మల్లయ్య, కాసర్ల దయాకర్‌రెడ్డి, తోటకూరి కిష్టయ్య, రెడ్డిరాజుల రమేష్, తీగల యాదగిరి,యువజన నాయకులు గద్దం రాజు, వంగ అర్జున్, తునికి యాకన్న, గజ్జెల భాస్కర్, మేడ రాందయాకర్, భారత రాష్ట్ర సమితి విద్యార్థినత విభాగం మండల అధ్యక్షుడు పందెనబోయిన మధు ముదిరాజ్, ఇల్లందుల అనిల్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న చొప్పరిసత్తయ్య పద్మ

జనగామ టౌన్, నవంబరు 3 (ప్రభాతవార్త) :



జనగామ అమ్మా ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం చొప్పరి సత్తయ్య పద్మ పట్టణంలోని రాజరాజేశ్వరి వృద్ధాశ్రమానికి శుక్రవారం క్వింటాల్ బియ్యంను అందచేసి వారు తమ మానవత్వాన్ని చాటుకున్నారు. ఈసందర్భంగా జనగామ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్, ముఖ్య సలహాదారుడు వంగ భీమరాజు మాట్లాడుతూ జనగామ అమ్మ ఫౌండేషన్ ఆలోచన ఆశయంలో భారతదేశంలో ఆకలి చావులు లేకుండా నియంత్రణ లక్ష్యంగా దాతలు ప్రజలు యువత నిలువ నీడలేని నిరాశ్రయులకు, అనాథలకు, అభాగ్యులకు అండగా నిలబడేందుకు అన్నదానాలు, బియ్యం నిత్యావసర సరుకులు పంపిణీ, వస్త్ర దానం, రక్తదానం చేస్తూ తమ మానవత్వాన్ని చాటుకుంటున్నారని అన్నారు. ప్రతీ ఒక్కరూ వారి వారి గ్రామస్థాయి, మండలస్థాయిలోని నిరాశ్రయులకు అండగా ఉండాలని ఈసందర్భంగా వారు ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ సేవా కార్యక్రమాన్ని ముందుండి నడిపించిన అమ్మ ఫౌండేషన్ ప్రతినిధి బింగి నరసింహులు, ఉల్లెంగుల రాజు, వికాస్, నితిన్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ తూర్పు కాంగ్రెస్‌లో చేరికల జోరు

*వరంగల్ ప్రతినిధి, నవంబర్ 03, ప్రభాతవార్త*

వరంగల్ తూర్పు నియోజకవర్గం శివనగర్ 34, 35 డివిజన్లకు చెందిన పలువురు ముఖ్యనాయకులు, కార్యర్తలతో పాటు బిఆర్ఎస్ పార్టీ నుంచి మాజీ కార్పొరేటర్ శామంతుల ఉషా శ్రీనివాస్ శుక్రవారం మాజీ మంత్రి కొండా సురేఖ, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్‌రావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా శివనగర్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాజీమంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ వరంగల్ తూర్పులో అభివృద్ధి ఏం జరిగిందో ప్రజలందరూ చూస్తున్నారని, తాము చేసిన అభివృద్ధి ప్రజలకు తెలుసునని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాబోతుందని, కాంగ్రెస్ ఆరు గ్యారంటీలను అమలు చేసి తీరుతుందన్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి



ఓటు వేయాలని ప్రజలను కోరారు. మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీ మాట్లాడతూ అప్పుడైనా, ఎప్పుడైనా పదవిలో ఉన్నా, లేకున్నా తన కుటుంబ సభ్యులతో సమానమైన కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కరాటే ప్రభాకర్, కొత్తపల్లి శ్రీనివాస్, గజ్జెల లింగమూర్తి, బిల్లా డాక్టర్ వెంకన్న, పట్టూరి సుధాకర్, గణిపాక అంజమ్మ, రాజమణి, సుజాత, తొగరు రాధిక, లావణ్య, లక్ష్మి, శాంతుల కిరణ్, వినోద్, కృష్ణ, విజయ్, శ్రీధర్, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## పాలకుర్తి వార్త

## బాధిత కుటుంబానికి పరామర్శ

*జనగామ, నవంబరు 3 ప్రభాతవార్త :*



మండలకేంద్రంలో వెంగల్ దాస్ శ్రీనివాస్ కుటుంబాన్ని శుక్రవారం ఝాన్సీ రెడ్డి ఆదేశానుసారం పరామర్శించారు. ఈసందర్భంగా ఝాన్సీ రాజేందర్‌రెడ్డి ట్రుస్టు ద్వారా ఆర్థికసాయం చేసి కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో మండల ఇన్‌చార్జి ప్రసాద్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు మసరం రవీందర్, సీనియర్ నాయకులు వనం మోహన్, జిల్లా కార్యదర్శి సోమ నర్సయ్య, జగన్మోహన్‌రెడ్డి , సునీల్‌రెడ్డి, మనోహరన, మార్గం వంశీకృష్ణ, గుగుల్, బాలాజీ పాల్గొన్నారు.

## ఆరు గ్యారంటీ పథకాలే కాంగ్రెస్‌ను గెలిపిస్తాయి

*గూడూరు, నవంబర్ 3, ప్రభాతవార్త*

ప్రజల సంక్షేమం కొరకు కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలే పార్టీని అధికారంలోకి తెస్తాయని కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు మాధవపెద్ది ప్రదీప్‌రెడ్డి అన్నారు. మండలంలోని దామరవంచ, గోవిందాపురం గ్రామాల్లో కాంగ్రెస్‌పార్టీలో చేరికల సందర్భంగా శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో అధికారంలోకి రాబోయేది కాంగ్రెస్‌పార్టీయేనన్నారు. పార్టీ గెలుపు కోసం శ్రేణులు కృషి చేయాలన్నారు. దామరవంచలో 30 మంది, గోవిందాపురంలో 50 మంది బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్‌లో చేరినట్లు ఆయన ప్రకటించారు. ఈ సందర్భంగా వారికి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు ఎం రమేష్‌చందర్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి చిట్టె వెంకటేశ్వర్లు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బొల్లికొండ మధు, గ్రామ అధ్యక్షుడు భగవాన్, నరేష్‌రెడ్డి, శివకృష్ణ, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.



## బదిలీపై వెళుతున్న హెచ్‌ఎంకు వీడ్కోలు

*గూడూరు, నవంబర్ 3, ప్రభాతవార్త*



మండలంలోని అప్పరాజుపల్లి యుపిఎస్‌లో ఎనిమిదేళ్లు హెచ్‌ఎంగా విధులు నిర్వహించి పెనుగొండకు బదిలీపై వెళ్లిన భీముడును గ్రామస్తులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈమేరకు శుక్రవారం ఆ పాఠశాల ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమంలో పలువురు మాట్లాడుతూ పాఠశాలకు హెచ్‌ఎం అందించిన సేవలను కొనియాడారు. పాఠశాలలో ఆంగ్ల మాధ్యమ బోధనకు డిఇఓ నుండి అనుమతులు తెప్పించడంతో పాటు స్వచ్ఛంద సంస్థల సహకారంతో విద్యార్థులకు టై బెల్టులు, కుర్చీలు, బెంచీలు, మైక్‌సెట్ ఏర్పాటు చేయించారని హెచ్‌ఎం భీముడును ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఎంసి చైర్మన్ కంది కిరణ్‌కుమార్, సొసైటీ డైరెక్టర్ జయపాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ముస్లింల ఆత్మీయ సమ్మేళనం

*జనగామ, నవంబరు 3 ప్రభాతవార్త :*



కొడకండ్ల మండలకేంద్రంలో ముస్లింల ఆత్మీయ సమ్మేళనం శుక్రవారం మండలపార్టీ ఉపాధ్యక్షులు ఎండి.ఆసిఫ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ వైస్‌చైర్మన్ కుందూరు వెంకటేశ్వర్‌రెడ్డి, ఇన్‌చార్జి భానుకిరణ్‌రావు, మండలపార్టీ అధ్యక్షుడు సిందె రామోజీ, పేరం రాము, వెంకటేశ్వర్‌రావు, మధుసూదన్, గాంధీనాయక్, అమరేందర్‌రెడ్డి, కుమార్, బాబర్, శన్న, సతీష్,రమేష్, ప్రేమ్‌కుమార్, ముస్లిం పెద్దలు పాల్గొన్నారు.

# మీ దీవెనలే నా గెలుపు శ్రీ రామ రక్ష

### -సిట్టింగ్ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

*సంగెం, ప్రభాతవార్త*

మీ దీవెనలే నా గెలుపుకు శ్రీ రామ రక్ష అని పరకాల నియోజకవర్గ ప్రస్తుత సిట్టింగ్ ఎమ్మెల్యే బిఆర్ఎస్ చల్లా ధర్మారెడ్డి ఓటర్స్‌ని అభ్యర్థించారు. పరకాల నియోజకవర్గంలో గీసుకొండ, సంగెం గీసుకొండ మండలాల పరిధిలోని కొమ్మాల, విశ్వనాథపురం, నందనాయక్‌తండా, దసురు తండా సూర్యతండా, సంగెం మండల పరిధిలోని కృష్ణనగర్, వంజరా పల్లి, చింతలపల్లి, గ్రామాల్లో ఎన్నికల ప్రచారంలో భాగంగా చల్లా ధర్మరెడ్డి ఇంటిఇంటి ప్రచారం నిర్వహించారు. ఆయన ఇళ్ల వద్దకు రాగానే ప్రజలు ఆనందోత్సావాలతో అతని మంగళహారతులతో మహిళలు ఘనంగా స్వాగతం పలికారు. ధర్మారెడ్డి వారి ఇళ్ళ వద్దకు వెళ్లగానే ధర్మాన్న మా ఇంటికి వచ్చిండు అంటూ మహిళలు పులికించిపోయారు. గ్రామాల్లో విధీల వెంట ఆయనతో భారీగా జనం ప్రచార హోరులో పాల్గొన్నారు. అనంతరం ఆయా ఆయా గ్రామాల కూడల్లో నిర్వహించిన రోడ్ షోలో ధర్మారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పొందపరచిని 6 గ్యారంటీల జిమ్మిక్కు హామీలను ప్రజలు నమ్మలేకపోతున్నారని అధికారుల దాహం కోసం కాంగ్రెస్ పార్టీ ఎన్ని డ్రూప్‌లు వేసిన ప్రజలు నమ్మే స్థితిలో లేరని ఆయన అన్నారు. బిఆర్ఎస్ పార్టీ రాష్ట్రంలో 3వ సారి అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి కేసిఆర్ 400 రూ॥లకే గ్యాస్ సిలెండర్, ఆసరా ఫించన్ 5000 రూ॥, వికలాంగుల ఫించన్ 6000రూ॥, ఆరోగ్య శ్రీ గరిష్ట పరిమితి 15లక్షలకు ఇస్తామని తెలిపారు. ప్రతి తెల్ల రేషన్ కార్డు సన్న బియ్యంతో పాటు 5లక్షల భీమా సౌకర్యం అందుబాటులోకి వస్తుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మళ్లీ బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందని కాంగ్రెస్ పార్టీ హామీలు ఇచ్చిన 6గ్యారంటీల మాయ మాటలకు ఎవరు ఆపోహలకు గురి కావద్దని వచ్చేది కేసిఆర్ ప్రభుత్వమేనని కేసిఆర్‌ను మరోసారి ముఖ్యమంత్రిని చేస్తేనే తెలంగాణ రాష్ట్రంలో పచ్చని పైర్లతో సస్యశామలంగా ఉంటుందని రైతు బంధుకు 15000 ఇస్తుందని బిఆర్ఎస్ కల్పించిన 17 హామీల ముందు కాంగ్రెస్ పార్టీ, బిజెపి పార్టీ హామీలు పేలిపోయాయని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ గ్లోబెల్ ప్రచారాన్ని తిప్పికొట్టాలని ఈ నెల 30న జరిగే పోలింగ్‌లో మీరంతా కారు గుర్తుకు ఓటు వేసి నన్ను అధిక మెజార్టీతో గెలిపించి పరకాల నియోజకవర్గ అభివృద్ధి ప్రధాతగా నిలపలని మీకు నీను నా జీవితాంతం రుణ పడి ఉంటానని ధర్మారెడ్డి ఓటర్స్‌ని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ నిమ్మగడ్డ వెంకటేశ్వర రావు, సంగెం మండలం జెడ్‌పిటిసి గూడ సుదర్శన్ రెడ్డి, గీసుకొండ మండల జెడ్‌పిటిసి పోలీస్ ధర్మారావు, సంగెం మండల ఎంపీపీ కందకట్ల కళావతి, సంగెం మండల రైతు బంధు కన్వీనర్ కే.నరహరి, ఆయా గ్రామాల స్థానిక సర్పంచులు, గీసుకొండ సంగెం బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ఎంపిటిసి, వైస్ ఎంపీపీలు, మాజీ ఎంపీపీలు, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంటిసిలు, ఎంపిపిలు, ప్రజలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నామినేషన్‌న కేంద్రం వద్ద బందోబస్తు

### ఎన్నికల నియమావలి అభ్యర్థులు పాటించాలి

### పోలీస్ విధులకు పార్టీలు సహకరించాలి

### వరంగల్ డివిజన్ ఎసిపి బోనాల కిషన్

*వరంగల్ క్రైం నవంబర్ 3 ప్రభాతవార్త:*

ఈ నెల 30న జరిగే సార్వత్రిక ఎన్నికలకు అన్ని పార్టీల అభ్యర్థులు ఎన్నికల నియమావలి పాటించాలని వరంగల్ ఎసిపి బోనాల కిషన్ అన్నారు. శుక్రవారం నుండి ప్రారంభం అయిన 106వ నియోజకవర్గం గ్రేటర్ వరంగల్ కార్పొరేషన్ లో నామినేషన్ కేంద్రం వద్ద బందొబస్తు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎసిపి మాట్లాడుతూ వరంగల్ తూర్పు నియోజకవర్గలో శాసనసభ్యులుగా నిలబడే అభ్యర్థులు సమయంతో పాటు ఎన్నికల నియమావలి పాటించాలని అన్నారు. నామినేషన్ వేయడానికి వచ్చే అభ్యర్థులతో పాటు మూడు వాహనాలు, బలపరిచే ఐదుగురు సభ్యులకు మాత్రమే అనుమతి ఉందని తెలిపారు. ఎన్నికల అధికారి జారీ చేసిన నిబంధనల ప్రకారంగా అన్నిపార్టీలు, స్వతంత్ర అభ్యర్థులు నడుచు కోవాలని కోరారు. కార్పొరేషన్ లో విధులు నిర్వహించే సిబ్బంది, ఈ ప్రాంతంలోని ప్రజలు, పాత్రికేయ మిత్రులు ఈ నామినేషన్ ప్రక్రియ సజావుగా ముగియడానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ బందొబస్తులో మట్వాడా ఇన్స్పెక్టర్ ఎన్. వెంకటేశ్వర్లు, ఇంతేజార్ ఇన్స్పెక్టర్ ముస్క శ్రీనివాస్, ట్రాఫిక్ అధికారులు, సెక్యూరిటీ సిబ్బంది ఉన్నారు.

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## తొలి రోజు నామినేషన్ వేసిన బీజేపీ అభ్యర్థి

*భూపాలపల్లి, నవంబర్03, (ప్రభాతవార్త)*



భూపాలపల్లి అసెంబ్లీ నియోజక వర్గ బీజేపీ అభ్యర్థిగా చందుపట్ల కీర్తిరెడ్డి శుక్రవారం తొలి నామినేషన్ వేశారు. జిల్లా కేంద్రంలోని మంజూర్‌నగర్ పార్టీ కార్యాలయం నుండి నాయకులు, కార్యకర్తలతో తరలివచ్చిన కీర్తిరెడ్డి పట్టణంలోని రెవిన్యూ డివిజన్ కార్యాలయంలో రిటర్నింగ్ ఆఫీసర్ రమాదేవికి నామినేషన్ పత్రాలను బీజేపీ అభ్యర్థి చందుపట్ల కీర్తిరెడ్డి అందజేయటం జరిగింది. ఆమె వెంట జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు కన్నం యుగదీశ్వర్, రాష్ట్ర నాయకులు వెన్నంపల్లి పాపయ్య, చదువు రాంచంద్రారెడ్డి, చందుపట్ల సత్యపాల్‌రెడ్డి ఉన్నారు. నామినేషన్ల కోసం ఎన్నికల సంఘం ఈనెల 3న నామినేషన్ వేసేందుకు ప్రక్రియను చేపట్టగా తొలి రోజే బీజేపీ అభ్యర్థి చందుపట్ల కీర్తిరెడ్డి తమ నామినేషన్‌ను వేశారు.

## బీజేపీకి రాజీనామా

*భూపాలపల్లి, నవంబర్03, (ప్రభాతవార్త)*

భారతీయ జనతా పార్టీకి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్, వరంగల్ పార్లమెంట్ కో కన్వీనర్ చాడ రఘునాథ్‌రెడ్డి పార్టీ సభ్యత్వంకు, పార్టీ పదవులకు రాజీనామా చేస్తున్నట్లు శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు పార్టీ అధ్యక్షులకు రాజీనామా లేఖను పంపినట్లు వివరించారు. ఇప్పటి వరకు పార్టీలో సహకరించిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఖాధీ మేళాను సద్వినియోగం చేసుకోవాలి

*భూపాలపల్లి, నవంబర్03, (ప్రభాతవార్త)*



ఖాధీ మేళాను సింగరేణి కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని ఏఐటియుసి భూపాలపల్లి బ్రాంచీ కార్యదర్శి మోటపలుకుల రమేష్ కోరారు. జిల్లా కేంద్రంలోని కొమురయ్య భవన్‌లో శుక్రవారం వావిలాల ఖాధీ గ్రామోద్యోగ్ ప్రతిష్టాన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మేళాను రమేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దీపావళీ పండుగ సందర్భంగా ఖాధీ మేళా ఏర్పాటు చేసినందున సింగరేణి కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నవంబర్ 1నుండి 10వరకు చేపట్టిన మేళాలో 30 శాతం వరకు తగ్గింపు ధరలతో విక్రయాలు చేస్తున్నారని, సింగరేణి ఉద్యోగులు నెలసరి వేతనంతో రికవరితో 10 నుండి 15 వేల వరకు కొనుగోలు చేసుకునేందుకు అవకాశం కల్పించటం జరిగిందని అన్నారు. నాయకులు మాతంగి రాంచందర్, నూకల చంద్రమౌళి, విజేందర్, దోర్నాల తిరుపతి, కృష్ణమూర్తి, కరిముల్లా, మేనేజర్ బాబురావు, ఇంచార్జ్ సతీష్, రమేష్ పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ కార్యకర్తల ఇంటింటా ప్రచారం

*ఎల్కతుర్తి నవంబర్ 3 (ప్రభాతవార్త):*

మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి సతీష్ కుమార్ గెలుపు కొరకు మండల పార్టీ అధ్యక్షుడు సమ్మయ్య గౌడ్ ఆధ్వర్యంలో గత మూడు రోజుల నుండి ప్రచారం నిర్వహిస్తున్నారు సతీష్ కుమార్ భారీ మెజారిటీతో ఇంటింట ప్రచారం చేస్తూ సంక్షేమ పథకాల గురించి తెలియజేస్తూ వృద్ధులు వికలాంగులు దళిత బంధు రైతుబంధు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ మొదలగు సంక్షేమ పథకాలపై తెలియజేస్తూ భారీ మెజారిటీ దిశగా వెళ్తున్నామని సమ్మయ్యా గౌడ్ అన్నారు. రాష్ట్ర నాయకులు గొల్లె మహేందర్ గోల్లే మహేందర్. ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు కడారి రాజు. నాయకులు శేషగిరి లోకిని సూరయ్య బిఆర్ఎస్వి నియోజకవర్గ ఇచ్చార్జి వినయ్ కుమార్ కోరే రాజకుమార్ పాల్గొన్నారు.

# పట్టణ అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ అమలు

**భవిష్యత్‌లో మరింత అభివృద్ధి చేస్తా**

**మున్సిపాలిటి పరిధిలో**

**ఎంఎల్ఏ గండ్ర ప్రచారం**

*భూపాలపల్లి, నవంబర్03, (ప్రభాతవార్త)*

భూపాలపల్లి పట్టణ అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ అమలు చేసి మరింత అభివృద్ధి చేస్తానని బిఆర్ఎస్ అభ్యర్థి, ఎంఎల్ఏ గండ్ర వెంకటరమణారెడ్డి వెల్లడించారు. భూపాలపల్లి మున్సిపాలిటి పరిధిలోని 1వ వార్డు గడ్డిగానిపల్లి, సెగ్గంపల్లి ప్రాంతాల్లో భూపాలపల్లి నియోజక వర్గ ఎన్నికల ఇంచార్జ్ బస్వరాజు సారయ్యతో కలిసి శుక్రవారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ మానిఫెస్టోను ఇంటింటికి వెళ్లి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ప్రచారంకు వచ్చిన గండ్ర వెంకటరమణారెడ్డికి మహిళలు అఖండ స్వాగతం పలికి మంగళహారతులతో ఆహ్వానించారు. అనంతరం మాట్లాడుతూ చిన్న గ్రామంగా ఉన్న భూపాలపల్లిని నియోజక వర్గంగా, మున్సిపాలిటిగా, జిల్లా కేంద్రంగా అభివృద్ధి చేయటం జరిగిందని, పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా పయనించుటకు శక్తి వంచన లేకుండా పనిచేశామన్నారు. వార్డుల్లో నీటి



సమస్యతో పాటు డ్రైనేజీ పనులను చేపట్టడం జరిగిందని, పనులు చేసిన కనుక ఓటు అడిగే హక్కు తనకే ఉందని అన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాల్లో భూపాలపల్లి జిల్లా అభివృద్ధిలో మొదటి స్థానంలో ఉందని వెల్లడించారు. ప్రచారంకు వచ్చే కొంత మంది నాయకులు తనను తిట్టడం కోసం మాత్రమే వస్తున్నారని వారి మాయ మాటలు నమ్మి మోసపోరాదని, నిరంతరం ప్రజల మధ్య ఉండి సేవ చేసే నాకు మరో మారు ఓటు వేసి గెలిపించాలని కోరారు. లోక కళ్యాణం కోసం భూపాలపల్లి పట్టణంలో గుడి నిర్మిస్తే కొందరు రాజకీయం చేస్తున్నారని, నేను సవాల్ చేస్తున్నా గడచిన 15 ఏళ్లలో ఒక్కరి నుండి ఒక్క రూపాయి తీసుకున్నా రాజకీయాల నుండి తప్పుకుంటా అన్నారు. నేను చేస్తున్న వ్యాపారంతో వచ్చే డబ్బుతో ప్రజల కోసం ఖర్చు చేయటం జరుగుతుందని, జీఎంఆర్ఎం ట్రస్ట్ ద్వారా ఎంతో మంది పేద, మధ్య తరగతి కుటుంబాలకు తమ వంతు సహకారం చేస్తున్నామని వెల్లడించారు. జిల్లా ఏర్పడిన అనంతరం ప్రజల సౌకర్యం కోసం అన్ని కార్యాలయాలను ఏర్పాటు చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావటం జరిగిందని అన్నారు. నాలుగు దిక్కులా స్మశాన వాటికలను ఏర్పాటు చేసి స్వంతంగా వాహనంను ఏర్పాటు చేయటం జరిగిందని అన్నారు. భూపాలపల్లికి తలమానికంగా ఉన్న సింగరేణి కార్మికుల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని, ఇందులో భాగంగా రెండు వేల క్వార్టర్స్ నిర్మాణం చేపట్టి కార్మిక కుటుంబాలకు అందజేసేందుకు చర్యలు తీసుకున్నామన్నారు. డిస్మిస్ అయిన కార్మికులకు తిరిగి ఉద్యోగాలను ఇప్పించానని పేర్కోన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి అందే విధంగా చర్యలు తీసుకున్నామని, సీఎం కేసిఆర్ ప్రవేశపెట్టిన పథకాలను అందించామని గండ్ర వెంకటరమణారెడ్డి వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ సెగ్గెం వెంకటరాణిసిద్ధూ, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్, పలు వార్డులకు చెందిన నాయకులు, కౌన్సిలర్లు పాల్గోన్నారు.

# సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి

*భూపాలపల్లి, నవంబర్03, (ప్రభాతవార్త)*

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శనివారం నిర్వహించే దివ్యాంగుల ఆసరా పెన్షన్‌దారుల ఆత్మీయ సమ్మేళనం జిల్లాలోని దివ్యాంగులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని భారత జాగృతి దివ్యాంగుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు కొయ్యడ కుమారస్వామిగౌడ్ శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంకు రాష్ట్ర దివ్యాంగుల సంస్థ చైర్మన్ డాక్టర్ కేతిరెడ్డి వాసుదేవరెడ్డి, భూపాలపల్లి నియోజక వర్గ ఎన్నికల ఇంచార్జ్ బస్వరాజు సారయ్య, బిఆర్ఎస్ అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి తదితరులు హాజరు అవుతున్నందున పెద్ద ఎత్తున దివ్యాంగులు హాజరు కావాలని కోరారు.



# సీఎం కేసిఆర్ పట్ల విసిగిన తెలంగాణ ప్రజలు

**అన్ని వర్గాలు బీజేపీని**

**ఆదరిస్తున్నారు**

**బీజేపీ అభ్యర్థి చందుపట్ల కీర్తిరెడ్డి**

*భూపాలపల్లి, నవంబర్03, (ప్రభాతవార్త)*

సీఎం కేసిఆర్ పాలన పట్ల తెలంగాణ ప్రజలు విసిగిపోయారని, అన్ని వర్గాల ప్రజలు బీజేపీ పట్ల ఆసక్తిగా చూస్తున్నారని భూపాలపల్లి నియోజక వర్గ బీజేపీ అభ్యర్థి చందుపట్ల కీర్తిరెడ్డి అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో శుక్రవారం తొలి నామినేషన్‌ను రిటర్నింగ్ అధికారికి అందజేసిన అనంతరం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు కన్నం యుగదీశ్వర్‌తో కలిసి చందుపట్ల కీర్తిరెడ్డి మాట్లాడుతూ భూపాలపల్లి నియోజక వర్గ ప్రజలు ఈ ఎన్నికల్లో బీజేపీని గెలిపించుటకు సిద్దంగా ఉన్నారని అన్నారు. గండ్ర రమణారెడ్డి, గండ్ర సత్యనారాయణరావుల స్వభావాలు ఇద్దరివి ఒక్కటే అని వారిని నమ్మి ఓటు వేసి మోసపోరాదని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో కుటుంబపాలన సాగుతుందని ఈసారి ఓటుతో వారి పాలనను అంతం చేయాలన్నారు. బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే సింగరేణి, జెన్‌కో కుటుంబాల నిరుద్యోగ యువత కోసం మైనింగ్, ఇంజనీరింగ్ కాలేజిని ఏర్పాటు



చేసేందుకు కృషి చేస్తామని, పేద విద్యార్థులకు ఉచిత విద్యతో పాటు వైద్య సదూపాయం కల్పించుటకు తమ పార్టీ చర్యలు తీసుకుంటుందని అన్నారు. బీజేపీని గెలిపిస్తే పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతున్న భూపాలపల్లి ప్రాంతంకు రైల్వేలైను ఏర్పాటు చేసేందుకు కృషిచేస్తామని, అదే విధంగా కేంద్రీయ విశ్వవిద్యాలయంను ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామని ప్రకటించారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను పేద వారికి అందేవిధంగా చర్యలు తీసుకుంటామని, సింగరేణి కార్మికులకు ఆదాయపు పన్ను నుండి మినహాయింపు, స్వంత ఇంటి పథకం అమలు చేస్తామని, సింగరేణి ఆధారిత పరిశ్రమలను ఏర్పాటు చేసేందుకు కట్టుబడి ఉంటామని ప్రకటించారు. మహిళలు ఆర్థికంగా బలపడటం కోసం కుటీర పరిశ్రమలను ఏర్పాటు చేయటంతో పాటు యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలను మెరుగు పరచటం పనిచేస్తామన్నారు. మహిళ అయిన తనను భూపాలపల్లి నియోజక వర్గం నుండి గెలిపిస్తే మహిళల సమస్యలను పరిష్కరించటం జరుగుతుందని ప్రకటించారు. భూపాలపల్లి నియోజక వర్గం అభివృద్ధి చెందాలంటే కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ అర్బన్ అధ్యక్షులు సామల మదుసూదన్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎరుకల గణపతి, ఏదునూతుల నిషిధర్‌రెడ్డి, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు దొంగల రాజేందర్, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు వేశాల సత్యవతి, నాయకులు బట్టు రవి, జన్నే మొగిలి, చదువు రాంచంద్రారెడ్డి, మోరే రవీందర్‌రెడ్డి, దేశెట్టి గోపాల్, దాసరి తిరుపతిరెడ్డి, చెవ్వ శేషగిరి, విద్యాసాగర్, బుర్ర వెంకటేష్‌గౌడ్, ఉనుకొండ రామక్రిష్ణ, మందల రఘునాథరెడ్డి, దొంగల కుమార్, ఇప్పంతల విష్ణు, తుమ్మేటి రాంరెడ్డి, జోడు కృష్ణ, కోరే సుధాకర్, గోగుల శ్రీనివాస్, రవినాయక్, శ్రీనివాస్, నారాయణ, మామిడి పవన్, ఊరేటి మునేందర్‌రెడ్డి, చీర్ల అశోక్‌రెడ్డి, పడగంటి పురుషోత్తం, భూక్య భాగ్య, బూర పద్మ, రేగూరి సురేష్, బోరం రాజయ్య, వీరబాబు, నాంపల్లి కుమార్, ఒరుగంటి భగవాన్, లింగంపల్లి ప్రసాద్‌రావు, పోసాని తిరుపతిరావు, కాంతాల సర్వోత్తమరెడ్డి, మెతుకుపల్లి బుచ్చిరెడ్డి, శివనాథి వేణు, నాంపల్లి కుమార్ తదితర నాయకులు పాల్గోన్నారు.

# శ్రీపురం నుండి గార్లకు బయలు దేరిన శ్రీదేవి భూదేవి సమేత శ్రీవేట వెంకన్న




**గార్ల, నవంబర్3 ప్రభాతవార్త:**

మండల పరిధిలోని మర్రిగూడెం సమీపాన స్వయంభూగా వెలసిన శ్రీపురంలోని శ్రీనిలయం శ్రీవేట వెంకటేశ్వరస్వామి బ్రహోత్సవాలను వైభవంగా ముగించుకొని శ్రీదేవి, భూదేవి సమేత వేట వెంకన్న శుక్రవారం సాయంత్రం గార్లకు బయలుదేరారు. కోరుకున్న భక్తులకు కొంగు బంగారంగా వెలసిన శ్రీవేట వెంకటేశ్వర స్వామికి తిరుమల తిరుపతిలో ఏడుకొండల వేంకటేశ్వర స్వామి బ్రహోత్సవాలు ముగిసిన అనంతరం మర్రిగూడెంలో వెలసిన శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవేట వెంకటేశ్వర స్వామికి బ్రహ్మోత్సవాలను నిర్వహించడం ఆనవాయితీ. బ్రహ్మోత్సవాలలో కళ్యాణం, తెప్పోత్సవం బ్రహ్మోత్సవాలలో ప్రధాన ఘట్టాలు కాగా, భక్తులు రాష్ట్ర నలుమూలల నుండి తరలివచ్చి దర్శించుకొని తిలకించి మొక్కులు చెల్లించుకొని ఆనందోత్సవాలతో తిరిగి బయలు దేరారు. వుక్రవారం శ్రీపురం శ్రీవేటవేంకటేశ్వర స్వామి ఆలయంలో పాండురంగరావు భక్తజనమండలి వారు స్వామివారికి విష్ణు సహస్ర నామ పారాయణ, స్వామివారి కీర్తనలు భక్తిపరవంశంతో భజన చేశారు. కళ్యాణం, తెప్పోత్సవం, హనుమంత వాహన సేవ, గరుడవాహన సేవ, హంసవాహన సేవ, పార్వేట అశ్వవాహన సేవ, దోపోత్సవం, కోనేటిలో శ్రీసుదర్శన చక్రస్నానం, శ్రీపుష్పయాగం, పన్నేండు సేవలు ఘనంగా ముగించుకున్న శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవేట వెంకటేశ్వరస్వామి పూలమాలలతో అలంకరించిన ప్రత్యేక వాహనంలో సన్నాయి మేళతాళాలు, అర్చకుల వేదమంత్రోత్సరణాలు, గోవిందా.. హరిగోవిందా.. వెంకటరమణ గోవిందా... అంటు భక్తుల నామస్మరణాలతో మర్రిగూడెం శ్రీపురం శ్రీనిలయం నుండి భక్తిగా సాగనంపారు. గార్ల మండల కేంద్రంలోని పురవీధులలో స్వాగతిస్తు ప్రతి ఇంటి నుండి స్వామి వారికి ప్రత్యేక హరతులు, కానుకలు సమర్పించగా, భక్తజన మండలి మహిళలు స్వామివారి పాటలతో కోళాటాలతో ప్రదర్శించుకుంటు స్థానిక ఆలయానికి చేరుకున్నారు. ఈకార్యక్రమంలో ఆలయ నిర్వహణ అధికారి నందనం కవిత, ఆలయకమిటి చైర్మన్ బాణోత్ అమర్‌చంద్, సర్పంచ్‌లు అజ్మీర బన్సిలాల్, భూక్యబుజ్జి, ఉపాద్యక్షులు బూడిదరాణి, ప్రధానకార్యదర్శి మాళోత్ రమేష్, కార్యవర్గసభ్యులు మేకల వెంకటేశ్వర్లు, మల్లం పరీక్షన్ నరేందర్, ప్రముఖులు పుల్లఖండం రమేష్‌బాబు, భూక్యరాములు, టిటిడి ప్రచారమండలి సభ్యులు మాళోత్ రాములునాయక్, పర్చూరి కుటుంబరావు, అర్చకులు రామాయణం రామాచార్యులు, యాదగిరిస్వామి, రమేష్‌స్వామి, మధుస్వామి, గోవిందుస్వామి, అచ్యుతానందాస్వామి, భక్తులు, పుల్లఖండం కనకశేఖరం, శ్రీనివాస్‌గుప్తా, రాంబాబు, శ్రీనివాస్‌రావు, కోటవంశస్తులు కోట పాపారావు, పర్చూరి కనకలక్ష్మీ, పుల్లఖండం కవిత, వేమిశెట్టి కవిత, కరంలక్ష్మీ, తదితరులురున్నారు.

# దొరల పాలనకు చరమగీతం పాడాలి

**గార్ల, నవంబర్3 ప్రభాతవార్త:**

ఎన్నో లక్ష్యాలు, ఆశయాలతో ఎందరో ప్రాణత్యాగాల ఫలితంగా తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రం దొరల నియంత పాలనతో అప్పుల తెలంగాణాగా మారిందని, ఇప్పటికైనా దొరల పాలనకు ప్రజలు చరమగీతం పాడాలని భారతీయ జనతాపార్టి ఇల్లందు నియోజకవర్గ అభ్యర్థి ధరావత్ రవీంద్రనాయక్ అన్నారు. పార్టి మండల అద్యక్షులు జస్వంత్ ఠాకూర్ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన మండల పార్టి కార్యాలయ ప్రారంభోత్స కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు బిఆర్ఎస్ పార్టి ఆద్వర్యంలో



నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి శూన్యమని, బిజెపితోనే నియోజకవర్గ అభివృద్ధి చేసి చూపుతామని స్పష్టం చేశారు. పదేళ్ళ కెసిఆర్ దొరల పాలనలో రాష్ట్రంలో నిరుద్యోగులకు ఉద్యోగాలు లేవు, రైతులు, అన్నివర్గాల ప్రజలకు సరియైన పథకాలు అమలు చేయక దిగాలుగా ఉన్నారని, రాష్ట్రంలో బిజెపి పాలన కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారని బిజెపి పార్టిని ఆదరించి నియోజక వర్గంలో బిజెపిపార్టిని గెలుపించుకతీరాలని కోరారు. ఈకార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సమన్వయ కర్త సోమసుందర్, నియోజకవర్గ కన్వీనర్ బాలగాని గోపికృష్ణ, రాష్ట్ర మెనార్టి మోర్చాఅద్యక్షులు రావూక విమల్‌కుమార్‌జైన్, నియోజకవర్గ కోకన్వీనర్ తోడేటి నాగరాజు, జిల్లా నాయకులు జంపాలశ్రీను, అజ్మీరరాము, నేలంనాగేంద్రబాబు, మండల నాయకులు వెంగళి బుచ్చిబాబు, దేవా, వీనాయక్, భాస్కర్, కత్తిరాజేష్, ఎడ్ల రాజశేఖర్, నక్కశివకృష్ణ, చిరంజీవి, మహేష్, వీరస్వామి, తదితరులున్నారు.

## జోరందుకున్న ప్రచారం

**కురవి, నవంబర్3, ప్రభాతవార్త**

ఎన్నికల నామినేషన్ ప్రక్రియ మొదలు కావడంతో మండలంలో మండలంలో బిఆర్ఎస్ పార్టీ నాయకుల ప్రచారం జోరందుకుంది. డోర్నకల్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ అభ్యర్థి రెడ్యానాయక్‌ను రాబోయే ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించాలని ఆ పార్టీ సీనియర్ నాయకులు ప్రచారం నిర్వహించారు. రెడ్యానాయక్‌తోనే డోర్నకల్ నియోజకవర్గ అభివృద్ధి సాద్యం అన్నారు. మండలకేంద్రంతో పాటు మండలంలోని ఎలకచెట్టుతండాలో శుక్రవారం పార్టీ నాయకులు ప్రచారం నిర్వహించారు. కురవి ప్రచారంలో పాల్గొన్న వారిలో జిల్లా నాయకులు బజ్జూరిపిచ్చిరెడ్డి, మేక నాగిరెడ్డి, కొనతం విజయ్, నర్సింహారావు, దడిగల రవి, ఎంపిటిసి చిన్నం భాస్కర్‌లు ఉన్నారు. అదేవిధంగా ఎలకచెట్టుతండాలో ప్రచారంలో పాల్గొన్నవారిలో సర్పంచ్ అమిరిబాయి, గ్రామపార్టీ అధ్యక్షుడు మాలోతు రమేష్, వార్డు సభ్యులు భాస్కర్, సర్వాన్,



సోషల్‌మీడియా అధ్యక్షుడు భూక్య మల్సూర్, నాయకులు రంగన్న, రాజు, బాలు, శంకర్, సుమన్, రవీందర్, నరేష్, రాజు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## మొదటిరోజే నామినేషన్ దాఖలు

**మహబూబాబాద్, నవంబర్3, ప్రభాతవార్త**



రాష్ట్రంలో ఎన్నికల నామినేషన్ ప్రక్రియ ప్రారంభం కాగానే మహబూబాబాద్ జిల్లాలో మొదటి నామినేషన్ దాఖలైంది. జిల్లాలోని నెల్లికుదురు మండలం కీమనాయక్‌తండాకు చెందిన గుగులోతు వెంకన్ననాయక్ స్వతంత్ర్య అభ్యర్థిగా తన నామినేషన్‌ను శుక్రవారం ఎన్నికల రిటర్నింగ్ అధికారికి సమర్పించారు. కాగా డోర్నకల్ నియోజకవర్గంలో ఎలాంటి నామినేషన్ దాఖలు కాలేదు.

## మండలంలో పోలీసు బలగాల కవాత్తు

**గార్ల, నవంబర్3 ప్రభాతవార్త:**

రానున్న అసెంబ్లి ఎన్నికల దృష్ట్యా జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గార్ల బయ్యారం సిఐ బాబురావు, గార్లఎస్సై బాణోత్ వెంకన్న ఆద్వర్యంలో శుక్రవారం మండలంలో పోలీస్ మిలటరీ బలగాలు మండలంలో కవాత్తు నిర్వహించారు. ఈసందర్భంగా సిఐ బాబురావు మాట్లాడుతు రాన్ను అసెంబ్లి ఎన్నికల దృష్ట్య ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహించేందుకు జిల్లా ఎస్పి సంగ్రామ్‌సింగ్ ఆదేశాల మేరకు మండలంలో 40మంది కేంద్రపోలీస్ బలగాలు కవాత్తు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించుకొనేందుకు వివిధ రాజకీయపార్టిలు, ప్రతిఒక్కరు పోలీస్‌వారికి సహకరించాలని సూచించారు. పోలిస్ మిలటరీ బలగాలు మండల కేంద్రంలో కవాత్తు నిర్వహిస్తుంటే ప్రజలను ఆకట్టుకోగా ఎన్నికల వాతావరణం రానేవచ్చిందని ప్రజలు అనుకుంటున్నారు. ఈకార్యక్రమంలో పోలీస్‌హెడ్ కానిస్టేబుల్ శ్యాం, పోలీస్‌సిబ్బంది రామనర్సయ్యా, శ్రీనివాస్, రాము, భద్రు, మిలటరీసిబ్బంది, తదితరులున్నారు.

# మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, తొర్రూరు

## పత్తికి కనీస మద్ధతు ధర కల్పించాలి



**మహబూబాబాద్, నవంబర్03, ప్రభాతవార్త**

రైతులు పండిస్తున్న పత్తిపంటకు కనీస మద్ధతు ధర కేటాయించాలని రైతుసంఘం జిల్లా అధ్యక్షుడు గునిగంటి రాజన్న, సహాయ కార్యదర్శి నల్లపు సుధాకర్‌లు డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లాకేంద్రంలోని వ్యవసాయ మార్కెట్‌ను సందర్శించి రైతులను మాట్లాడుతూ.. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న రైతు వ్యతిరేక విధానాల ద్వారా రైతులు సరిగా పంటలు పండించడం లేదని, పండించిన పంటకు సరైన గిట్టుబాటుధర కల్పించకుండా రైతుల పట్ల సవతితల్లి ప్రేమ చూపిస్తున్నారన్నారు. పత్తికి క్వింటాల్‌కు రూ.12000 మద్ధతు ధర కల్పించాలని కోరారు. పెట్టుబడి పెట్టి నష్టపోయిన పత్తిరైతులను ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. నకిలీ విత్తనాలు, ఎరువుల దందా చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. రైతు రుణమాఫి ఇంతవరకు చేయలేదని రానున్న ఎలక్షన్‌లో రైతు వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్న పార్టీలను ఓడిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వీరన్న, మాలు, భూపాల్‌రెడ్డి, మూసయ్య, లక్ష్మమ్మ, లాల్‌సింగ్, సక్రు పాల్గొన్నారు.

## మ్యానిఫెస్టోలో దివ్యాంగుల సంక్షేమాన్ని మరిచారు



**కురవి, నవంబర్03, ప్రభాతవార్త**

రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో రాజకీయ పార్టీలు ప్రకటించిన మ్యానిఫెస్టోలో వికలాంగుల సంక్షేమాన్ని విస్మరించాని బిజెపి, ఆ పార్టీ మిత్ర పక్షాన్ని ఎన్నికల్లో ఓడించాలని వికలాంగుల హక్కుల జాతీయ వేధిక జిల్లా కార్యదర్శి సయ్యద్ ఖాజా పిలుపునిచ్చారు. శుక్రవారం మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్టంలో 43లక్షల మంది ఉన్న వికలాంగుల సంక్షేమం పట్ల రాజకీయ పార్టీలకు ఎందుకు చిత్తశుద్ధి లేదని ప్రశ్నించారు. నవంబర్ 30న జరుగనున్న ఎన్నికల కోసం రాజకీయ పార్టీలు ప్రకటించిన ఎన్నికల మ్యానిఫెస్టోలో ఆసరా పెన్షన్‌లు తప్పా ఏ ఇతర అంశాలు లేవని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం వికలాంగుల చట్టాలను అమలు చేయడం లేదని, ఇప్పటివరకు దేశంలో అమలవుతున్న అనేక వికలాంగుల చట్టాలను రద్దు చేయడానికి కేంద్రప్రభుత్వం కుట్రలు చేస్తుందని విమర్శించారు. రాజకీయ పార్టీలు ప్రకటించిన మ్యానిఫెస్టోలను సవరించి వికలాంగుల సంక్షేమం కోసం ప్రత్యేక డిక్లరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కర్నాటి మల్లిఖార్జున్, రడం సారయ్య, గౌరమ్మ, యాకయ్య, మణెమ్మ, మహేష్, ఎల్లయ్య, పద్మ, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



# పైసా ముట్టనిదే పనికాదు

**ప్రభుత్వ నిబంధనలు అమలు చేయట్లేదని**

**-హరిపిరాల కార్యదర్శిపై జిపి కుదునూరి లక్ష్మణ్ ఆరోపణ**



*తొర్రూరు రూరల్, నవంబర్ 03, ప్రభాతవార్త*

గ్రామపంచాయతీ పాలకవర్గం చేసిన తీర్మాణాలను అమలుపరుచడంలో పంచాయతీ కార్యదర్శి అలసత్వం ప్రదర్శిస్తూ తనకు స్వలాభం ఉన్న పనులను మాత్రమే చేస్తూ ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నాడని హరిపిరాల 5వ వార్డు సభ్యుడు కుదునూరి లక్ష్మణ్ ఆరోపించారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ.. గ్రామపంచాయతీ కార్యదర్శి దేవయ్య తన ఇష్టం వచ్చిన పనులు చేస్తూన్నాడని సమాచార హక్కు చట్టం ద్వారా కోరిన వివరాలు ఇవ్వకుండా ఇబ్బంది లకు గురిచేస్తూ ఉన్నతాధి .కారులను తప్పుదోవ పట్టిస్తున్నాడ న్నారు. ఇప్పటివరకు గ్రామంలో సుమారు 2.50కోట్ల పనులు జరుగగా వాటికి సంబందించిన వివరాలు అడుగగా ఇవ్వకుండా వాటికి సంబందించిన పేపర్ల ఖర్చుకు రూ.9500చెల్లించని నోటిసు పంపడం సమాచారహక్కు చట్టాన్ని ఉల్లంఘించడమే అన్నారు. గ్రామంలో మహిళ దినోత్సవం సందర్భంగా మద్యపాన నిషేద అమలుకు తీర్మానం చేయగా ఇదేంటని మండలంలోని అన్ని గ్రామాలు అలాగే చేస్తున్నాయా అని ఎదురు ప్రశ్నించాడన్నారు. ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్న కార్యదర్శిపై ఎంపిఓ గౌస్‌కు పిర్యాదు చేసినా అతను పట్టించుకోలేదన్నారు. గ్రామాల్లో లేనివారి ఆసరా పెన్షన్‌లను కూడా కార్యదర్శి వేలిముద్ర వేసి డబ్బులను ఖాజేస్తు న్నాడని ఆరోపించా రు. ఇప్పటికైనా ప్రభు త్వ ఉన్నతాధి కారులు పూర్తి విచారణ చేసి అతనిపై చట్టరిత్యా చర్యలు తీసుకోవాలని కోరారు.

## గ్రామశాఖ అధ్యక్షునిగా ఉపేందర్

*నెల్లికుదురు,నవంబర్ 3, ప్రభాతవార్త*



మండలంలోని ఎర్రబెల్లిగూడెం యూత్ కాంగ్రేస్ అధక్షునిగా పనికెర ఉపేందర్ యాదవ్‌ను ఏకగ్రీవంగా ఎంపిక చేసినట్లు యూత్ మండల అధ్యక్షులు గోగుల అశోక్ తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన ఉపేందర్ మాట్లాడుతూ....వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రేస్ పార్టీ గెలుపే లక్ష్యంగా యువతను బాగస్వామ్యం చేయడంలో తనశక్తి వంచన లేకుండా కృషిచేస్తామన్నారు. తన నియమకానికి సహాకరించిన బ్లాక్ కాంగ్రేస్ అధ్యక్షులు ఎదెళ్ళ యాదవరెడ్డి, జిల్లా ఉపాద్యక్షులు బాలాజీ నాయక్, మండల అధ్యక్షులు గొల్లపెల్లి ప్రభాకర్ గౌడ్, జిల్లా నాయకులు సత్యపాల్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షులు బండారు మల్లయ్య, ప్రధాన కార్యదర్శి సొంటిరెడ్డి అశోక్‌రెడ్డి, యూత్ నాయకులు హరికృష్ణలకు కృతజ్ఞతలు తెలిపారు.

## నాలుగో బెటాలియన్ లో ఉచిత వైద్య శిబిరం

*ఖిలా వరంగల్ నవంబర్ 3 ప్రభాతవార్త:*

మామునూరు నాలుగో బెటాలియన్ ఆవరణంలో అపోలో స్పెక్ట్రా హాస్పిటల్స్ అమీర్ పేట్ వారి సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరవ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి నాలుగవ, ఐదవ బెటాలియన్ కమాండెంట్ డి. శివప్రసాద్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ బెటాలియన్ సిబ్బంది, వారి కుటుంబ సభ్యల కొరకు నిపుణులైన వైద్య బృందంను పిలిపించి ఈ శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. పోలీస్ సిబ్బంది ఆరోగ్య సమస్యలను నిర్లక్ష్యం చేయకూడదని ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు చేయించుకొని సమస్యలను పరిష్కరించుకోవాలని ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలని అన్నారు. శిబిరం లో జనరల్ మెడిసిన్, కార్డియాలజీ, గైనకాలజీ, ఆర్థోపెటిక్, డెంటల్ (హ్యాపీ డెంటల్ హాస్పిటల్) విభాగాలలో వైద్య సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమాండెంట్ పెద్దబాబు, అసిస్టెంట్ కమాండెంట్లు జయరాం, రాంబాబు, శ్రీనివాస్, వేణుగోపాల్ రెడ్డి, సోమనీ, డాక్టర్లు కిరణ్ కుమార్ రెడ్డి, రాజశేఖర్, ప్రయాంక, వెంకట్, అధికారులు, వైద్యులు, సిబ్యంది, తదితరులు పాల్గొన్నారు.



## ఏల్లాపూర్ గ్రామ ఆరోగ్య ఉపకేంద్ర నిర్మాణంలో నాణ్యత లోపాలు

**సబ్ కాంట్రాక్టర్‌కి ఇచ్చి చేతులు దులుపుకున్న వైనం**

**కాంట్రాక్టర్‌కి వత్తాసు పలుకుతున్న ఏఈ**

**ప్రశ్నించిన గ్రామస్తులు, కోపంతో గ్రామస్తులపై ఏఈ నరేష్**

**రాజకీయ నాయకుల అండతో కాంట్రాక్టర్**

*హసన్‌పర్తి నవంబర్ 3 ప్రభాతవార్త:*

ఎల్లాపూర్ గ్రామంలో ఆరోగ్య ఉప కేంద్రం నిర్మాణంలో నాణ్యత లోపంతో జరుగుతున్న పనులు. పనుల విషయంలో గ్రామస్తులు నిలదీయగా మాకు రాజకీయ నాయకుల అండదండలు ఉన్నాయని మీరేం చేసుకుంటారో చేసుకోండని అంటున్న సబ్ కాంట్రాక్టర్. దీనికి వత్తాసు పలుకుతున్న ఏఈ. వివరాల్లోకి వెళితే హన్మకొండ జిల్లా హసన్‌పర్తి మండలం ఏల్లాపూర్ గ్రామంలోని హెల్త్ ఆరోగ్యఉప కేంద్రం నిర్మాణం సుమారు పదహారు లక్ష్యల రూపాయల విలువగల పనిని ప్రభుత్వం నుండి కాంట్రాక్ట్ తీసుకున్న శ్రీ చక్ర కన్స్ట్రక్షనన వాళ్ళు తీసుకుని సబ్ కాంట్రాక్ట్ కరుణాకర్ అనే వ్యక్తికి ఇవ్వగా అతను మేస్త్రికి ఇవ్వగా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తు పని విషయంలో స్థానిక ఏఈ నరేష్ ఆధ్వర్యంలో పనులు చేస్తుండగా స్థానికంగా గ్రామస్తులు నాణ్యత లోపంతో జరుగుతున్న పనులైన సదరు పుట్టింగుల బీముల నండి నాగుపాములను తలపిస్తున్న పిల్లర్లను అడ్డుకిని ఏఈకి చరవనిలో సంప్రదించగా దురుసుగా మాట్లాడుతూ కాంట్రాక్టర్ కి మద్దతుగా మాట్లాడుతూ వుండడంపై చర్చనీయాంశంగా మారిన వైనం కనిపిస్తుంది. ఇలాంటి పనులు చేస్తున్న కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకుంటారో లేదో ఇలాంటి కాంట్రాక్టర్ కి సపోర్ట్ చేస్తూరో ప్రజలకోసం నిర్మిస్తున్న గ్రామ ఆరోగ్య ఉప కేంద్రాన్ని ఎలా నిర్మిస్తున్నారో వేచి చూడాలి మరీ దీనిపై ఉన్న తాధికారులు చర్యలు తీసుకుంటారో అని గ్రామస్తులు వేచి చూస్తున్నారు.

## గడప గడపకు బిజెపి ప్రచారం

**జోష్ పెంచుతున్న కాళిప్రసాద్**

*ఖిలా వరంగల్ నవంబర్ 3 ప్రభాతవార్త:*



ఎన్నికల ప్రచారంలో భాగంగా పరకాల నియోజకవర్గ బిజెపి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కాళి ప్రసాద్ గడప గడపకు కర పత్రాలు పంచుతూ ప్రచారం చేస్తూ కార్యకర్తల్లో జోష్ నింపుతున్నారు. శుక్రవారం రోజున 16వ డివిజన్ అధ్యక్షుడు గోదాసి అశ్విన్ కుమార్ ఆధ్వర్యంలో గరీబ్ నగర్, కీర్తి నగర్ కాలనీలలో కేంద్ర ప్రభుత్వ పథకాల గురించి ప్రజలకు వివరిస్తూ బిజెపికి ఓటు వేయాలని డా.పగడాల కాళీ ప్రసాద్ రావు కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ నెంబర్ గటికొప్పుల రాంబాబు, జిల్లా యువమోర్చా అధ్యక్షులు గోదాసి చిన్న, జిల్లా మహిళామోర్చా అధ్యక్షురాలు బండారి కళ్యాణి, కార్యాలయ కార్యదర్శి కంది క్రాంతి కుమార్, సీనియర్ నాకయకులు ఆరె కుమారస్వామి, జిల్లా మండల అధ్యక్షులు, బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## పల్లెపల్లెకు బిజేపి,ఇంటింటికి హుస్సేన్ నాయక్

*ఇనుగుర్తి, నవంబర్ 3, ప్రభాతవార్త*



మండలంలోని చెట్లముప్పారం గ్రామంలో పల్లెపల్లెకు బిజేపి, ఇంటింటికి హుస్సేన్ నాయక్ ప్రజా అశీర్వాధ యాత్రలో బాగంగా మానుకోట బిజేపి ఎమ్మెల్యే అభ్యర్ధి జాటోతు హుస్సేన్ నాయక్ శుక్రవారం పర్యటించారు. కార్యక్రమంలో ఇంటింటికి భారత ప్రధాని నరేంద్రమోడీ ప్రవేశపెడ్తున్న పథకాలను ప్రచారం చేస్తూ, కేసిఆర్ అవలంబిస్తున్న ప్రజావ్యతిరేఖ విధానాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా హుస్సె నాయక్ మాట్లాడుతూ....గ్రామాలు ఎంతోకొంత అభివృద్ది చెందుతున్నాయంటే అవి కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో మోడీ అందచేస్తున్న నిధులే అన్నారు. పదేండ్ల కేసిఆర్ పాలనలో గ్రామాలు అభివృద్ది చెందలేదని మండి పడ్డారు. ప్రజలు రాబోవు ఎన్నికల్లో బిజేపికి పట్టం కట్టడానికి సిద్దంగా ఉన్నారని ధీమా వ్యక్తం చేశారు. నెల్లికుదురు, ఇనుగుర్తి మండల అధ్యక్షులు చందు రాజ్, దేవరాజ్, నాయకులు ఫర్నే ప్రభాకర్‌రెడ్డి, సిద్దార్ధ రెడ్డి, అశోక్, బాలరాజు, పటేల్ రవి, యుగేందర్, బోశెట్టి రాజు, మహేష్‌లతోపాటు పలువురు పాల్గొన్నారు.

## ఫొటో,వీడియో గ్రాఫర్స్‌ను వినియోగించుకోవాలి

*తొర్రూరు రూరల్, నవంబర్03, ప్రభాతవార్త*



రాష్ట్రంలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో జిల్లా ఫొటో, వీడియో గ్రాఫర్స్‌ను వినియోగించుకోవాలని జిల్లా అసోసియేషన్ సభ్యుడు పల్లె దయాకర్‌గౌడ్ కోరారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. గత కొన్ని సంవత్సరాల నుండి ఎలక్షన్ డ్యూటిలో ఫొటోగ్రాఫర్స్ మిత్రులు వీడియోగ్రాఫర్స్ గా విధులు నిర్వహిస్తున్నారని ఈ ఎన్నికల్లో మా సేవలు వినియోగించుకోకుండా సిబ్బందితోనే ఫొటోలు, వీడియోలు తీయించడం సరైంది కాదన్నారు. వీడియోగ్రాఫి గురించి తెలియని జూనియర్ అసిస్టెంట్‌లు, కెమెరాల గురించి తెలియని ప్రభుత్వ సిబ్బందికి కెమెరాలు ఇచ్చి వీడియోగ్రాఫి చేయిస్తున్నారని ఆరోపించారు. ఇలా అయితే ఫొటోగ్రఫి వృత్తిని నమ్ముకొని జీవిస్తున్న ఎందరో ఫొటోగ్రాఫర్‌ల పొట్టగొడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు పునపరిశీలన చేసి నిజమైన వీడియోగ్రాఫర్‌లచే వీడియోగ్రపి చేయించి న్యాయం చేయాలని కోరారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శా

*పెద్దవంగర, నవంబర్3, ప్రభాతవార్త*



మండలం లోని గంట్లకుంట గ్రామ బిఆర్ఎస్ పార్టీ యూత్ నాయకులు పసుల శోభన్ తండ్రి పసుల లచ్చయ్య శుక్రవా రం మరణించగా విషయం తెలుసుకున్న రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సతీమణి, ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉషాదయాకర్‌రావు పార్థివ దేహానికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆమె వెంట నాయకులు పాలకుర్తి యాదగిరిరావు, రైతు కోఆర్డినేటర్ ఈరెంటి శ్రీనివాస్, గ్రామపార్టీ అధ్యక్షుడు పులిగిళ్ళ కుమారస్వామి, మరాఠి వెంకటనర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# పొనుగోడు సర్పంచ్ హఠాన్మరణం

**మంత్రి, ఎంపి, ఎమ్మెల్యే సహా ప్రముఖుల నివాళి**

**కంటతడి పెట్టిన నేతలు**

**తండ్రికి తలకొరివి పెట్టిన కూతురు**

**గూడూరు, నవంబర్ 3, ప్రభాతవార్త**

మండలంలోని పొనుగోడు గ్రామ సర్పంచ్, బిఆర్ఎస్ నాయకుడు నలమాస వెంకన్న (55) గురువారం అర్థరాత్రి దాటిన తర్వాత హఠాన్మరణం చెందారు. నిద్రిస్తున్న సమయంలోనే ఒక్కసారిగా అస్వస్థతకు గురైన వెంకన్నను కుటుంబ సభ్యులు, గ్రామస్తులు వెంటనే గూడూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగానే తుదిశ్వాస విడిచారు. గుండెపోటు కారణంగానే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. రాజకీయాల్లో మంచి చురుకైన నాయకుడిగా పేరున్న వెంకన్న గతంలో సర్పంచ్‌గా, ఎంపిటిసి సభ్యుడిగా, సొసైటీ డైరెక్టర్, వైస్‌చైర్మన్‌గా, టిడిపిలో ఉన్నప్పుడు రెండు సార్లు మండల పార్టీ అధ్యక్షుడిగా కొనసాగగా ప్రస్తుతం సర్పంచ్‌గా ఉన్నారు. గత కొంతకాలంగా తొంటి నొప్పితో భాధపడుతూ చికిత్స పొందుతున్న వెంకన్న మామూలుగానే నిత్య వ్యాపకాల్లో పాలుపంచుకుంటున్నాడు. కాగా ఆయన హఠాన్మరణం గ్రామస్తులను, రాజకీయ శ్రేణులను దిగ్భ్రాంతికి గురిచేసింది. ఆయన మృతి పట్ల పలువురు కంటతడి పెట్టారు. యావత్ గ్రామం విషాదంలో మునిగిపోయింది.



**ప్రముఖుల నివాళి..**

సర్పంచ్ వెంకన్న మరణవార్త తెలుసుకున్న పలు వురు రాజకీయ ప్రముఖులు శుక్ర వారం గ్రామానికి చేరుకొని ఆయన మృతదేహాన్ని సందర్శించి నివాళు లర్పించారు. రోదిస్తున్న కుటుంబ సభ్యులను ఓదార్చారు. వారు కూడా కంటతడి పెట్టారు. రాష్ట్ర మంత్రి సత్యవతి రాథోడ్, ఎంపి మాలోతు కవిత, ఎమ్మెల్యే శంకర్‌నాయక్, జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు కాసిం, ఎంపిపి సుజాతమోతీలాల్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు భరత్‌కుమార్‌రెడ్డి, మార్క్‌ఫెడ్ డైరెక్టర్ రంగారావు, బిజెపి గిరిజనమోర్చా రాష్ట్ర అధ్యక్షుడు హుసేన్‌నాయక్, మండల అధ్యక్షుడు మోతీలాల్, ఎంపిటిసిల ఫోరం జిల్లా కన్వీనర్ వాసుదేవరెడ్డి, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు లక్ష్మణ్‌రావు, మాజీ ఎంపిపిలు పూల్‌సింగ్, వెంకన్న, కాంగ్రెస్‌పార్టీ బ్లాక్, మండల అధ్యక్షులు కత్తి స్వామి, నూనావత్ రమేష్‌నాయక్, మాజీ జెడ్పీటీసి ధర్మారెడ్డి, గండు సావిత్రమ్మలతో పాటు పలువురు ఆయా పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు వెంకన్న మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వెంకన్న మృతి పార్టీకి తీరని లోటని, ఆయన కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందన్నారు.





**తలకొరివి పెట్టిన కూతురు..**

హఠాన్మరణానికి గురైన సర్పంచ్ వెంకన్న అంత్యక్రియలను శుక్ర వారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు. వెంకన్నకు అభినయ, ఆమని అనే ఇద్దరు కూతర్లు మాత్రమే ఉన్నారు. అంతిమ సంస్కారం చేయడానికి కొడుకులు లేకపోవడంతో పెద్ద కూతరు అభినయ ఆ భాధ్యత తీసుకొని తండ్రికి తలకొరికి పెట్టింది. దాదాపు ఐదు గంటలపాటు వెంకన్న అంతిమయాత్ర కొనసాగగా గ్రామస్తులు కన్నీటి వీడ్కోలు పలికారు. ఎమ్మెల్యే శంకర్‌నాయక్, ఆయన తనయుడు సూర్యచంద్ర కూడా అంత్యక్రియల కార్యక్రమంలో పాల్గొని పాడె మోసారు.

# సాగు నీరు తెస్తాం.. గిరిజనేతరులకు పట్టాలు ఇస్తాం : సతీష్‌రెడ్డి



**కొత్తగూడ నవంబర్ 3 ప్రభాతవార్త**

కొత్తగూడ మండల కేంద్రంలోని వేలుబెల్లి గ్రామపంచాయితీలో ఎంపీటీసీ మోకాళ్ళ సంతోషరాణివెంకటేష్ ఆధ్వర్యంలో వార్డు మెంబర్ మోకాళ్ళ శ్రీనివాస్ ఆధ్వర్యంలో 30 కుటుంబాలకు గంగారం మండలాల నుండి కొన్ని కుటుంబాలకు బీఆర్ఎస్ పార్టీ మూడు మండలాల ఇంచార్జీ రెడ్కో చైర్మన్ సతీష్‌రెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సంధర్భంగా సతీష్‌రెడ్డి మాట్లాడుతూ కొత్తగూడ, గంగారం మండలాలకు మూడు పంటలు పండించే విధంగా సాగు నీరు పాఖాల నుండి లిఫ్టిరిగేషన్ ద్వారా తెచ్చేది, ఏజెన్సీ ప్రాంతాలలో గిరిజనులతో ఏండ్ల తరపడి నివసిస్తున్న గిరిజనేతరుల భూములకు పట్టాలు ఇచ్చేది సిఎం కేసిఆర్ మాత్రమే అన్నారు. ములుగు నియోజకవర్గంలో ప్రతి పక్షం ఉన్నా ప్రజలు అభివృద్ధి చెందాని జిల్లా ఏర్పాటు, ప్రజలు ఆరోగ్యంకొరకు ఆసుపత్రి నిర్మాణం, గ్రామలలో రోడ్ల నిర్మాణం చేసి ఘనత కేసిఆర్‌దని అన్నారు. వేలుబెల్లి కత్తెర్లవాగు నిర్మాణం కొరకు టెండర్లు వేయడం జరిగిందని ఎలక్షన్లు అయి పోయాక బ్రిడ్జీ పనులు జరుగుతాయని అన్నారు. దొరవారి వెంపల్లి గ్రామానికి బీటీ రోడ్డు కూడా జరుగుతుందని అన్నారు. బడే నాగజోతిని అధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఓడీసీఎంఎస్ వైస్ చైర్మన్ దేశిడి శ్రీనివాస్‌రెడ్డి, మండల అధ్యక్షులు కొమ్మిణ బోయిన వేణు, మండల అధికార ప్రతినిధి నెహ్రూనాయక్, గంగారం మండల అధ్యక్షులు ఈసం సమ్మయ్య, ఇర్ప సూరయ్య, బానోతు వీరన్న, డిల్లీ మోహన్‌రావు, మాజీ వైస్ ఎంపీపీ పూల యాదగరి, సిరిగిరి సురేష్, సర్పంచ్‌లు రమేష్, మంగమ్మకిషన్, రజితరమేష్, కోనాపురం ఎంపీటీసీ స్వప్నలింగన్న, రమణారెడ్డి, పార్టీ కార్యకర్తలు రావోజి, అజ్మీరా రాజన్న, ఆవుల రమేష్, సతీష్, సిద్దబోయిన కిషన్ పార్టీ కార్యకర్తలు పాల్గొనారు.

# ఆదివాసీలకు సంపూర్ణ అధికారం కల్పించాలి

**గూడూరులో ఘనంగా కొమురంభీం వర్ధంతి**

**గూడూరు, నవంబర్ 3, ప్రభాతవార్త**

ఏజెన్సీ షెడ్యూల్డు ఏరియాల్లో ఆదివాసీలకు జల్ జంగల్ జమీన్‌పై సంపూర్ణ అధికారం కల్పించాలని తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఈసం సుధాకర్, పడితె నాగేశ్వర్‌రావులు డిమాండ్ చేసారు. తుడుందెబ్బ మండలశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ఆదివాసీ పోరాట వీరుడు కొమురంభీం 83వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు పట్టణంలోని బస్టాండ్ సెంటర్‌లో ఉన్న కొమురంభీం విగ్రహానికి ఆదివాసీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజకీయ, ఆర్థిక, ఉద్యోగ, ఉపాధి రంగాల్లో ఆదివాసీలకు ప్రత్యేక ప్రాతినిధ్యం కల్పించాలన్నారు. జిఓ నం.3ను పునరుద్దరించడంతో పాటు 29 శాఖల్లోని జిఓలను చట్టం చేసి రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్‌లో చేర్చాలన్నారు. షెడ్యూల్డు మండలాలకు ప్రత్యేక రక్షణ కల్పించే విధంగా ప్రభుత్వ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. 5వ షెడ్యూల్ ప్రాంతాల్లో 1/59, 1/70, పెసా, అటవీ హక్కుల చట్టం, అట్రాసిటి చట్టాలను ధృఢత్వం చేయాలన్నారు. ఆదివాసీల హక్కుల రక్షణ కోసం తన జీవితాన్ని త్యాగం చేసి వీరమరణం చెందిన కొమురంభీంను ప్రతి ఆదివాసీ బిడ్డ స్మరించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తుడుందెబ్బ మండల అధ్యక్షుడు లింగాల కిరణ్‌కుమార్‌తో పాటు జిల్లా అధ్యక్షుడు బొల్లి సారయ్య, మాజీ ఎంపిపి రేగ వెంకటేశ్వర్లు, సర్పంచ్ పూనెం యాకయ్య, దొర, పటేళ్లు అర్రెం వీరస్వామి, వజ్జయ్య, ఎర్రయ్య, రామయ్య, బిజ్జ నర్సయ్య, రేగ సురేందర్, తాటి సునిల్, మల్లేష్, మంగయ్య, శ్రీను, నాగేష్, శ్రీపత్, హరి, ప్రశాంత్ పాల్గొన్నారు.






## వారు కట్టారు.. వీరు తొలిగిస్తున్నారు

**బిజెపి సభ నేపథ్యంలో కేసు నమోదు**

**గూడూరు, నవంబర్ 3, ప్రభాతవార్త**



రాజకీయ పార్టీలు తమ ఎన్నికల ప్రచారంలో భాగంగా పార్టీ జెండాలు, ఫ్లెక్సీలు కడుతుండగా ఎన్నికల కోడ్ నేపథ్యంలో ప్రభుత్వ అధికార యంత్రాంగం వారి భాధ్యతలో భాగంగా వాటిని ఎప్పటికప్పుడు తొలిగించే చర్యలు చేపడున్నారు. ఎన్నికల షెడ్యూలు విడుదలైన రోజు నుండి రాజకీయ పార్టీల ఫ్లెక్సీలు, జెండాలు, బ్యానర్లు తదితరాలను అధికారులు తొలిగించే ప్రక్రియను చేపట్టారు. గూడూరు మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో ఈ తంతు కొనసాగింది. కాగా ఈనెల 2న గూడూరులో బిజెపి ఎన్నికల బహిరంగ సభ నిర్వహించిన నేపథ్యంలో ముందస్తు అనుమతులతో పట్టణంలోని ప్రధాన రహదారులపై, సభా ప్రాంగణం పరిసరాల్లో ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి విద్యుత్ స్థంభాలకు జెండా తోరణాలు కట్టారు. అధికారుల ఆదేశాల మేరకు ఫ్లెక్సీలను ఎవరివి వారే తీసివేసుకోగా జెండా తోరణాలను మాత్రం పంచాయతి సిబ్బంది తొలిగించారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి పకడ్బంధీగా అమలవుతున్న తీరును ఈ సంఘటనలు స్పష్టం చేస్తున్నాయి.

**కేసు నమోదు..**

ఈనెల 2న గూడూరులో బిజెపి ఎన్నికల ప్రచార బహిరంగ సభ నిర్వహణకు సంబంధించి ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘించినట్లుగా ఫ్లయింగ్ స్క్వాడ్ టీం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రాణాప్రతాప్ తెలిపారు. ఎన్నికల అధికారుల నుండి ముందస్తు అనుమతుల ద్వారా తీసుకున్న సంఖ్య కన్నా ఎక్కువ సంఖ్యలో జెండాలు, తోరణాలు పెట్టడం అదికూడా కోడ్ నిబంధనలకు వ్యతిరేకంగా విద్యుత్ స్థంభాలకు జెండా తోరణాలు కట్టడం వంటి అంశాలకు పరిగణనలోకి తీసుకొని ఎఫ్ఎస్‌టి వారు ఫిర్యాదు చేసినందున సభ నిర్వాహకులపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఎన్నికల కోడ్‌ను ఎవరు ఉల్లంఘించినా వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్ఐ తెలిపారు.

## ఎదునూరి వెంకన్న ఆశయ సాధనకై పోరాడుదాం

**కేసముద్రం రూరల్, నవంబర్ 3, ప్రభాతవార్త**

భూమి, భుక్తి, పీడిత ప్రజల విముక్తి కోసం సాగిన పోరాటంలో అసువులుబాసిన ఎదునూరి వెంకన్న ఆశయ సాధనకై ఉద్యమించాలని మండల వెంకన్న పిలుపునిచ్చారు. గురువారం మండలంలోని కల్వల గ్రామంలో అమరవీరుల వారోత్సవాల సందర్భంగా కేసముద్రం డివిజన్ సహాయ కార్యదర్శి హన్మంతు జెండా ఆవిష్కరించారు. అనంతరం చంద్రమౌళి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ విప్లవోద్యమంలో నవంబర్ మాసంలోనే అనేక మంది అమరులయ్యారని ప్రతి సంవత్సరం నవంబర్ 1 నుండి 9వరకు అమరుల సంస్మరణసభలు నిర్వహించుకుంటున్నట్లు తెలిపారు. అమరుల ఆశయ సాధన కోసం ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో హలావత్ లింగన్న, ఎస్.కె బాబన్న, సామ పాపయ్య, బానోత్ దేవెందర్, యాకన్న, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.



# బిజెపికి డబుల్ డిజిట్ కూడా రాదు

*గూడూరు, నవంబర్ 3, (ప్రభాతవార్త)*

**మొదటి పేజీ తరువాయి :**



రాష్ట్రంలో బిజెపికి ఈ ఎన్నికల్లో డబుల్ డిజిట్ కూడా రాదని, డిపాజిట్లు కూడా దక్కని పరిస్థితిలో గత ఎన్నికల్లో పట్టిన గతే పట్టబోతున్నదని రాష్ట్ర గిరిజన సంక్షేమశాఖ మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. గూడూరులో శుక్రవారం బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎంపి కవితతో కలిసి మంత్రి మాట్లాడారు. ఈనెల 2న బిజెపి ఆధ్వర్యంలో గూడూరు, నర్సింహుల పేటలో నిర్వహించిన బహిరంగసభల్లో ఆ పార్టీ స్టార్ కాంపైనర్ ఈటెల రాజేందర్ పాల్గొని సిఎం కెసిఆర్‌ను, బిఆర్ఎస్‌ను విమర్శించడం అవివేకమన్నారు. కెసిఆర్ పెట్టిన రాజకీయ భిక్షతో హుజురాబాద్ ఎమ్మెల్యేగా గెలిచి రెండు పర్యాయాలు మంత్రిగా పని చేసి ఆస్తులు కూడబెట్టుకున్న ఈటెలకు కెసిఆర్‌ను విమర్శించే నైతికహక్కు లేదన్నారు. బిఆర్ఎస్‌లో మనుగడ లేని పరిస్థితిలో పార్టీ నుండి బయటకొచ్చి బిజెపిలో చేరిన ఆయన బిఆర్ఎస్ గురించి మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. రాష్ట్రంలో అధికారంలోకి వస్తే బిసిలనే సిఎం చేస్తానని చెప్పిన బిజెపికి నిజంగా బిసిల మీద ప్రేమ ఉంటే వెంటనే సిఎం అభ్యర్థి ఎవరో ప్రకటించాలన్నారు. కేంద్రంలో ప్రత్యేకంగా బిసి మంత్రిత్వశాఖను ఏర్పాటు చేసి నిధులు కేటాయించాలని డిమాండ్ చేసారు. గిరిజనులకు ద్రోహం చేసిన పార్టీగా బిజెపి మిగిలిపోతున్నదన్నారు. ఎస్టీ రిజర్వేషన్ పెంపు కొరకు 2015లో అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపిస్తే ఇప్పటి వరకు దానిని పట్టించుకోలేదని, గిరిజనులకు మేలు చేసే జిఓ నం. 3ను నిర్వీర్యం చేసిందని, బయ్యారంలో ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటును గాలికి వదిలేసిందని మంత్రి ఆరోపించారు. ఎదుటి పార్టీలను విమర్శించే ముందు బిజెపి ఈ దేశానికి, రాష్ట్రానికి, ఈ ప్రాంతానికి ఏం మేలు చేసిందో ప్రజలకు వివరించాలన్నారు. ఒక వేలు మావైపు చూపిస్తే నాలుగు వేళ్లు మీ వైపు చూపిస్తున్నాయన్న విషయాన్ని మరచి పోవద్దన్నారు. ఎన్నికల వేళ బిజెపి, కాంగ్రెస్ పార్టీలు ప్రజా సేవంటే తెలియని వారిని, పార్ట్‌టైం రాజకీయాలు చేసేవారిని ప్రజల ముందుకు తెచ్చి మాయమాటలు చెపుతూ వింత నాటకాలు ఆడుతున్నారని విమర్శించారు. మానుకోట బిఆర్ఎస్ అభ్యర్థి శంకర్‌నాయక్ మీద ఆరోపణలు, విమర్శలు చేస్తున్న బిజెపి నాయకులు ఆ పార్టీ అభ్యర్థి ఈ ప్రాంత ప్రజల కొరకు ఏం చేసారో చెప్పాలన్నారు. రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా కొనసాగిన శంకర్‌నాయక్ నియోజకవర్గ అభివృద్ధికి ఎంతో కృషి చేసాడన్నారు. మండలంలో ఒకరిద్దరు నాయకులు తమ స్వార్థ ప్రయోజనాల కొరకు బిఆర్ఎస్‌ను వీడి పోయినంత మాత్రాన జరిగే నష్టం ఏమీ లేదని, మండలంలో ప్రజల ఆశీర్వాదంతో మెజారిటీ ఓట్లు బిఆర్ఎస్‌కే వస్తాయని మంత్రి అన్నారు. అభివృద్ధి ఎవరి వల్ల జరుగుతుందో గుర్తించి వారికే ప్రజలు తమ మద్దతు తెలుపుతారని అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర నాయకుడు బీరవెల్లి భరత్‌కుమార్‌రెడ్డి, జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు కాసిం, పార్టీ మండల అధ్యక్ష, కార్యదర్శులు వెంకటకృష్ణారెడ్డి, సురేందర్, సంపత్‌రావు, ముక్కా లక్ష్మణ్‌రావు, మద్ది రంగారావు, పర్యాల శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వంద శాతం పోలింగ్‌కు అధికారులు శ్రద్ధ తీసుకోవాలి

**- హన్మకొండ అదనపు ట్రైనీ కలెక్టర్ శ్రద్ధ శుక్ల**

*ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:*

హనుమకొండ అర్బన్లో నూటికి నూరు శాతం ఓటింగ్ జరిగే విధంగా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి



సిక్తాపట్నాయక్ అన్నారు. శుక్రవారం కలెక్టర్, అడిషనల్, కలెక్టర్ మహేందర్‌జీతో కలిసి శాసన సభ ఎన్నికల్లో పోలింగ్ శాతం పెంచేందుకు అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వీప్ ద్వారా ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తూ ఓటర్లను చైతన్యం చేస్తున్నారని అన్నారు. నవంబర్ 30న పోలింగ్ ఉండటంతో ఆ రోజు ఓటు హక్కు ఉన్న వారంతా వినియోగించుకోవాలని ముమ్మర ప్రచారం చేయాలని సూచించారు. మారుమూల్లో పోలింగ్ శాతం పెరుగుతుండగా అర్బన్‌లో తక్కువగా నమోదవడం ఆందోళన కల్గించే విషయం అన్నారు. ఓటేసేందుకు ఆసక్తి చూపడానికి వినూత్న కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. డిగ్రీ కళాశాల్లో అధికారులు యువతకు అవగాహన కల్పించాలని అన్నారు. ఓటింగ్ పెంచేందుకు మిషన్ 29 కింద అర్బన్‌లో 23 మంది అధికారులను నియమించాలని అన్నారు. బస్టాండు, రైల్వే స్టేషన్లతో పాటు జనసంచారం ఎక్కువగా ఉండే ప్రాంతాల్లోనూ అవగాహన కల్పించాలని అన్నారు. సామాజిక మాధ్యమాల ద్వారా విస్తృతంగా ప్రచారం చేయాలని అన్నారు. ఓటు ప్రజల చేతిలో వజ్రాయుధంలాంటిదని... దానిని సద్వినియోగం చేసుకొని ప్రజలకు సేవ చేసే నాయకుడిని ఎన్నుకొనే విధంగా ప్రజలకు వివరించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ మహేందర్‌జీ, నోడల్ అధికారి హరిప్రసాద్, మేప్మ డైరెక్టర్ భద్రునాయక్, సోషల్ వెల్ఫేర్ డిడి నిర్మల, డిటిడబ్ల్యూవో ప్రేమకళ, లీడ్ బ్యాంక్ మేనేజర్ శ్రీనివాస్, డిపివో జగదీష్, డీఎండిహెచ్‌వో శంభవి రావు, రమేష్, తదితరులు ఓట్ ఫర్ షోర్ అనే కరపత్రాన్ని విడుదల చేశారు.

# కేసిఆర్ సంక్షేమ పథకాలే గెలిపిస్తాయి

**-దాస్యం వినయ్‌భాస్కర్**

*ప్రభాతవార్త ప్రతిని- హన్మకొండ:*

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ప్రవేశపెట్టిన ప్రతిష్టాత్మకమైన సంక్షేమ పథకాలే మళ్లీ తిరిగి ఆయనను అధికారంలో నిలుపుతాయని ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలోని 11, 29వ డివిజన్లలో బిఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టోకు సంబంధించిన కరపత్రాలను ఇంటింటికి పంచుతూ ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ చారిత్రాత్మక నగరం హన్మకొండలో సబ్బండ వర్గాల సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలతో పాటు అనేక అభివృద్ధి పనులు కూడా చేపట్టామన్నారు. అయిదువేల కోట్ల రూపాయలతో పలు అభివృద్ధి పనులు చేశానని ఆపద కాలంలో ప్రజలకు అండగా ఉంటూ వాళ్ల కష్ట సుఖల్లో పాలు పంచుకుంటున్నాని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తయారు చేసిన మేనిఫెస్టో, కేసిఆర్ భరోసాను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలకు సూచించారు. 29వ డివిజన్ కార్పొరేటర్, గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండుసుధారాణి డివిజన్‌లో మహ్మద్ షఫీ ఆధ్వర్యంలో 150, 11వ డివిజన్ నుండి 100 మొత్తం 250మంది బిజెపి కాంగ్రెస్, సిపిఎం నాయకులు కార్యకర్తలు ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ నాయకత్వంలో పనిచేస్తామని బిఆర్ఎస్ పార్టీలో చేరారు.



ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ పార్టీ కండువా కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కన్వీనర్ జనార్ధన్‌గౌడ్, డివిజన్ ఇంచార్జి నార్లగిరి రమేష్, 11వ డివిజన్ కార్పొరేటర్ దేవరకొండ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల రిటర్నింగ్ కార్యాలయం ప్రారంభం

*మహబూబాబాద్, నవంబర్03, (ప్రభాతవార్త)*



జిల్లాలోని స్థానిక ఆర్డివో కార్యాలయంలో శుక్రవారం ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయాన్ని ఎన్నికల రిటర్నింగ్ అధికారి అలివేలు జిల్లా కలెక్టర్ శశాంకతో కలిసి ప్రారంభించారు. జిల్లాలో నామినేషన్‌ల స్వీకరణకు ఉదయం 11గంటల నుండి మధ్యాహ్నం 3గంటల వరకు స్వీకరించనున్నట్లు తెలిపారు. అదేవిధంగా డోర్నకల్ నియోజకవర్గానికి సంబంధించి నామినేషన్ల స్వీకరణ కార్యక్రమం మరిపెడ తహశీల్దారు కార్యాలయంలో ఉదయం 11గంటల నుండి మధ్యాహ్నం మూడు గంటల వరకు స్వీకరించనున్నారు.

## వరంగల్ తూర్పు నుంచి 3 నామినేషన్లు దాఖలు

**మొదటి పేజీ తరువాయి :**



వేయడం జరిగిందని, రిటర్నింగ్ అధికారి షేక్ రిజ్వాన్ బాషా తెలిపారు. ఈ సందర్భంగా నామినేషన్ దాఖలు చేసిన వారిలో బిజెపి వరంగల్ తూర్పు అభ్యర్థిగా ఎర్రబెల్లి ప్రదీప్‌రావు ఒకసెట్ నామినేషన్ పత్రాలు, రాజనాల శ్రీహరి స్వతంత్ర అభ్యర్థిగా, అలాగే బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా 2 సెట్ల నామినేషన్ పత్రాలు రిటర్నింగ్ అధికారి షేక్ రిజ్వాన్ బాషాకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల అధికారులు ఇక్బాల్, ఎన్నికల డిటి మదుసూదన్, పాల్గొన్నారు.

## లక్ష్మీదేవిపేటలో పోలీసుల ఫ్లాగ్ మార్చ్

**ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరుపుకోవాలి**

**ప్రలోభాలకు లొంగకుండా ఓటు వినియోగించుకోవాలి**

**ములుగు డీఎస్పీ ఎన్. రవీందర్, సిఐ రంజిత్ కుమార్**

*ములుగు, నవంబర్ 3, (ప్రభాతవార్త) :*



త్వరలో జరుగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలని ములుగు డీఎస్పీ ఎన్. రవీందర్ అన్నారు. వెంకటాపూర్ మండలంలోని లక్ష్మీదేవిపేటలో శుక్రవారం పోలీసులు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. గ్రామంలోని ప్రధాన వీధుల్లో వారు ర్యాలీ నిర్వహించి, ప్రధాన కూడలి వద్ద డీఎస్పీ మాట్లాడుతూ ఓటర్లు స్వేచ్ఛాయుత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని, గ్రామంలో ఎవరు కూడా ఘర్షణలకు దిగకూడదని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ములుగు సిఐ రంజిత్ కుమార్, వెంకటాపూర్ ఎస్సై చల్ల రాజు, ఏఎస్సైలు, సివిల్ కానిస్టేబుల్‌లు, సీఆర్పీఎఫ్ కానిస్టేబుల్‌లు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లో 200 మంది చేరిక

*ములుగు, నవంబర్ 3, (ప్రభాతవార్త) :*

ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని బూర్గుపేట గ్రామంలో బండి విజయ భాస్కర్ రావుతో పాటు సుమారు 200 మంది బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. పార్టీలో చేరేందుకు వచ్చిన వారిని ములుగు ఎమ్మెల్యే సీతక్క కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కురిమిళ్ల రమేష్, బండి విజయ భాస్కర్ రావు, ఏరుగొండ రవి, మేకల సారంగం, మేకల రాజు, పలక సునీల్, కోట సుమన్, నాగరాజు, ఆలేటి సురేష్, నర్సయ్య, కోట గణేష్, కోట వనక్క, వరలక్ష్మీ, వనమ్మ, సరళ, స్వాతి తోపాటు పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చెన్నోజు సూర్యనారాయణ, ములుగు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మల్లాడి రాంరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బైగవాన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.